ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారం, మార్చి 30, 2016,

ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– III, నంబరు–4,

మన్మథనామ సం. ఫాల్గుణ బ.7

**WEDNESDAY, THE 30TH DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - III, NO.4**

**10TH CHAITRA, 1938 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## బుధవారం, మార్చి 30, 2016.

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – ప్రకటన

(2) ప్రశ్నోత్తరాలు

(3) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు :

అ) 2000–01, 2001–02, 2002–03, 2003–04, 2004–05, 2005–06, 2006–07, 2007–08, 2008–09, 2009–10, 2010–11, 2011–12, 2012–13, 2013–14 (01.06.2014 వరకు) సంవత్సరాలకు, ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు, ఖాదీ మరియు క్రాఫ్ట్స్ మరియు ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయ ఆడిట్ పత్రాలు మరియు వార్షిక లెక్కల నివేదిక (1958, ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చట్టంలోని సెక్షన్ 22(2)) ప్రతుల సమర్పణ.

ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, 2015 మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక ( భారత రాజ్యాంగంలోని 151 (2) పరిచ్ఛేదం క్రింద, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 45 (1)) ప్రతుల సమర్పణ.

ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, 2015, మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి, స్థానిక సంస్థలపై భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక {భారత రాజ్యాంగంలోని 151(2) పరిచ్ఛేదం క్రింద,2014,ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 45(1)} ప్రతుల సమర్పణ.

ఈ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, 2015, మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి, ఆర్థిక రంగంపై భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక {భారత రాజ్యాంగంలోని 151(2) పరిచ్ఛేదం క్రింద, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 45(1)} ప్రతి సమర్పణ.

ఉ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, 2015, మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి, రెవెన్యూ రంగంపై భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక {భారత రాజ్యాంగంలోని 151(2) పరిచ్ఛేదం క్రింద, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 45(1)} ప్రతి సమర్పణ.

ఊ) 2011–12 సంవత్సరానికి, పంచాయతీరాజ్ సంస్థలు, నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, వ్యవసాయ మార్కెట్ సంఘాలు, జిల్లా పరిషత్‌లపై ఏకీకృత ఆడిట్, సమీక్షా నివేదిక (సిఎఆర్ఆర్) {భారత రాజ్యాంగంలోని 151(2) పరిచ్ఛేదం క్రింద, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 45(1)} ప్రతి సమర్పణ.

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, 2014–15 సంవత్సరాలకు (2014, ఏప్రిల్ 1వ తేదీ నుండి జూన్1వ తేదీ వరకు), 2014–15 (2014, జూన్ 2 వ తేదీ నుండి 2015, మార్చి 31వ తేదీ వరకు) ఆర్థిక లెక్కలు మరియు 2014–15 సంవత్సరానికి ద్రవ్యవినియోగ లెక్కలపై భారత

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక {భారత రాజ్యాంగంలోని 151(2) పరిచ్ఛేదం క్రింద, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 45(1)} ప్రతి సమర్పణ.

ఏ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, 2015, మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి, సాధారణ, సామాజిక రంగంపై భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక {భారత రాజ్యాంగంలోని 151(2) పరిచ్ఛేదం క్రింద, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 45(1)} ప్రతి సమర్పణ.

ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, 2015, మార్చి 31వ తేదీతో ముగిసిన సంవత్సరానికి, ప్రభుత్వ రంగ సంస్థలపై భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక {భారత రాజ్యాంగంలోని 151(2) పరిచ్ఛేదం క్రింద, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 45(1)} ప్రతి సమర్పణ.

ఒ) ద్రవ్య విధాన వివరణ పత్రం (2005, ఆంధ్రప్రదేశ్ ద్రవ్యబాధ్యత, బడ్జెట్ నిర్వహణ చట్టంలోని సెక్షన్ 5 ) ప్రతి సమర్పణ.

ఓ) 2007-08, 2008-09, 2009-10, 2010-11, 2011-12 సంవత్సరాలకు, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య గృహ నిర్మాణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) ఆడిట్ చేయబడిన వార్షిక లెక్కల ప్రతుల (జాప్యానికి గల కారణాలతో సహా, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల సంస్థ స్థాపనా పత్రంలోని ఖండం 1-6 క్రింద) సమర్పణ.

ఔ) 2014-15 సంవత్సరానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, 1వ వార్షిక నివేదిక (2013, కంపెనీల చట్టంలోని సెక్షన్ 394 (1)(బి)) ప్రతి సమర్పణ.

(4)సమితి నివేదికల సమర్పణ

అ)సభా సమక్షంలో ఉంచిన పత్రాల సమితి

ఆ)అర్జీల సమితి

ఇ)ప్రభుత్వ హామీల సమితి

(5)సమితి నివేదికలను సభా సమక్షంలో ఉంచుట

(6)సభా కార్యక్రమం – ప్రకటన

(7)ప్రత్యేక ప్రస్తావన

(8)అర్జీల సమర్పణ

(9)ఉన్నత విద్యపై లఘు చర్చ – కొనసాగింపు

(10)సభా కార్యక్రమం – ప్రకటన : ప్రభుత్వ బిల్లులు

(11)26వ సమావేశపు గణాంక వివరముల పట్టిక

(12)అనుబంధం – నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు (87)

నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు (14)

----

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**

**WEDNESDAY, THE 30TH MARCH, 2016**

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M., THE HON'BLE CHAIRMAN IS IN THE CHAIR)

* * *

MR. CHAIRMAN:

**1.సభా కార్యక్రమం – ప్రకటన :**

ANNOUNCEMENT :

I am to announce to the House that Working Lunch has been arranged at 1.00 P.M. today for the Hon'ble Members in the Dining Hall of Jubilee Hall. All the Members are requested to participate in the working Lunch. The Press is also invited for the Lunch.

డా.ఎం.గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం – కడప, అనంతపురం, కర్నూలు) : అధ్యక్షా, ఈ రోజు చివరి రోజా సార్.

మిస్టర్ ఛైర్మన్ః మీరు బిఏసీకి రారు.

డా.ఎం.గేయానంద్ : ఫర్వాలేదు సార్. హైదరాబాదులో శాసన మండలి సమావేశాలు చివరి సమావేశాలా సార్.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చునే మంచిగా మాట్లాడతారు. ఎం.వి.ఎస్.శర్మ గారు పక్కనే ఉంటారు గానీ అడ్వయిజ్ చేయరు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : సార్, ప్రెస్ వాళ్లకు కూడా లంచ్ గురించి చెప్పండి.

MR.CHAIRMAN: Press is always our special invitees and permanent invitees. They are invited for lunch.

శ్రీ గుండుమల తిప్పేస్వామి(శాసనసభా నియోజకవర్గం): ఇవాళ వారి సంఖ్య తక్కువగా ఉంది. నలుగురు మాత్రమే ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్: ఆ సమయానికి వస్తారు. పది నిమిషాల్లో అందరూ వచ్చేస్తారు. Now, Question Hour. బాలసుబ్రహ్మణ్యం గారూ, నిన్న మీరు రాలేదు. ఆరోగ్యం బాగానే ఉంది కదా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం(ఉపాధ్యాయ నియోజకవర్గం–ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు): బాగుంది సార్.

మిస్టర్ ఛైర్మన్ : చంగల్ రాయుడు గారూ, he made a lengthy speech for 40 minutes. ఆ రోజే ఆయనకు బాగో లేదు. మీరు అప్పుడు ఉన్నారు కదా?

శ్రీ బి. చంగల్ రాయుడు(శాసనసభా నియోజకవర్గం): ఉన్నాను సార్. హయ్యర్ ఎడ్యుకేషన్ మీద ఆయన చాలా బాగా మాట్లాడారు సార్.

MR.CHAIRMAN: OK.

**2.ప్రశ్నోత్తరాలు :**

**చేనేత కార్మికులకు నష్టపరిహారం**

ప్రశ్న నెం.8857 (19)

సర్వశ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బొడ్డు నాగేశ్వర రావు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మరియు చిత్తూరు జిల్లాల్లో ఇటీవల వరదలకు అనేకమంది చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయారా ;

ఆ) అయినచో, వారికి అందించిన నష్ట పరిహారం వివరములు ఏమి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు

(శ్రీ కొల్లు రవీంద్ర)

అ) అవునండీ.

ఆ) నెల్లూరు జిల్లాలో 5553 మంది చేనేత కార్మికులు వరదల్లో నష్టపోయారు. వారికి ప్రభుత్వం తరఫున దెబ్బతిన్న మగ్గాలు, నూలు మరియు కోల్పోయిన పనిదినాల ఉపశమనాల నిమిత్తం రూ.7,44,90,200/- (అక్షరముల ఏడు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై వేల రెండు వందల రూపాయలు మాత్రమే) మంజూరు చేసి విడుదల చేయడమైనది. సదరు వివరాలు క్రింది విధముగా ఉన్నాయి.

| వ.నెం. | సహాయము అందచేసిన విషయము | విడుదల చేసిన మొత్తం రూపాయలలో |
|---|---|---|
| 1. | దెబ్బతిన్న ఒక్కో మగ్గమునకు రూ.10,000/- చొప్పున (8) మంది చేనేత కార్మికులకు. | **80,000** |
| 2. | దెబ్బతిన్న నూలుకు ఒక్కో చేనేత కార్మికునకు రూ.5000/- చొప్పున 5553 మంది చేనేత కార్మికులకు (5553x5000) | **2,77,65,000** |
| 3. | వరద సహాయం ఒక్కో చేనేత కార్మిక కుటుంబమునకు రోజుకు రూ.210/- చొప్పున పని కోల్పోయిన 40 రోజులకు, 5553 కుటుంబములకు, ఇప్పుడు విడుదల చేసినది. (6500x5553) | **3,60,94,500** |
| | **మొత్తము** | **6,39,39,500** |

| | | |
|---|---|---|
| 4. | కోల్పోయిన పనిదినాల సహాయము క్రింద ఒక్కో చేనేత కార్మిక కుటుంబమునకు రూ.1900 వంతున నెల్లూరు జిల్లా కలెక్టరు వారిచే ఇప్పటికే పంపిణీ చేసినది. (1900x5553) | **1,05,50,700** |
| | **పూర్తి మొత్తము** | **7,44,90,200** |

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ ప్రశ్న వేసిన నాటి నుండి నేటి వరకు చాలా మార్పులు వచ్చాయి. ప్రభుత్వం చెప్పినట్లుగానే చేనేత కార్మికులకు నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. అనుకున్నట్లుగానే జరిగింది. అయితే, చేనేత కార్మికులతోపాటు దానికి సంబంధించిన ఉపవృత్తుల్లో ఉండే వాళ్లకు ఏ రకమైన పరిహారం అందలేదు. ఈ విషయంపైన నెల్లూరు జిల్లా పరిషత్తులో సమావేశం జరిగినప్పుడు కలెక్టర్ గారు గానీ, మంత్రి గారు గానీ, అలాగే మీ పక్షంలోనే ఉన్నటువంటి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు గానీ అందరూ కూడా ఈ ఉపవృత్తులవారికి కూడా ఏదో ఒక విధమైన సహకారాన్ని అందించాలని అన్నారు. అలా చేస్తామని కూడా చెప్పారు. ప్రత్యక్షంగా చేనేత కార్మికుడికి నష్టం వచ్చిందనేది కాకుండా, చేనేత కార్మిక వ్యవస్థ దెబ్బతిన్నందున దానికి అనుబంధంగా ఉన్నటువంటి ఉపవృత్తిదారులకు వచ్చిన నష్టాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని ఏదైనా సహాయాన్ని చేసినట్లయితే బాగుంటుంది. కనీసం వారికిస్తామన్న 25 కేజీల బియ్యం కూడా ఇవ్వలేదు. ఏ రకమైన సహాయం వారికి అందలేదు. ఆ రకమైన సహకారాన్ని అందించగలరేమో పరిశీలించమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(స్థానికసంస్థలు – గుంటూరు): అధ్యక్షా, నెల్లూరు, చిత్తూరు జిల్లాలో దెబ్బతిన్న చేనేత కుటుంబాలకు కొంత మొత్తాన్ని ఇచ్చామని మంత్రి గారి సమాధానంలో చెప్పారు. ఒకసారి ఎన్నికల మ్యానిఫెస్టోని గనుక చూసినట్లయితే వాటిల్లో ఎన్ని అమలు చేశారనేది తెలుస్తుంది. ఆ వివరాలు మినిస్టర్ గారు చెబితే బాగుంటుంది. నేను మ్యానిఫెస్టోలో మిగతావన్నీ చదవడం లేదు. దాదాపు 27, 28 ప్రామిస్‌లు చేనేతకారులకు సంబంధించినవి అందులో ఉన్నాయి. చేనేత కార్మికుల కోసం రూ.1000 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు మరియు ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తామన్నారు. ఇంతవరకు మూడు బడ్జెట్లు పూర్తి అయ్యాయి. కానీ, ఎక్కడా కూడా కేటాయింపులు చేసినట్లు కనపడటం లేదు. మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను వారు నెరవేర్చగలిగితే చేనేత కుటుంబాలకు చాలా వెసులుబాటు కలుగుతుంది. అందువల్ల, ఈ హామీలను నెరవేర్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా, లేదా? లేక మ్యానిఫెస్టో వరకే పరిమితమౌతుందా అన్నది కూడా మంత్రి గారు తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి(పట్టభద్రుల నియోజకవర్గం–నెల్లూరు,చిత్తూరు,ప్రకాశం): సార్, చేనేత కార్మికులకు తుఫాను సందర్భంగా చిత్తూరు జిల్లా తూర్పు ప్రాంతాల్లో ఉన్న శ్రీకాళహస్తి, నగరి, పుత్తూరు ప్రాంతాల్లో ఎక్కువగా చేనేత మగ్గాల గుంతల్లోకి నీళ్లు రావడం, చాలావరకు మగ్గాలు దెబ్బతినడం, నూలు అలాంటివన్నీ కూడా తడిసిపోయి ఎందుకూ పనికిరాకుండా అయిపోయాయి. ఆ సందర్భంగా ఆ వరద ప్రాంతాల్లో నేను కూడా తిరిగాను. చాలా వరకు రిజర్వాయర్లకు గండ్లు పడటం జరిగింది. ఆ సందర్భంగా చేనేతకారులకు నెలవారీ ఇచ్చే బియ్యం కాకుండా, అదనంగా బియ్యం ఇవ్వమన్నా కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. నెల్లూరులాగా కాకున్నా కూడా చిత్తూరు జిల్లాలో తీవ్రంగా నష్టం వాటిల్లింది. ఈ విషయాన్ని గురించి నెల్లూరు, చిత్తూరు జిల్లా పరిషత్తు సమావేశాల్లో మేము పలు పర్యాయాలు ప్రస్తావించాము. వరద నష్టానికి సంబంధించిన నివేదికను ప్రభుత్వం ఇంకా తీసుకు రాకుండా ఉంది. తక్షణం ఈ నివేదికను తెప్పించి నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. మరీ

ముఖ్యంగా నగరి ప్రాంతంలో ఎక్కువమంది పేదవాళ్లు చేనేత మగ్గాలపై ఆధారపడి బ్రతుకుతున్నారు. మరమగ్గాలు వచ్చిన తరువాత చేనేత మగ్గాల వారు ఎక్కువగా నష్టపోతున్నారు సార్.

శ్రీ చడిపిరాళ్ల నారాయణరెడ్డి(స్థానిక సంస్థలు – వై.యస్.ఆర్ జిల్లా): అధ్యక్షా, కడప జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో చేనేత సొసైటీలకు, చేనేత కార్మికులకు రుణమాఫీ జరిగింది. రుణమాఫీ చేసిన రైతులకు తిరిగి బ్యాంకులు లోన్లు ఇచ్చాయి గానీ, చేనేత సొసైటీలకు గానీ, చేనేత కార్మికులకు గానీ ఇవ్వలేదు. కాబట్టి, ఇప్పటికే రుణమాఫీ అయిన వాళ్లకు బ్యాంకుల ద్వారా తిరిగి లోన్లు ఇప్పించి, కార్మికులకు పని కల్పించే పని ప్రభుత్వం చేయడం లేదు. అదేవిధంగా, ట్రిపుల్ ఆర్ స్కీముని రాష్ట్రమంతటా అన్ని జిల్లాల్లో అమలు చేసినా, కడప జిల్లాలోని కార్మికులకు మాత్రం ఆ ట్రిపుల్ ఆర్ స్కీముని వర్తింపచేయడం లేదు. కాబట్టి, ఆ రెండు కార్యక్రమాలను కడప జిల్లాలో కూడా అమలు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. బచల పుల్లయ్య(ఉపాధ్యాయ నియోజక వర్గం–కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, చేనేతరంగ అభివృద్ధి కోసం, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే అభిప్రాయంతో కడప జిల్లా ప్రొద్దుటూరులో అపారెల్ పార్క్ పేరుతో 72 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అదేవిధంగా, జమ్మలమడుగు నియోజకవర్గంలో మైలవరం అనే ప్రాంతంలో కూడా 15, 20 ఎకరాల స్థలాన్ని చేనేత కార్మికుల కోసం అలాట్ చేయడం జరిగింది.

ఉ. 10.10

అయితే ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు ఏవైనా చేపట్టడం జరిగిందా? జరిగితే ఎంతవరకు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యాయని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, చేనేత కార్మికులకు సిరిసిల్ల, గద్వాల్, బచ్చన్నపేట, పోచంపల్లి, కొత్తపేట మరియు ఇతర ప్రాంతాల్లో ఆసుపత్రి, వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. ఆ దిశగా ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకోబోతున్నాదా, లేదా? అని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా, నేను వరదల విషయమై మాట్లాడతాను. నవంబర్ 22 నుంచి డిసెంబర్ 5వ తేది వరకు తుఫానులు వచ్చి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో చాలా ఎక్కువగా నష్టం వాటిల్లింది. మాకు పుల్లంపేట, పొత్తునవారిపల్లి, సీతారాంపేట గ్రామాల్లో వర్షం పడినప్పుడు పుల్లంగేరు పొంగి పొర్లి మొత్తం ఇండ్లలోకి నీళ్లు వచ్చేశాయి. మూడు రోజుల వరకు ఆ నీరు ఇండ్లలోనే ఉన్నాయి. మంత్రిగారు ఇంకా ఫైల్ మూవ్ అవుతుందని అంటున్నారు. కానీ, నేను ఇప్పటికే చేసేసి ఉంటారని అనుకుంటున్నాను. క్యాబినెట్‌లో మీరే చిన్నవారు. మీ కన్నా చిన్నవారు ఇంకెవరు లేరనుకుంటున్నాను. కాబట్టి, ఈ వీవర్స్ కాలనీలను మంత్రిగారు ఇప్పటికే సందర్శించి ఉండాల్సింది. వారు వస్తే, వారితో పాటు నేను కూడా అక్కడ తిరగడానికి అవకాశం ఉండేది. కాబట్టి, మంత్రిగారు ఎప్పటిలోగా ఈ విషయంలో ఫైల్ మూవ్ చేసి, పూర్తి చేస్తారు? అక్కడ తాలూకా కార్యాలయాల నుండి పది కేజిల బియ్యం ఇచ్చారు. కానీ, ఇలాంటి సహాయక కార్యక్రమాలు ఎక్కడా ఏమి జరగలేదు. తక్షణమే ఏర్పాటు చేయాలి. ఈ విషయంలో ఫైల్ మీదనే ఇవి ఉంటే సరిపోదు సార్, ఆ సహాయమనేది ఫీల్డ్ లోకి రావాలని తమ ద్వారా నేను మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు(స్థానిక సంస్థలు – చిత్తూరు): అధ్యక్షా, నగరిలో ఏకాంబరకుప్పం, కొత్తపేట, చింతలపట్టెడ, కెవిఆర్ పేట, సత్రవాడలలో పవర్‌లూమ్స్ ఉన్నాయి. అక్కడ వచ్చిన తుఫానులకు గ్రౌండ్‌ఫ్లోర్ అంతా నీళ్లతో నిండిపోయింది. దానివల్ల అక్కడ పవర్‌లూమ్స్, నూలు, బట్టలు పాడైపోవడం జరిగింది. ఆ పవర్‌లూమ్స్ నడిపేవారు కూడా బీదవారే. వారు కూడా లేబరే. ఈ విషయంలో వారికి ఏమైనా రాయితీ ఇస్తున్నారా? చిత్తూరు జిల్లాలో ఎ.డి (టెక్స్‌టైల్స్) దారుణంగా ప్రవర్తించారు. నష్టపోయిన వారిని గుర్తించేందుకు ప్రభుత్వం ఆ బాధ్యతలను ఎమ్మార్వోకి ఇవ్వకుండా ఎ.డి (టెక్స్‌టైల్స్)కి ఇచ్చారు. వారు ఎవరికీ చెప్పకుండా వచ్చి మనుషులు ఉన్నా, లేకపోయినా ఏవో రెండు, మూడు పేర్లు రాసుకొని వెళ్లి, వాళ్ల ఇష్టారాజ్యంగా ఇన్‌ఎలిజిబుల్ పర్సన్స్‌కి ఇచ్చారు. చిత్తూరు జిల్లాలోని ఎ.డి (టెక్స్‌టైల్స్) ఘోరంగా బిహేవ్ చేశారు. వారి మీద ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా? తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, సభ్యులు మాట్లాడుతూ చేనేత వృత్తికి అనుబంధంగా ఉన్న వారికి నష్టపరిహారం విషయాన్ని తెలియజేశారు. అలాంటివి మా దృష్టికి రాలేదు. అలాంటివి ఉంటే పరిశీలించి, తప్పకుండా న్యాయం చేయడం జరుగుతుంది. అలాగే పెద్దలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు మేనిఫెస్టో గురించి మాట్లాడారు. ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం గానీ, చేనేత వర్గాల కోసం గానీ చిత్తశుద్ధితో పని చేస్తున్నది. దాదాపుగా చేనేత కార్మికులకి రూ.110 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశాం. అలాగే రిబేట్ కింద కూడా అందజేయడం జరుగుతుంది. అలాగే ఈ రోజున చేనేత వృత్తిలో ఉన్నటువంటి కార్మికులకి కేంద్ర రాష్ట్రప్రభుత్వం నుండి రావలసినటువంటి వాటి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగింది. ముఖ్యంగా మార్కెటింగ్ ఇన్‌సెన్‌టివ్స్ రావలసిన వాటి విషయంలో గత ప్రభుత్వం సమయానికి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించని కారణంగా అవన్నీ కూడా మనకు రాకుండా ఆగిపోయినటువంటి పరిస్థితి ఉంది. ఈరోజు చెప్పిన ప్రతి అంశాన్ని మేము పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాము. బిసీ సబ్‌ప్లాన్ నుంచి కూడా చేనేత కార్మికులకు కొంత నిధులు కేటాయించాలనేది ముఖ్యమంత్రి గారి ఆలోచన. తప్పకుండా మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని మేము పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే పెద్దలు శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి గారు చిత్తూరు, కడప జిల్లాలో రావలసినటువంటి విషయాన్ని అడిగారు. కడపలో మొత్తం అంచనా వేయడం జరిగింది. దానిని కూడా త్వరలోనే విడుదల చేయడం జరుగుతుంది. అలాగే సభ్యులు శ్రీ చడిపిరాళ్ల నారాయణరెడ్డి గారు చేనేత రుణమాఫీ, ఆధార్ స్కీమ్ గురించి మాట్లాడారు. ఆధార్ స్కీమ్‌ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయటం జరిగింది. చేనేత రుణమాఫీ కూడా చేసుకుంటూపోతున్నాం. అలాగే, వీవర్స్ క్రెడిట్ కార్డ్ ద్వారా రుణాన్ని ఇవ్వటం కూడా జరుగుతుంది. ఇప్పటివరకు బ్యాంకు నుంచి దాదాపు రూ.11 కోట్ల మొత్తాన్ని 15,16 సంవత్సరాలలో దాదాపు 3 వేల మందికి అందచేయడం జరిగింది. అన్ని కూడా త్వరలోనే పూర్తి చేసుకోవడం జరుగుతుందని అప్పారావు గారు, చంగల్ రాయుడు గారికి తెలియజేస్తూ, డిస్ట్రిబ్యూషన్ కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని తేలియజేస్తున్నాను. శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు గారు పవర్‌లూమ్స్ గురించి చెప్పడం జరిగింది. ఇది ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ కిందికి వస్తుంది. తప్పకుండా వారితో కూడా మాట్లాడి అక్కడ ఎ.డి మీద కూడా చెప్పిన విషయాలు పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తప్పకుండా చేనేత వర్గాల కోసం అన్ని విధాలా చిత్తశుద్ధితో పనిచేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

# ఫారెస్ట్ అకాడమి

ప్రశ్న నెం.9091(20)
శ్రీ బొడ్డు భాస్కర రామారావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన మరియు సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాజమహేంద్రవరంలో ఫారెస్ట్ అకాడమీని స్థాపించడానికి ఏదేని భూమిని గుర్తించడమయిందా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన మరియు సహకార శాఖ మంత్రి
(శ్రీ బి.గోపాలకృష్ణ రెడ్డి)

అ) అవునండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీని స్థాపించేందు కోసం తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం సమీపంలో దివాన్ చెరువు తూర్పు రిజర్వు ఫారెస్టు బ్లాక్‌లో 43.00 హెక్టార్ల అటవీ భూమిని గుర్తించడమయింది.

శ్రీ బొడ్డు భాస్కర రామారావు(స్థానిక సంస్థలు – తూర్పుగోదావరి): అధ్యక్షా, రాజమహేంద్రవరం దివాన్ చెరువులో ఫారెస్ట్ అకాడమీకి సంబంధించిన స్థలాన్ని గుర్తించడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. పుష్కరాల సందర్భంగా ముఖ్యమంత్రి గారు అదే 250 ఎకరాలలో కొంత స్థలాన్ని పుష్కార మహావనరుకు, కొంత స్థలాన్ని ఫారెస్ట్ అకాడమీకి కేటాయించి, శంఖుస్థాపన చేయడం కూడా జరిగింది. మరల అదే భూమిని ఎపిఐఐసికి ఇస్తున్నారని పత్రికలో వార్తలు వస్తున్నాయి. దాని మీద మంత్రి గారిని వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి(స్థానిక సంస్థలు – విశాఖపట్నం): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత తిరుపతిలో నేషనల్ పార్క్ ఒకటే ఉంది. విశాఖపట్టణంలో కంబాలకొండను గౌరవనీయులైన అయ్యన్నపాత్రుడు, నేను చాలా కృషి చేసి నేచర్ పార్క్ కింద మార్చించాం. దానిని నేషనల్ పార్క్‌గా చేయడానికి 2 వేల హెక్టార్ల భూమి కూడా ఉంది. దానిని నేషనల్ పార్క్ కింద టేకప్ చేస్తే కోస్తా జిల్లాలకి నేషనల్ పార్కు అవసరం తీరుతుంది. తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. రెండవది విశాఖపట్టణంలో హుద్‌హుద్ తుఫాను తాకిడికి జూ పార్క్ గోడలన్నీ కూలిపోయాయి. ఆ కాంపౌండ్ వాల్ వెంటనే కట్టిస్తే జూ పార్క్‌కి మంచి రూపు వస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సోము వీర్రాజు (శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, పుష్కరాల సందర్భంలో ముఖ్యమంత్రి గారు పైలాన్‌ను కూడా ఆవిష్కరించారు. మంత్రివర్యులు, అది రాజమండ్రిలోనే ఉంటుంది, ఇది మార్పు

చెందుతుందని, పేపర్‌లో రావడం జరిగింది. రాజమండ్రిలో ఫారెస్ట్ ల్యాండ్ ఉండటం తూర్పు గోదావరి జిల్లాలో రంపచోడవరం ప్రాంతంలో ఫారెస్ట్ ఉండటం వల్ల ట్రైనింగ్‌కి చాలా అనువైన కేంద్రంగా గుర్తించడం జరిగింది. అర్బన్ పార్క్స్ అనేవి సెంట్రల్ గవర్నమెంట్ యొక్క పాలసీ. అన్ని జిల్లాల్లో అర్బన్ ఏరియా ఉన్నటువంటి ప్రాంతాల్లో పార్క్స్ ఏర్పాటు చేయాలి. అ విషయమై పుష్కరాలకు వచ్చిన సందర్భంలో కేంద్ర మంత్రివర్యులు శ్రీ ప్రకాశ్ జవదేకర్ గారు ముఖ్యమంత్రి గారి సమక్షంలో ప్రకటించారు. ప్రజలు సేద తీరడానికి రాష్ట్రంలో రాజమండ్రిలో, కాకినాడలో అర్బన్ పార్క్‌లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. రాజమండ్రిలో ఏర్పాటు చేసిన దానికి ప్రారంభోత్సవం చేశారు. కాకినాడలో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఆ విషయమై తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.20

కేంద్రప్రభుత్వంలో అమలులో ఉన్న పథకాల ద్వారా మన రాష్ట్రంలో ఇంకా ఎక్కడైనా అర్బన్‌పార్క్స్‌ను ఏర్పాటుచేయడం కోసం మనరాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలేమైనా వెళ్లాయా అని నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి : అధ్యక్షా, సభ్యులు శ్రీ బొడ్డు భాస్కర రామారావు గారు అటవీ భూమిని ఏ.పీ.ఐ.ఐ.సి.కు ఇస్తున్నారా? కొంత అటవీ భూమిని పార్కులకి, మరికొంత భూమిని ఫారెస్ట్ అకాడమీకి, ఏ.పీ.ఐ.ఐ.సి. కోసం ఇస్తున్నట్లు వార్తాపత్రికల్లో చదివానని వారన్నారు. అయితే, దానిని చూసి భయపడవలసిన అవసరం లేదు. ఎందుకంటే, ఆ విషయంలో మేము ఎటువంటి చర్యలు చేపట్టలేదు.

రెండోది, సభ్యులు డా. ఎం.వి.వి.ఎస్ మూర్తి గారు అడిగిన కంబాలకొండకు సంబంధించిన ప్రశ్న విడిగా రావాలి, అది ఫారెస్ట్ అకాడమీకి సంబంధించిన ప్రశ్నలో అడగాల్సింది కాదు. కాకపోతే దీనిని రాజమండ్రిలోనే నేషనల్ పార్కుగా డిక్లేర్ చేయమని చెప్పారు. ఇంకా, సభ్యులు ఢిల్లీలోని అర్బన్ ఫారెస్ట్రీ గురించి కూడా అడిగారు. ఈ విషయంలో ఢిల్లీ ప్రభుత్వానికి కూడా ఒక ఆలోచన ఉంది. మన రాష్ట్రంలో కూడా అన్ని కార్పోరేషన్లలో బ్రహ్మానందరెడ్డి పార్కు మాదిరిగా అర్బన్ ఫారెస్ట్రీని ఏర్పాటు చేయాలనే ఒక ఆలోచన ఉంది. అన్ని జిల్లా ప్రధానకేంద్రాల్లో విజయనగరం, శ్రీకాకుళాన్ని కూడా చేర్చడం జరిగింది. ఈ పదమూడు కార్పొరేషన్లలోనే కాకుండా మిగతా ప్రాంతాలలో కూడా అర్బన్ ఫారెస్ట్రీ ఏర్పాటు గురించి అడుగుతున్నారు. దానిలో మచిలీపట్నం, కాకినాడ కూడా ఉన్నాయి. వీటికి సంబంధించి నిధులు విడుదల చేయడం జరిగింది. అవన్నీ తప్పకుండా చేస్తాము. మిగతావాటిని కూడా టేకప్ చేసి గోడలు కట్టించడం, నడకదారి, సైకిల్‌దారి వంటివన్నీ కూడా బ్రహ్మాండంగా చేస్తాము. అయితే, దానికి సెపరేట్ బడ్జెట్ విడుదల చేయవలసి ఉంటుందని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ్యులు వైజాగ్ జూపార్క్ కాంపౌండ్ వాల్ గురించి అడిగారు.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, వైజాగ్ జూపార్క్ కాంపౌండ్ వాల్ విషయం ఈ ప్రశ్నలో ఉత్పన్నం కాదు. అయినప్పటికీ, నేను సమాధానం చెబుతాను. దీనిని నాబార్డుకి పంపించడం జరిగింది. అక్కడి నుంచి రిపోర్టులు రాగానే దీనిని కూడా తప్పకుండా టేకప్ చేసి పూర్తి చేస్తాము.

# ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రుణాలు

ప్రశ్న నెం.8779(32)
శ్రీ వట్టికూటి వీరవెంకన్న చౌదరి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన మరియు సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నిర్ణీత సమయంలోపు వ్యవసాయ రుణాలను చెల్లించినట్టి ప్రాథమిక సహకార సంఘాల రైతులకు వడ్డీలేని రుణాలను సమకూర్చడమవుతున్నదా?

ఆ) ప్రాథమిక సహకార సంఘాల నుండి డిసిసిబిలు వడ్డీలను వసూలు చేస్తున్నాయా?

ఇ) అయితే, ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన మరియు సహకార శాఖ మంత్రి
(శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డి)

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) బ్యాంకు/ప్రాథమిక సహకార సంఘాలు వడ్డీ రాయితీ కోసం ఆప్కాబ్ ద్వారా ప్రభుత్వానికి క్లెయింలను సమర్పిస్తున్నాయి. మొత్తాలు అందినప్పుడు,ఆ మొత్తాన్ని రుణాలు తీసుకున్న వారి ఖాతాలలో జమ చేయడమవుతుంది.

శ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, జీరో శాతం వడ్డీతో వ్యవసాయ రుణాలను నిర్ణీత కాలవ్యవధిలో చెల్లించే రైతులకు రాయితీ ఇస్తున్నాము. ప్రాథమిక సహకార సంఘాల రైతులు చెల్లించేటప్పుడు ఏమాత్రమూ కూడా వడ్డీ తీసుకోవడం లేదు. కానీ, ఫైనాన్సియల్ బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకులు వాటికి క్లెయిమ్ వచ్చేంతవరకు ప్రాథమిక సహకార సంఘాల నుండి వడ్డీని వసూలు చేయడంతో, ఆ ప్రాథమిక సహకార సంఘాలు వడ్డీ భారంతో నష్టాలలోకి కూరుకుపోతున్నాయని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. క్లెయిమ్స్ వచ్చే వరకు డి.సి.సి.బిలు ప్రాథమిక సహకార సంఘాల నుంచి వడ్డీని వసూలు చేయకుండా ఉండే ఏర్పాట్లు చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా,ఈ సంవత్సరం మొదటి పంటకు స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ అప్రూవ్ చేసిన అగ్రికల్చర్ క్రెడిట్ ప్లాన్ ఎంత? దానిలో ఎంత యుటిలైజ్ చేశారు? నాకు తెలిసిన సమాచారం ప్రకారం రూ.55,000 కోట్లు అగ్రికల్చర్ క్రెడిట్ ప్లాన్ కింద మంజూరు చేస్తే, కేవలం రూ.19,000 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. మిగతా సొమ్ము రైతులకు అవసరంలేక కాదు. ప్రభుత్వం రుణమాఫీని ప్రకటించిన తరువాత, రైతులు

రుణాలను కట్టని కారణంగా వారంతా కూడా అగ్రికల్చర్ క్రెడిట్ ప్లాన్‌కి డిస్‌క్వాలిఫై అయ్యారు. అందుచేత, వారిని ప్రభుత్వం ఏవిధంగా ఆదుకోగలదు. రైతులు అగ్రికల్చర్ క్రెడిట్ ప్లాన్ వినియోగించుకోలేని దుస్థితికి ప్రభుత్వం రైతుల్ని తయారు చేసింది. కాబట్టి, దానిని సరిచేయవలసినటువంటి బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం ఏవిధంగా చర్యలు తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు (శాసనసభా నియోజకవర్గం): అగ్రికల్చర్ క్రెడిట్ ప్లాన్ యొక్క ఎలిజిబిలిటీ కండీషన్స్‌ను సవరించి, బడ్జెట్‌లో కేటాయించిన నిధులలో కొంత లోన్లు కింద ఇచ్చి, రైతులందరికీ ఎలిజిబిలిటీ కల్పించేందుకు ప్రభుత్వం ఏమైనా ఆలోచనలో ఉందా అనేది ఒకటి. రెండోది, ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీలలో పనిచేసే ఉద్యోగులందరూ తీవ్రమైన అభద్రతా భావంతో ఉన్నారు. లైబ్రరీలలో పనిచేసేటువంటి వారికి ఈ మధ్యనే 50 నుంచి 60సంవత్సరాలకి పదవీ విరమణ వయోపరిమితి పెంచుతూ సవరణ చేయడం కూడా జరిగింది. అలాగే, అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీలలో పనిచేసే వారియొక్క......

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, సభ్యులు నన్ను అడగవలసిన ప్రశ్న కూడా ఇందులో కలిపేశారా?

మిస్టర్ ఛైర్మన్: ఆయన కాస్త ముందుకు వెళ్లారు. ఎప్పుడూ అంతే. రెండూ కలిపి చెప్పండి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, రెండు ప్రశ్నలకు కలిపి సమాధానం చెబుతాను. యస్.ఎల్.బి.సి.అప్రూవ్డ్ క్రెడిట్ ప్లాన్ రూ.7800 కోట్లు కాగా, సహకార సంఘాల ద్వారా రూ.7000 కోట్లు విడుదల చేశాము. రూ.1500 కోట్లు ప్రభుత్వం రైతులకు లోన్ వీవర్స్ కింద ఇవ్వడం జరిగింది. అందువల్ల రైతులు రూ.1500 కోట్లు చెల్లించవలసిన అవసరం లేదు. ఇది రైతులకు ఎంతో ఉపయోగపడింది. అదే విధంగా, రూ. 3 లక్షల వరకు తీసుకున్న లోనుకు మూడు శాతం వడ్డీ చొప్పున కేంద్రప్రభుత్వం చెల్లిస్తుంది. NABARD (National Board for Agriculture and Rural Development) has stipulated to extend crop loans from 4% to 7% to their borrowers up to three lakhs. ఆవిధంగా మూడు శాతము వడ్డీ కేంద్రప్రభుత్వం ఇస్తుంది. నాలుగు శాతము రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. ఆ విధంగా వారికి loan waiver చేస్తున్నాము. సభ్యులు శ్రీ వి.వి.వి.చౌదరిగారు మాట్లాడుతూ, పి.ఎ.సి.ఎస్. భరించలేక అవి మిగిలిపోతున్నాయి, కాబట్టి మీరు అప్పటివరకు అసలును ఇవ్వొద్దని చెబుతున్నారు. 40 శాతము ఇచ్చి అధికారులకు సరైన ఆదేశాలు ఇస్తాము. ఏవిషయంలో అయినా కూడా ఈ ప్రభుత్వం రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తుంది. అదే విధంగా మాజీ మంత్రి, సభ్యులు శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ గారు చెప్పిన అంశాన్ని కూడా పరిశీలిస్తాము.

అదేవిధంగా సభ్యులు శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు చెప్పిన దానిలో వైద్యనాథన్ కమిటీని నియమించడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు ప్రకారం జీతాలు పెంచాలన్నా, తగ్గించాలన్నా, వయోపరిమితిని 58 నుండి 60 చేయాలన్నా పి.ఎ.సి.ఎస్. మాత్రమే చేయాలి. ఆ విషయంలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవద్దని కేంద్రప్రభుత్వం చెప్పడం జరిగింది. అందువల్ల మేము ఆ విషయంలో జోక్యం చేసుకోవడంలేదు.

శ్రీ ఎం.వి.యస్. శర్మ(పట్టభద్రుల నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : వైద్యనాథన్ కమిటీ విషయంలో జోక్యం చేసుకోవద్దని చెప్పలేదు సార్.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: చెప్పారు. చెప్పారని చెబుతుంటే మీరు చెప్పలేదంటారేమిటి? దాని ప్రకారం ముఖ్యమంత్రిగారు ఆ ఫైల్ మీద సంతకం చేసి ఆర్డర్ ఇచ్చారు. వైద్యనాథన్ కమిషన్ రిపోర్టు ప్రకారం పి.ఎ.సి.ఎస్. వారు వయోపరిమితిని 58 నుంచి 60కి పెంచాలంటే, చట్ట సవరణ చేయాలన్నారు. దానిని కూడా పర్యవేక్షిస్తున్నాము. We are examining that aspect also actively.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ 10th పే రివిజన్‌కు సంబంధించిన అంశంలో వైద్యనాథన్ కమీషన్ యొక్క రూల్స్‌ని చెప్పారు. వైద్యనాథన్ కమీషన్ యొక్క రూల్స్‌ని స్వీకరించడం అనేది ఒక అంశము. ఏజ్ రిలాక్సేషన్ ఇవ్వడమనేది రెండవ అంశము. మూడోది ఏ పబ్లిక్ అండర్ టేకింగ్ గానీ, సొసైటీ గానీ, దాని యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గాని, కమిటీ గాని తీసుకునే ఏనిర్ణయమైనా subject to the ratification of the competent Government అని ఉంటుంది. అయినప్పుడు, ఏజ్ రిలాక్సేషన్‌ను వారు 60 సంవత్సరాలు పెంచడానికి, 10th పే కమీషన్ ఇచ్చిన రిపోర్టు అమలు చేయడం వంటి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభుత్వం ర్యాటిఫై చేయవలసి ఉంటుంది. ప్రభుత్వం అడ్వైజ్ చేయవలసి ఉంటుంది. Government has got an important role to see that the societies and corporations are run by the procedure . అయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్‌లో, కంట్రోల్‌లో అతి తక్కువ మంది పనిచేస్తున్నప్పటికీ, వారికి 10th పే రివిజన్ ఇచ్చిన రిపోర్టుకి , వైద్యనాథన్ కమిషన్‌కు ముడి పెట్టడమంటే వారిని తిరస్కరించినట్లు అవుతుంది. కాబట్టి, వైద్యనాథన్ కమీషన్ ఇచ్చేది రికమెండేషన్లు, గైడ్‌లైన్లు మాత్రమే అని మీకు తెలియజేస్తున్నాను. In the light of the existing situation Government can waive, consider or reject. కాబట్టి గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే ఇది లాంగ్ పెండింగ్ సమస్య, వేతనాల సవరణ జరపకుండా రిటైర్‌మెంట్ వయస్సు పెంచకుండా, వేతనాల సమస్యను లింక్ అప్ చేయవద్దని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, ఇంత పెద్ద నోబెల్ ఆర్గనైజేషన్‌లో రైతుల లోన్లకు సంబంధించిన యాక్టివిటీని చేయడానికి ఇది ప్రధానమైన ఇంపెడిమెంట్ కింద వస్తుంది కాబట్టి మీరు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం దీనిని పరిశీలించాలని తమద్వారా వారిని కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ బి. గోపాల కృష్ణా రెడ్డి: అధ్యక్షా, జీఓఆర్‌టి నెం. 71, తేదీ 28.01.2016 ప్రకారం ఒక కమిటీని కాన్స్టిట్యూట్ చేశాము. ఆ కమిటీ అన్ని విధాలుగా పరిశీలిస్తున్నది. ఏ.పి. స్టేట్ కోపరేటివ్ బ్యాంక్, హైదరాబాదు మేనేజింగ్ డైరెక్టర్, నాబార్డ్ రీజినల్ కార్యాలయం నుండి ఒక రిప్రజెంటేటివ్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆఫ్ డిస్ట్రిక్ట్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్, శ్రీ మోహనయ్య, సిజిఎం (రిటైర్డ్) నాబార్డ్ రీజినల్ కార్యాలయం, శ్రీ రమేష్ సిన్హా, జాయింట్ రిజిస్ట్రార్ సభ్యులుగా ఒక కమిటీని పెట్టాము. వారు రిపోర్టు ఇవ్వగానే మేము ఎగ్జామిన్ చేసి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: దానికి టైం లిమిట్ పెట్టలేదు సార్. Un ending గా పెట్టారు. ఆ నివేదిక వచ్చేసరికి వీళ్లకు 60 సంవత్సరాలు పూర్తయిపోతాయి. దయచేసి, ప్రాక్టికాలిటీని అర్థం చేసుకోండి.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి: పిఎసిఎస్‌లలో వారి ఆదాయం బట్టి జీతాలు పెంచుకోవచ్చుననే జి.వో. ఉంది. కానీ, వారి రిసోర్సెస్‌తో మాత్రమే అని జీవో ఇచ్చి ఉన్నాము. ఈ కమిటీ వారు ఎగ్జామిన్ చేసి ఒక రిపోర్టు ఇస్తారు. దాని ప్రకారం చేస్తాము.

## ఒంగోలులో క్రీడల ఆడిటోరియం

ప్రశ్న నెం. 9063 (55)
శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎంఎల్‌సి

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఒంగోలు పట్టణంలో క్రీడా ప్రాంగణాన్ని నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా నిర్మించడమవుతుంది?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు : (శ్రీ కె. అచ్చన్నాయుడు)

అ) అవునండీ.
రూ.176.00 లక్షల ప్రాజెక్టు వ్యయంతో ఒక మిని స్టేడియాన్ని మంజూరు చేయడం జరిగింది. డా. పి.ఆనంద్ అనే ఒక దాత రూ. 100 లక్షల మొత్తాన్ని విరాళంగా అందించారు. మిగిలిన రూ.76.00 లక్షల మొత్తానికి 18-10-2012 తేదీగల యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం. 82 ద్వారా పరిపాలక మంజూరును ఇచ్చింది.
ఆ) అంచనాను సవరించినందువల్ల అదనపు నిధుల కోసం ఆవశ్యకత ఉంది. దాత కుటుంబం విరాళాన్ని అందించడానికి ఇష్టపూర్వకంగా ఉంది. పనిని ఆరు నెలలలో పూర్తి చేయడమవుతుందని ఆశించడమయింది.

శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి(స్థానిక సంస్థలు – ప్రకాశం): అధ్యక్షా, ఒంగోలులో మినీ స్టేడియం గురించి మంత్రిగారు చెప్పారు. 2012వ సంవత్సరంలో దానికి ఒక దాత ముందుకు వచ్చి కోటి రూపాయలు విరాళమిస్తామని చెప్పారు. మిగతా బ్యాలెన్స్ అమౌంట్‌ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిని కాంట్రిబ్యూట్ చేయమని రిక్వెస్ట్ చేయడం జరిగింది. రివైజ్డ్ ఎస్టిమేషన్‌ను కూడా చేయగలిగితేనే మనం ఇప్పుడు పని పూర్తిచేయగలుగుతాము. ప్రస్తుతం అది ఒక మినీ స్టేడియం. అందులో ఒక ఇండోర్ స్టేడియంను కూడా ఒకటి అక్కడ తయారు చేసి ఉన్నారు కాబట్టి, మిగతావి కూడా పూర్తి చేయగలుగుతారని నేను భావిస్తున్నాను.

ఈ సందర్భంగా నేను తమ ద్వారా మంత్రిగారికి విన్నవించుకునేదేమంటే, ఇక్కడ మెయిన్ స్టేడియం కూడా చాలా ముఖ్యమైనది. గౌరవ ముఖ్యమంత్రిగారు అమరావతిలో world class sports facility అనేదానిని చాలా చక్కగా తయారు చేస్తున్నారు. He is planning for Asian Games, Common Wealth Games, దానితోపాటు ఒలింపిక్స్ కూడా అక్కడ నిర్వహించాలని వారు భావిస్తున్నారు కాబట్టి ఒంగోలు నుండి అమరావతికి చేరేందుకు కేవలం గం.1.30 ని.లు పడుతుంది. అందువల్ల ఒంగోలులో మెయిన్ స్టేడియంను ఏర్పాటు చేసేందుకు కావలసిన వసతులు ఏర్పాటు

చేయవలసిందిగా కోరుతున్నాను. అందుకు మీ ద్వారా మంత్రిగారికి చెప్పేదేమంటే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారు – it's an arm of B.C.C.I (Board of Control for Cricket in India). కాబట్టి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారితో కూడా స్పోర్ట్స్ అథారిటీ వారు చర్చిస్తే బాగుంటుంది. మేము గతంలో ఒంగోలు గురించి మాట్లాడుతున్నప్పుడు ఆ ప్రెసిడెంట్ గారు కూడా మాకు కమిట్‌మెంట్ ఇచ్చారు. ఇంటర్నేషనల్ క్రికెట్ ఆడుకోవడానికి స్టేడియంను నిర్మాణం చేస్తామని అస్యూరెన్స్ ఇచ్చారు. but, land has to be provided to them at reasonable cost అది కూడా కాకుండా ఇప్పుడు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారు 13 జిల్లాల్లో ఎక్కడైనా స్టేడియంను నిర్మాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

అంతేగాక, ప్రత్యేకంగా నేను కోరేదేమంటే, ఒంగోలులో కామన్ స్టేడియం అనేది చాలా అవసరం. అక్కడ పివిఆర్ బాయ్స్ మున్సిపల్ స్కూలు ఉన్నది. ఆ ప్రెమిసెస్‌లో అయితే స్టేడియం బాగుంటుంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు కూడా దానికి పర్మిషన్ ఇస్తారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారితో కోఆర్డినేట్ చేసుకుంటే, ఖచ్చితంగా అక్కడ 6,7 కోట్ల రూపాయల నిధులు ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నారు. కాబట్టి, గౌరవ మంత్రిగారు చొరవ తీసుకుని వీటన్నింటినీ అమలు చేసేలా చూడాలని, తద్వారా ఒంగోలులో క్రీడాభివృద్ధి చేసేందుకు వీలవుతుందని మనవి చేస్తున్నాను.

డా.ఎం.వి.వి.ఎస్. మూర్తి: (మైక్ లేదు) శ్రీనివాసులు గారిని అక్కడ క్రీడలకు అధ్యక్షులుగా చేస్తే అన్నీ కట్టించేస్తారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: (నవ్వుతూ) మంత్రిగారూ, ఆ సూచనేదో కాస్త చూడండి సార్. శ్రీనివాసులు గారిని అధ్యక్షులను చేస్తే అవన్నీ కట్టించేస్తారట.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, రాష్ట్రంలో ఎక్కువ మంది క్రీడాకారులను తయారు చేస్తున్న జిల్లా ప్రకాశం జిల్లా. ప్రకాశం జిల్లా కంభం ప్రాంతం నుండి పెద్ద ఎత్తున క్రీడాకారులు తయారవుతారు. అదొక వారసత్వంగా వారికి వస్తున్న పరిస్థితి. ఒంగోలుకి మిగతా సౌకర్యాలు లేవు గానీ, అక్కడ మనుషులకు శరీర దారుఢ్యం మాత్రం బాగా ఉన్నది. దానిని దృష్టిలో పెట్టుకుని ఒంగోలుని ఒక క్రీడా కేంద్రంగానైనా మార్చడానికి ప్రయత్నం చేస్తారా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఎందుకంటే ఒంగోలు అమరావతికి దగ్గరగా ఉన్నది. మా ఒంగోలుకు ఏమీ లేవు అధ్యక్షా. మాకు అన్నం పెట్టకుంటే పోనీ, నీళ్లు ఇవ్వకుంటే పోనీ, కనీసం ఆడుకోవడానికైనా మా జిల్లాకు ఒక అవకాశం ఇవ్వండి అధ్యక్షా, మాతో ఆడుకోవడానికి బదులుగా మేము ఆడుకోవడానికి అవకాశం ఉంటే ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: రాష్ట్రం విడిపోక ముందు స్పోర్ట్స్ అథారిటీ ఇక్కడ ఉండేది. రాష్ట్రం విడిపోయిన తరువాత ఇంకా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయలేదు. దాని గురించి కూడా చెప్పండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: రాష్ట్ర విభజన అయిన తరువాత విజయవాడలో శాప్‌ను ఏర్పాటు చేశాము. ఛైర్మన్ గా శ్రీ పి.ఆర్. మోహన్, ఎమ్.డి.గా శ్రీమతి రేఖారాణి, ఐఎఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీ సుబ్రహ్మణ్యం గారు ఉన్నారు. క్రీడలు మానవ జీవితానికి చాలా అవసరం. అయితే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్‌ను ఒక స్పోర్ట్స్ హబ్‌గా తయారు చేయడమే కాకుండా, మనం అనేక నేషనల్ గేమ్స్, ఆఫ్రో-ఏషియన్ గేమ్స్ వంటి ఎన్నో జాతీయ క్రీడలను నిర్వహించుకున్నాము. దురదృష్టవశాత్తు 2003వ సంవత్సరంలో ప్రభుత్వం మారిన తరువాత స్పోర్ట్స్

డిపార్ట్‌మెంట్‌ని ఒక అవసరం లేని డిపార్ట్‌మెంట్‌గా పూర్తిగా ఆనాటి ప్రభుత్వం మార్చివేసింది. ఇదేదో నేను విమర్శించడానికో లేక ప్రభుత్వాన్ని తప్పు పట్టడానికో కాదు. అంటే, దీనిని ప్రాధాన్యత లేని డిపార్ట్‌మెంట్‌గా అప్పటి ప్రభుత్వాలు గుర్తించాయి. మళ్లీ చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. నాకు స్పోర్ట్స్ శాఖ ఇచ్చిన తరువాత మొదటి సమావేశం పెట్టారు. అప్పటికి 5,6 మాసాల నుండి స్టాఫ్‌కు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నది. అయితే, దీనిని ఒక అదృష్టంగా భావించి నేను పనిచేయాలనుకున్నాను. ఎందుకంటే అంతా బాగున్న శాఖలో పనిచేస్తే పేరు రాదు. బాగాలేని శాఖలో పనిచేసి ముందుకు తీసుకువెళితేనే మంచి పేరు వస్తుంది. ఆ ఉద్దేశంతోనే నేను ఈ శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టాను. అయితే, దురదృష్టవశాత్తు గతంలో స్పోర్ట్స్ బాగా జరిగినప్పటికీ వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మనం ఒక్క హైదరాబాదులోనే మొత్తం పెట్టుకోవడం వల్ల బైఫర్‌కేషన్ తరువాత మన రాష్ట్రంలో కనీస ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేని పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితులలో నేను గత సంవత్సరం ఆర్థిక మంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి చెబితే, ఈ ప్రభుత్వం ఇప్పుడే వచ్చింది, ఆర్థిక పరిస్థితి అంతగా బాగాలేదని గత సంవత్సరం కూడా రూ.30, 32 కోట్ల రూపాయలే ఈ శాఖకు కేటాయించడం వల్ల ఎటువంటి కార్యక్రమాలు చేయలేకపోయాము. అయితే, మొన్ననే ముఖ్యమంత్రిగారితో ఈ శాఖనైనా మార్చండి, లేదా నిధులైనా ఇవ్వండని గట్టిగా అడిగాను. అందుకు వారు ఈ సంవత్సరం రూ.240 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. దీనితోపాటుగా, 2019వ సంవత్సరంలో నేషనల్ గేమ్స్ నిర్వహించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఒక మంచి అవకాశం వచ్చింది.

ఉ.10.40

దీనిని ఒక అవకాశంగా తీసుకుని కేంద్రప్రభుత్వంతో మాట్లాడి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగా ఉన్న మన వెంకయ్యనాయుడు గారిద్వారా కూడా కొన్ని నిధులను తీసుకువచ్చి చేయడం జరుగుతుంది. ఈ రాష్ట్రంలో గతంలో ఒకే ప్రాంతంలో మౌలిక సదుపాయాలను కల్పించడం, ఒకే ప్రాంతంలో క్రీడలను నిర్వహించడం జరిగింది. ఆ విధంగా, గతంలో జరిగిన తప్పులు జరగకుండా, రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము. నేడు జాతీయక్రీడలు కూడా ప్రతి జిల్లాలో ఒకటో, రెండో, మూడో, నాలుగో ఈవెంట్స్ జరిగే విధంగా ఇప్పటినుంచే ప్రణాళికలు వేయడం జరుగుతోంది. సభ్యులు చెప్పిన విధంగా, రూ. 1.76 కోట్లతో నిర్మించే స్టేడియం డిజైన్ బాగాలేదు. మొన్ననే ఆ డిజైన్‌ను మార్చాము. మిగిలిన రూ. 76 లక్షలు మాత్రమే కాక అవసరమైతే మరొక రూ. 1 కోటితో అందమైన డిజైన్‌తో 6 నెలల్లో ఆ స్టేడియాన్ని పూర్తిచేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా, నేడు ప్రభుత్వరంగంలో ఉన్న వాటికి కొన్ని వందల కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలను మనం కల్పించగలుగుతున్నాము. కానీ, వాటి నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా డిస్‌లొకేట్ అయిపోతోంది. అందువల్ల, Public Private Investments ను తీసుకువచ్చి పెద్దపెద్ద స్టేడియంలను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఉదాహరణకు, గుంటూరు జిల్లాలో ఉన్న శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారి స్టేడియంను ఎప్పుడో స్వర్గీయ వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మించారు. ఇప్పుడు వెళ్లి చూస్తే, ఆ స్టేడియంలో ఎక్కడికక్కడ ఊడిపోతున్నాయి. విజయవాడ నడిబొడ్డున ఇందిరాగాంధీ స్టేడియం, శ్రీకాకుళంలో కోడి రామమూర్తి స్టేడియం ఉన్నాయి. వీటన్నింటినీ ఐడెంటిఫై చేసి మొన్ననే శ్రీకాకుళం స్టేడియానికి రూ. 15 కోట్లు మంజూరుచేసి అక్కడ కూడా Public Private Investments మోడల్‌లో అభివృద్ధి చేయడం జరుగుతోంది. భవిష్యత్తులో ఎవరిపై ఆధారపడకుండా స్టేడియంపై వచ్చిన ఆదాయంతోనే ఆ స్టేడియం

నిర్వహణ కూడా జరిగే విధంగా షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఫుడ్ కోర్టులు ఏర్పాటుచేయడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాము. నేడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడియం, ఇందిరాగాంధీ స్టేడియం పనుల కోసం ఇప్పటికే చాలామందితో మాట్లాడుతున్నాను. అవి నగరం నడిబొడ్డున ఉండడం వల్ల PPI మోడల్‌లో వాటిని అభివృద్ధి చేయడానికి వారు కూడా ముందుకు వచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను మన రాష్ట్రంలో ఉన్న స్టేడియంలకు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సభ్యులు చెప్పిన విధంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారు కూడా సుమారు రూ. 10 కోట్లు తక్కువ లేకుండా ప్రతి జిల్లాలో స్లేడియంలను నిర్మించాలని ముందుకు వచ్చారు. జిల్లా కలెక్టరు గారికి చెప్పమంటే నేను కూడా చెబుతాను. మన జిల్లాల్లో 10 ఎకరాల భూమి కావాలని వారు కోరుతున్నారు. మా జిల్లాలో కూడా అడిగితే, స్థలాన్ని నేను ఐడెంటిఫై చేశాను. ఆ స్థలాన్ని క్యాబినెట్ అప్రూవల్ తీసుకోవాలి. జిల్లా కలెక్టర్లతో సభ్యులు మాట్లాడితే, నేను కూడా వారితో మాట్లాడి స్థలాన్ని సేకరించి వారికి ఆ స్థలాన్ని మనం తక్కువ రేటుకు అప్పగిస్తే వారు కూడా నిర్మించడానికి ముందుకు వస్తున్నారని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం మా శాఖకు బడ్జెట్ కూడా ఉంది కాబట్టి సభ్యులంతా తమ ప్రాంతాల్లో ఎక్కడైనా సరే 5 ఎకరాల పైబడి భూమి అందుబాటులో ఉంటే వెంటనే జిల్లా కలెక్టరుతో మాట్లాడి మాకు ఏర్పాటుచేయండి. రూ. 2.50 కోట్లు తక్కువ కాకుండా కనీస మౌలికసదుపాయాలతో ప్రతి ప్రాంతంలో ఒక స్టేడియంను నిర్మించాలని మేము నిర్ణయించాము. గౌరవ శాసనపరిషత్ సభ్యులంతా కూడా వారి ప్రాంతాల్లో ఎక్కడైనా స్థలం ఉంటే నేరుగా మాకు ఇవ్వాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను. ఈ సంవత్సరం స్టేడియంలను కూడా నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేద్దాము.

అధ్యక్షా, నేడు క్రీడల విషయానికి వస్తే, పాఠశాలల్లో ఈరోజు కనీసం నడవడానికి కూడా స్థలం లేని పరిస్థితి ఉంది. ఈనాటి విద్యార్థులు విద్యమీద ఎక్కువ దృష్టి పెట్టడం వల్ల చాలా ప్రాంతాల్లో మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ సిస్టమ్‌ను మార్చాలని మొన్ననే ముఖ్యమంత్రిగారు ఫిజికల్ లిటరసీ అనే ఒక సబ్జెక్టు ద్వారా క్రీడల శాఖ మరియు విద్యాశాఖ కలిపి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. మొన్ననే ఈ దేశంలో ఎక్కడా లేని విధంగా క్రీడలను అభివృద్ధిచేయడానికి నాతోపాటు విద్యాశాఖ మంత్రిగారు, ఆరోగ్యశాఖా మంత్రిగారు, పంచాయితీరాజ్ శాఖా మంత్రి గారు, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు కలిపి ఒక సబ్‌కమిటీని నియమించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు స్థలాలు ఇవ్వాలి. పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలంటే మునిసిపలు పరిపాలన శాఖా మంత్రి గారు స్థలాలు ఇవ్వాలి. యోగ వంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ఆరోగ్యశాఖా మంత్రిగారు ఉండాలి. పాఠశాలల స్థాయిలో ఆటలను అభివృద్ధి చేయాలంటే విద్యాశాఖ ఉండాలని ఒక సబ్‌కమిటీని నియమించడం జరిగింది. ఆనాడు 2003వ సంవత్సరంలో స్పోర్ట్స్ పాలసీని తయారుచేశాము. ఆ తర్వాత 13 సంవత్సరాల పాటు స్పోర్ట్స్ పాలసీ అనేది లేదు. మేము రెండు, మూడు సమావేశాలను నిర్వహించి ఈ సబ్‌కమిటీ ద్వారా వీలైనంత త్వరగా మళ్లీ స్పోర్ట్స్ పాలసీని తయారుచేస్తాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలామంది క్రీడాకారులు ఉన్నారు. వారికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వల్లనే మనం పతకాలను సాధించలేకపోతున్నాము. ఈరోజు నేను ఒక సిస్టమ్‌ను పెట్టుకున్నాను. ఇంత నిధులను ఖర్చుచేస్తున్నాము, ఎన్ని పతకాలు మనకు వస్తున్నాయి అనేది కూడా మనం చూసుకోవలసిన అవసరముంది. తప్పనిసరిగా ఈ రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేస్తామని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు స్పష్టంగా చెబుతున్నాను.

అధ్యక్షా, ఇప్పుడే గౌరవసభ్యులు చెప్పినట్లుగా క్రీడాకారులైతే ఉన్నారు కానీ, వారిని మరింత మెరుగైన క్రీడాకారులుగా తయారుచేయడానికి కోచ్‌లు లేరు. కాబట్టి మంచి కోచ్‌లను కూడా ఐడెంటిఫై చేయాలని మేము ఆదేశాలివ్వడం జరిగింది. మన రాష్ట్రంలో ఉన్న కోచ్‌లను తీసుకోవడం, అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో ఉన్న కోచ్‌లను కూడా తీసుకోవడం జరుగుతుంది. ఎందుకంటే, మంచి కోచ్‌లు ఉన్నప్పుడే ఎక్కువ పతకాలు మన రాష్ట్రానికి రావడానికి అవకాశముంటుంది. మీ అందరి సహకారంతో తప్పనిసరిగా ఈ రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడంతో పాటు 2019వ సంవత్సరంలో జాతీయ క్రీడలను ఒక ప్రాంతంలో కాకుండా మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా, మొన్ననే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శాసనసభలో మాట్లాడుతూ, ఎప్పటికైనా సరే మన రాష్ట్రంలో ఉన్న అమరావతిలో ఒలింపిక్స్‌ను మనం నిర్వహిస్తామని అంటే, దానికి కూడా ఒలింపిక్స్ అంటే తెలుసా, వాటిని నిర్వహించడానికి చాలా నిధులు అవసరమవుతాయని చాలామంది విమర్శించారు. ఎప్పుడైనా సరే ఒక మంచి ఆలోచన అనేది మన బుర్రలో ఉండాలి. ఎందుకంటే, అసలు ఆలోచన అనేది లేకపోతే అది ఎప్పటికీ కార్యరూపం దాల్చదు. మన ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, మన రాష్ట్రంలో ఈనాడు లేదా రేపు అయినా సరే ఒలింపిక్స్ స్థాయికి క్రీడలు చేరాలనే ఒక మంచి ఆలోచనతో మనం ముందుకు వెళుతున్నాము. అయితే, అవి నిర్వహించాలంటే కష్టం. ఎందుకంటే, రూ. 3 లక్షల కోట్లు లేదా రూ. 4 లక్షల కోట్లు ఉండాలి. అయితే, ఆలోచన అనేది లేకపోతే కార్యక్రమాలు చేయలేము కాబట్టి ఆ ఆలోచనతో ముందుకు వెళుతున్నాము. క్రీడలను ఈ రాష్ట్రంలో అభివృద్ధి చేయడానికి మీ అందరి సహకారం కూడా తీసుకుని ముందుకు వెళ్లడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని తమరిద్వారా సభ్యులకు, సభ్యుల ద్వారా రాష్ట్రంలో ఉన్న యువతకు, క్రీడాకారులందరికీ కూడా నేను తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అధ్యక్షా, చాలా సంతోషం. ఎందుకంటే, క్రీడలను ప్రోత్సహించడం కోసం మంత్రిగారు కూడా ఒక క్రీడాకారుడిగా ప్రత్యేక శ్రద్ధను తీసుకోవడం, క్రీడలకు ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించడం ఆహ్వానించదగ్గ విషయం. అయితే, చిన్న సూచన ఏమిటంటే, ప్రాథమిక స్థాయి నుంచి, సెకండరీ స్థాయి నుంచి, కళాశాల స్థాయి నుంచి, విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడలపై మంచి తర్ఫీదును ఇచ్చినట్లయితే మంచి క్రీడాకారులు తయారవుతారు. ప్రాథమిక స్థాయిలో, సెకండరీ స్థాయిలో, కళాశాల స్థాయిలో ఆ పాఠశాలలకు, కళాశాలలకు పి.ఇ.టి.లు, పి.డి.లు ఉన్నారు. ఉదాహరణకు, సైన్సు ల్యాబ్ కోసం రూ.35 వేలు ఇస్తున్నారు. అదే విధంగా, క్రీడలకు కూడా ప్రత్యేకంగా రూ.25 వేలు లేదా రూ.50 వేలు గ్రాంటును ఇవ్వాలి. జిల్లాల్లో జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో జోనల్ గేములు, జిల్లా క్రీడలను నిర్వహించడానికి ఒక కమిటీ ఉంది. ఆ రెండింటికీ కూడా నిధులను కేటాయించినట్లయితే, మంచి క్రీడాకారులు తయారవుతారని తమరిద్వారా మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం క్రీడాకారులకు కొంత ఉత్సాహాన్ని కలిగించే విధంగా ఉంది. దురదృష్టవశాత్తూ, నేను టేబుల్ టెన్నిస్ అసోసియేషన్‌కు రాష్ట్ర ఉపాధ్యక్షుడిని. దురదృష్టవశాత్తూ అని నేను ఎందుకు అంటున్నానంటే, ఆ టేబుల్ టెన్నిస్ ఎవరూ పట్టించుకోని ఆట. అంతా క్రికెట్ ఆటే, ఎందుకంటే, అది డబ్బులు వచ్చే ఆట, ఇది డబ్బులు ఖర్చుపెట్టవలసిన ఆట. మా జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎంత కరప్ట్ అంటే మీరు టోర్నమెంట్‌ను ఎలా నిర్వహిస్తారో నేను చూస్తాను అని మా

టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీని బెదిరించిన సందర్భాలున్నాయి. గత 3 సంవత్సరాలుగా స్టేట్ ర్యాంకింగ్ టోర్నమెంట్లు మేము బయట డబ్బులను ప్రోగుచేసి నిర్వహించడం తప్ప ప్రభుత్వం ఒక్క రూపాయిని కూడా మంజూరు చేయడం లేదు. ఆడుకోవడానికి స్థలం ప్రొవైడ్ చేయమంటే, జిల్లా కలెక్టరు గారు సిఫారసు చేసినా కూడా ఇంతవరకూ ఉన్న ఆడిటోరియంలో స్థలాన్ని కూడా ప్రొవెడ్ చేయడం లేదు. కోచ్‌లను ఆ స్పోర్ట్స్ ఆఫీసర్ వేధిస్తున్నాడు. ఈ విషయం అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత కూడా ఇలాగే జరుగుతోంది. స్వయంకృషితో ఆడుకోవాలనుకుని అనుకునే వారిని కూడా నిరుత్సాహపరిచే కొంతమంది అధికారులు ఉన్నారు కాబట్టి మంత్రిగారు వారిపై కొరడా ఝుళిపించి మా అసోసియేషన్‌కు కొంత ఊపిరి పోయాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

ఉ. 10.50

శ్రీ బి.చంగల్‌రాయుడు: అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గం హెడ్‌క్వార్టర్స్‌లో సుమారు 175 మినీ ఆడిటోరియమ్‌లున్నాయి. అవి ఏ స్టేజ్‌లో ఎక్కడెక్కడ ఉన్నాయో మీద్వారా తెలుసుకోవాలను కుంటున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, ఈరోజు శ్రీనివాసులుగారు, శర్మగారు, చంగల్‌రాయుడుగారు కూడా చెప్పారు. స్పోర్ట్స్ అంటే సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే అని కాకుండా నిరంతరమూ, సంవత్సరమంతా స్పోర్ట్స్ జరిగే విధంగా మేము పాలసీలో పెడుతున్నాము. అంతేకాకుండా పాఠశాలల మధ్య, మండలాల మధ్య, జిల్లాల మధ్య, విశ్వవిద్యాలయాల మధ్య స్పోర్ట్స్ జరిగే విధంగా పాలసీలో పెట్టి నిధులుకూడా కేటాయిస్తాము. రాష్ట్రంలో నిరంతరం స్పోర్ట్స్ జరిగే విధంగా కార్యక్రమాలు అమలుచేస్తాము. ఇటీవల శర్మగారు నా దృష్టికి తీసుకువచ్చిన అంశం ప్రకారం ఒక డిఎస్‌పిని టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌నుంచి తప్పించాము. విశాఖపట్నం డి.ఎస్.పి మీద విచారణ జరిపి తప్పు జరిగినట్లు తేలితే తప్పనిసరిగా చర్యతీసుకుంటాము.

గౌరవ కిరణ్‌కుమార్ రెడ్డిగారు ఇంకొక నెల, రెండునెలల్లో దిగిపోతామంటే ఒక్కో నియోజకవర్గానికి రూ.2.40కోట్లతో ఒక స్టేడియం కట్టమని మొత్తం 294 నియోజకవర్గాలకు కట్టాలని ఒక జీ.ఓ విడుదలచేశారు. అయితే ఆ జీ.ఓ విడుదలైన వెంటనే మనకు రాష్ట్రపతి పాలన రావడం, ఎక్కడో కొన్నిచోట్ల శాసనసభ్యులు ఉత్సాహంగా ఉండి ఫౌండేషన్ వేసి సగం సగం ఆపేయడం జరిగింది. అయితే నేను వచ్చిన తరువాత గత సంవత్సరం రూ.34కోట్లు వస్తే, ఆ నిధులను కొత్తగా స్టేడియాల నిర్మాణానికి ఇవ్వకుండా సగం పూర్తయిన స్టేడియాలనే ముందుగా పూర్తిచేశాము. మిగిలినవాటి గురించికూడా ఇప్పుడే చెప్పాను.

ఈరోజు శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు చాలామంది వారి జిల్లాల్లో మంచి స్పోర్ట్స్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఆ కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం ఉండేదికాదు. వారు వాళ్ళనీ, వీళ్ళని అడిగి జాతీయ కబడ్డీ పోటీలు, జాతీయ వాలీబాల్ పోటీలుకానీ పెడుతున్నారు. అలాగే వచ్చే నెలలో విశాఖపట్నంలో బీచ్‌కబడ్డీ పోటీలు కూడా పెడుతున్నారు. మీ జిల్లాలోకానీ, మీ ప్రాంతంలోకానీ ఏదైనా ఒక మంచి ఈవెంట్‌ను ఆర్గనైజ్ చేయండి. జాతీయస్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఫలానాచోట ఏర్పాటు చేస్తున్నామని సహాయం చెయ్యమని మాకు తెలియజేస్తే మేము ఆర్థికసహాయం అందచేస్తాం. మొన్ననే రాజమండ్రిలో బుచ్చయ్యచౌదరిగారు వాలీబాల్ పెడితే దానికి డబ్బులు ఇచ్చాం. అదేవిధంగా రాయపాటి సాంబశివరావుగారు విజయవాడలో ఒక మంచి ఈవెంట్ పెడ్తే దానికి కూడా ఇచ్చాం. ఎవరి

స్థాయిల్లో వారు రాష్ట్రానికి పేరుతేవడానికి, క్రీడాకారుల్ని తయారుచేయడానికి ఎటువంటి సహకారం కావాలన్నా ఉన్నంతలో చేస్తాము.

అదేవిధంగా మనకు శ్యాండ్ నుంచి ఒక శాతం సెస్సు రావాలి. అయితే ఇంతవరకూ దానిమీద ఎవరూ దృష్టిపెట్టలేదు. నేను దృష్టిపెట్టిన తరువాత మొన్ననే కృష్ణా కలెక్టర్‌కు చెప్తే ఒక శాతం సెస్సు రూ.80 లక్షలను క్రీడాకారులకు యూనిఫామ్స్, పరికరాలు ఇవ్వడానికి, ఈవెంట్స్ ఏర్పాటుచేయడానికి అందచేయడం జరిగింది. మిగతా జిల్లాలలో కూడా మనకు శ్యాండ్‌మీద సెస్, స్థానిక సంస్థలనుంచి కొంత డబ్బు రావాలి. నేను చాలా లిబరల్‌గా వీలైనంతవరకూ ముఖ్యమంత్రిగారి నుంచి ఒక పైసా ఎక్కువగానే తెచ్చి దీనిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తాను. దానికి మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

డా. ఎ.ఎస్.రామకృష్ణ(ఉపాధ్యాయ నియోజక వర్గం – కృష్ణా, గుంటూరు): అధ్యక్షా, ఇటీవల గుంటూరుజిల్లాలో ఒక డ్రిల్‌మాస్టర్‌ను చూశాను. ఆయన సొంతంగా మూడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి క్రీడాకార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రంలో చాలామంది ఆ విధంగా ఉంటారని నేను అనుకుంటున్నాను. శ్రీనివాసులునాయుడు గారు చెప్పినట్లుగా ఒక ఫండ్‌ను మీరు ఏర్పాటుచేసినట్లయితే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల్లో క్రీడలకు ఏ మాత్రం ప్రాధాన్యతనివ్వడంలేదు. పేరుకు అవి కార్పొరేట్ పాఠశాలలేకానీ క్రీడలకు మాత్రం అవకాశంలేదు. పిల్లలు ఇవాళ ఒత్తిడికి లోనవడానికి ప్రధానమైన కారణం చదువుకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చి, క్రీడలకు ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడం. ఒకప్పుడు క్రీడలను ఎక్స్‌ట్రా కర్రికులర్ యాక్టివిటీస్ అనేవాళ్ళు. ఇవాళ ఎడ్యుకేషన్ కో కర్రికులర్ యాక్టివిటీస్ అంటున్నారు. తప్పనిసరిగా క్రీడలు, ఆటలు నిర్వహించే విధానాన్ని కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు తీసుకురావాలని భావిస్తున్నాను. అయితే కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు సరైన క్రీడాస్థలాలు లేవని అనేక సందర్భాల్లో విమర్శ ఉంది. గుంటూరులోకానీ, నర్సరావుపేటలోకానీ ఇలా అనేక సిటీల్లో పెద్ద పెద్ద స్టేడియాలున్నాయి. క్రీడామైదానాలు లేని పాఠశాలలు ఆ స్టేడియాలకు కొంత రుసుమును చెల్లించి ఉపయోగించుకునే పద్ధతిని కోడెల శివప్రసాదరావుగారు ప్రవేశపెట్టడం జరిగింది. అదే పద్ధతిని మిగతా ప్రాంతాల్లో కూడా వర్తింపచేయాలని కోరుతున్నాను.

మిస్టర చైర్మన్: ప్రస్తుతం కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఆటస్థలాలు కానీ, డ్రిల్లు మాస్టర్లు కానీలేరు. నిన్నకూడా ఉన్నత విద్యకు సంబంధించిన చర్చలో కూడా చెప్పారు.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి(నామినేటెడ్): జాతీయస్థాయి ఆటలపోటీల కోసం నెల్లూరుజిల్లాలోని మొగళ్ళపాలెంలో 150 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. వెంకయ్యనాయుడుగారు కూడా దానిమీద శ్రద్ధచూపుతున్నారు. 150 ఎకరాల భూ సేకరణ పూర్తికావస్తోంది. ప్రభుత్వం ఆరుకోట్ల రూపాయలు మంజూరుచేసింది. కేంద్రప్రభుత్వం దానికెంత నిధులిస్తుంది? మొత్తం కాంప్లెక్స్‌కు ఎంత బడ్జెట్ ఉందనే విషయాన్ని మంత్రిగారు తెలియచెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, ప్రైవేటు పాఠశాలల్లో స్పోర్ట్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అందుకే ప్రైవేటు పాఠశాలల్లో కూడా దీనిని ఒక కర్రికులమ్‌గా పెట్టాలని, ఒక గంటా, రెండుగంటలు ఒక పీరియడ్‌గా పెట్టాలని ఒక పాలసీని తీసుకువస్తున్నాం. జిల్లాలో ఒక ఫండ్ పెట్టి ఎవరైనా జిల్లాలో ఇటువంటి పోటీలు నిర్వహించేటప్పుడు ఆర్థిక సహాయం అందించడానికి ప్రయత్నం చేస్తాం.

చంద్రమోహన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా మొగళ్ళపాలెంలో భూసేకరణ మనమే చేస్తున్నాం. వెంకయ్యనాయుడుగారు కూడా అర్బన్ డెవలప్‌మెంట్ నుంచి కొంత నిధులు ఇప్పిస్తామన్నారు. ప్రస్తుతానికైతే మనమే ఆ కార్యక్రమాన్ని చేస్తున్నాం. కేంద్రం నుంచి కూడా తెప్పించుకుని మొగళ్ళపాలెంలో ఒక నాలుగైదు ఈవెంట్లు జరగడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

మిస్టర్ ఛైర్మన్: స్పోర్ట్స్ అథారిటీవాళ్ళు కవర్ చెయ్యాలి. ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా డ్రిల్లుమాస్టరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆటస్థలాలులేవు.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులన్నీ ఇప్పుడు స్పోర్ట్స్ అథారిటీలోలేదు. విద్యాశాఖ పరిధిలోనే ఉంది. అందుకే మేము సబ్ కమిటీ వేశాం. సబ్‌కమిటీలో సమావేశమై ఏ రకంగా చేయాలో ప్లాన్ చేస్తాం. ఇప్పుడే సభ్యులు చెప్పినట్లుగా చాలామంది డ్రిల్లుమాస్టర్లు ఉన్నారు. వాళ్ళంతా ఆదర్శంగా ఉండి చాలా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇటీవల పశ్చిమగోదావరిజిల్లా మారేడుమిల్లి వెళ్తే అక్కడున్న ఒకే పాఠశాల విద్యార్థులకు కొన్ని వందల జాతీయ పతకాలు వచ్చినట్లు తెలిసింది. అక్కడి డ్రిల్లుమాస్టరు సేవలు ఉపయోగించుకోవడానికని వెంటనే రాష్ట్రస్థాయి అధికారిగా ఆయనకు పదోన్నతినివ్వడం జరిగింది. కాబట్టి, ఎక్కడ ఎటువంటి అవసరాలున్నా తప్పనిసరిగా వాడుకుంటాం. ఒకటి రెండు సంవత్సరాలలోనే ఈ రాష్ట్రంలో స్పోర్ట్స్‌ను ఏ రకంగా అభివృద్ధిచేస్తామో మీరే చూస్తారని మనవి చేస్తున్నాను.

## తిరుపతిలో మౌలిక సదుపాయాలు

ప్రశ్న నెం. 8835 (59)
శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తిరుపతిని విద్యాసంబంధ ఆధ్యాత్మిక, పర్యాటక మహానగరంగా రూపొందించడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) అయితే, సమకూర్చవలసిన మౌలిక సదుపాయాల వివరాలేమిటి?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా. పి.నారాయణ)

అ) అవునండీ.

ఆ) సవివరమైన ప్రతిపాదనను రూపొందించడమవుతున్నది.
(మాస్టర్‌ప్లాన్ తయారుచేయడం జరుగుతోంది. ఎ.ఇ కాం కంపెనీవాళ్ళు చేస్తున్నారు. మాస్టర్‌ప్లాన్ వచ్చిన తరువాత అభివృద్ధి చేయడం జరుగుతుంది)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అధ్యక్షా, ఇప్పటికే తిరుపతి పుణ్యక్షేత్రంగా ఉంది. ప్రతిరోజూ అక్కడ యాభైవేల నుంచి లక్షమంది వరకు ఫ్లోటింగ్ పాప్యులేషన్ ఉంటోంది. రహదారులన్నీ ఇరుకుగా

తయారయ్యాయి. ఆర్.టి.సి బస్‌స్టాండు నుంచి లీలామహల్ సెంటర్ వరకు, అలిపిరికి వెళ్ళే రహదారి, ఎన్.టి.రామారావుగారి విగ్రహం వద్ద నుంచి వెళ్తున్న రహదారి, కర్నాలవీధి, గాంధీవీధి ఇలా ఏ వీధి చూసినా నడవడానికికూడా వీలులేని పరిస్థితి వచ్చింది. 150 అడుగుల బైపాస్ రహదారినుంచి ఫ్లై ఓవర్ వేస్తే తిరుపతికి వస్తున్న యాత్రికులందర్నీ నేరుగా ఫ్లై ఓవర్‌పైనుంచి తీసుకెళ్ళి అలిపిరి వద్ద దిగబెడితే, అక్కడినుంచి తిరుమలకొండకు వెళ్ళిపోతారు. అదేవిధంగా తిరుపతిలోని రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాంలు కూడా తక్కువగా ఉన్నాయి. తిరుపతికి సకాలంలో వెళ్ళిన రైళ్ళను ప్లాట్‌ఫాం కొరతవల్ల ఒకగంటసేపు ఔటర్‌లోనే ఉంచుతున్నారు. రైల్వే స్టేషన్ కూడా ఇబ్బందిగా ఉంది. ఇప్పుడు ఖాళీ జాగా కూడా అక్కడున్నందున ఇంకొక స్టేషన్ అభివృద్ధిచేసి ఒక ఎనిమిది వరుసల రహదారిని అలిపిరి దాకా వేస్తే సులువుగా ఉంటుంది. తిరుపతిలోనే విశ్వవిద్యాలయాన్ని, ఇతరత్రా సంస్థలను పెడతామంటున్నారు. కానీ అక్కడున్న ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది. మొదటి డిగ్రీకళాశాల పెట్టింది మదనపల్లెలోనే. అలాంటి మదనపల్లెలో ఒక్క విశ్వవిద్యాలయం కూడా పెట్టడంలేదు. అక్కడినుంచే ప్రపంచవేత్త అయిన జిడ్డు కృష్ణమూర్తి పుట్టారు.

ఉ.11.00

చిత్తూరు జిల్లాకు డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్ వచ్చి 100 సంవత్సరాలు పూర్తయింది. అయినా అక్కడ యూనివర్సిటీలు ఏర్పాటు చేయలేదు.. తిరుపతిలో ఇప్పటికే శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వెటరినరీ యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీ, సంస్కృతం యూనివర్సిటీ ఉన్నాయి. అక్కడ ఇంకా యూనివర్సిటీలు ఏర్పాటు చేయడానికి స్థలం లేకపోయినా కూడా ప్రభుత్వం అక్కడే యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తోంది. రెండోది చిత్తూరులో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టాలని అనుకొని సుమారు నాలుగేళ్లు అయింది. దానికి మంచి స్థలం అక్కడ లేదు. ఎక్కడో ఊరు బయట క్రికెట్ స్టేడియంని ఏర్పాటు చేస్తే, దానివల్ల వచ్చే లాభం లేదు. దానిని సంస్కృతం యూనివర్సిటీ వెనుక ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఆ క్రికెట్ స్టేడియంని క్రికెట్ బోర్డు వాళ్లే నిర్మిస్తామని అన్నారు. మొన్న వర్షాకాలంలో తిరుపతిలో డ్రైనేజీ లీకు వల్ల వీధులన్నీ పాడైపోయాయి. ఇవన్నీ చేయకుండా మేము అన్ని యూనివర్సిటీలు అక్కడే ఏర్పాటు చేస్తామంటే, తిరుపతి భరించే స్థితిలో కూడా లేదు. తిరుమల తిరుపతి దేవస్థానానికి ఏటా రూ.4 వేల కోట్ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వం దగ్గర నిధులు లేకపోతే, టిటిడి అధికారులకు ఆ ఫ్లై ఓవర్ నిర్మించమని చెబితే, ప్రజలకు ఏ ఇబ్బంది కలుగకుండా ఉంటుంది. ఇది మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వాళ్లు, టిటిడి అధికారులు కలిసి చేస్తే తప్పు జరుగదు. ఈ విషయాన్ని పరిశీలించవలిసిందిగా తమ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.రెడ్డపరెడ్డి(నామినేటెడ్): అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో ఇంటర్నేషనల్ రైల్వేస్టేషన్ చాలా కాలం క్రితమే మంజూరు అయింది. కొన్ని రాజకీయ కారణాల వల్ల, స్వార్థ ప్రయోజనాల వల్ల రైల్వేస్టేషన్ నిర్మాణం ఆగిపోయింది. I request the Minister to keep aside the political or vested interests of people and to push the proposal keeping in view the long term interests of the town. సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారు చెప్పినట్లు, చిత్తూరు జిల్లా పశ్చిమ భాగం మదన పల్లిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు. People are considering themselves as part of Karnataka, not Andhra Pradesh. Everybody is going to Bangalore. Madanapalli and Chittoor are totally left out parts. Since they are connected with infrastructure, వాటికి కొంచెం ప్రయారిటీ ఇస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా, తిరుచానూరు నుంచి అలిపిరి వరకు, అలాగే అలిపిరి నుంచి కరకంబాడి, రేణిగుంట వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలి. మాకు ఈ అదనపు భారం టిటిడి వల్ల పడుతుంది. సంవత్సరానికి రూ.100కోట్లు టిటిడి నుంచి పట్టణాభివద్ధికి కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.పి. నారాయణ: అధ్యక్షా, సభ్యులు చెప్పినట్లు తిరుపతి పట్టణంలో స్థలాభావం వలన ఐఐటి, ఐఐఎస్ఇఆర్‌లను ఏర్పేడు దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ రహదారులను వెడల్పు చేయడం మరియు ఫ్లై ఓవర్ నిర్మాణం విషయంలో మాస్టర్ ప్లాన్ తయారు చేసే వారికి సూచనలు ఇవ్వడం జరిగింది. సభ్యులు శ్రీ రెడ్డపరెడ్డి గారు రైల్వే ప్లాట్‌ఫార్మ్ గురించి అడిగారు, దానికి సంబంధించి ఒక ల్యాండ్ డిస్ప్యూట్ ఉంది. దానిని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము. అది కాగానే అక్కడ ప్లాట్‌ఫార్మ్ ఎక్స్‌టెండ్ చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా, చిత్తూరు జిల్లా మదనపల్లిలో యూనివర్సిటీ విషయమై సంబంధిత శాఖతో మాట్లాడడం జరిగింది. అలాగే, క్రికెట్ స్టేడియం విషయంలో చర్చించి, ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

భారతదేశంలో 100 స్మార్ట్ సిటీలను ఎంపిక చేశారు. మన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతిలను స్మార్ట్ సిటీలుగా ఎంపిక చేయడం జరిగింది. అయితే వాళ్లు ఫస్ట్ ఫేజ్‌లో 20 సిటీలను ఎంపిక చేశారు. అందులో మన రాష్ట్రంలో విశాఖపట్నం, కాకినాడ నగరాలను ఎంపిక చేయడం జరిగింది. సెకండ్ ఫేజ్ సెలక్షన్స్ స్టార్ట్ అయ్యాయి. ఆగస్టులో వాటిని డిక్లేర్ చేయడం జరుగుతుంది. సెకండ్ ఫేజ్‌లో తిరుపతిని ఎంపిక చేసే విధంగా దాని డిజైన్‌ను ఏ.ఈ.కామ్ వారు రూపొందిస్తున్నారు. సభ్యులు చెప్పినట్లు అన్ని యూనివర్సిటీలు తిరుపతిలో ఏర్పాటు చేయడం వల్ల, అక్కడ స్థలాభావం ఏర్పడుతుంది కాబట్టి, నాలుగు ప్రక్కల అభివృద్ధి చేసే విధంగా మాస్టర్‌ప్లాన్ తయారు చేయమని సూచనలు ఇచ్చాము. అదేవిధంగా అన్నింటిని విడతల వారీగా పూర్తి చేస్తామని తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

## మున్సిపాలిటీలలో ఎన్నికలు

ప్రశ్న నెం.9061(97)
సర్వశ్రీ కోలగట్ల వీరభద్రస్వామి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విజయనగరం, మచిలీపట్నం మున్సిపాలిటీలను మున్సిపల్ కార్పోరేషన్లుగా ప్రకటించడమయిందా?

ఆ) అయితే, ఈ ప్రకటన వల్ల ఆయా మున్సిపల్ ఛైర్మన్‌ల అధికారిక అధికారాలను కోల్పోయారా?

ఇ) ఇప్పటివరకు ఎన్నికలను నిర్వహించని మున్సిపాలిటీల సంఖ్య ఎంత? వాటికి ఎప్పటిలోగా ఎన్నికలు నిర్వహించడమవుతుంది?

గౌరవనీయులైన పురపాలక మరియు పట్టణాభివద్ధి, పట్టణ నీటి సరఫరా మరియు పట్టణ ప్రణాళికా శాఖ మంత్రి (డా.పి. నారాయణ) :

అ) జి.ఓ.ఎం.ఎస్.నెం. 266 మరియు 268 ద్వారా విజయనగరం, మచిలీపట్నం మున్సిపాలిటీలను కార్పొరేషన్లుగా చేయడం జరిగింది.

ఆ) అయితే, పరిపాలక ఇబ్బందుల వల్ల, స్థానిక సంస్థలు అప్రోచ్ కావడ ం వల్ల జి.ఓ.ఎం.ఎస్.నెం.35 మరియు 36 ద్వారా అక్కడ ఉన్న స్థానిక సంస్థల కాలపరిమితి పూర్తయిన తరువాత, వాటిని కార్పోరేషన్లుగా చేయడం కొరకు సవరణ చేయడం జరిగింది. కౌన్సిల్ కంటిన్యూ అవుతుంది కాబట్టి, ప్రస్తుతం ఉన్న ఛైర్మన్లు కొనసాగుతారు.

ఇ) సభ్యులు అడిగిన మూడవ ప్రశ్నకు సమాధానం, ఎన్నికలకు సంబంధించి డీలిమిటేషన్ వర్క్ ప్రారంభమయింది. కొన్ని కేసులు కోర్టులో పెండింగు ఉన్నందున, అవి పరిష్కారమయిన తరువాత ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుంది.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, మంత్రిగారు పరిపాలక కారణాల వల్ల కార్పోరేషన్లుగా చేయడాన్ని వెనక్కి తీసుకోవడం జరిగిందని సమాధానం చెప్పారు. మరి, కార్పొరేషన్‌గా ప్రకటించే ముందు పరిపాలక ఇబ్బందులు, కారణాలు ప్రభుత్వానికి తెలియలేదా? అని నేను అడుగుతున్నాను. వాస్తవానికి విజయనగరం మున్సిపాలిటీని కార్పోరేషన్‌గా చేసిన తరువాత, ఛైర్మన్‌గారు, కౌన్సిలర్లు అందరూ కూడా ఒక పండగ వాతావరణాన్ని మున్సిపల్ ఆఫీసులో తీసుకువచ్చి, స్వీట్లు పంచి, టపాసులు కాల్చారు. మున్సిపల్ మంత్రి గారికి విజయనగరం పట్నంతో అనుబంధం ఉందని, విజయనగరం మహా అభివృద్ధి చెందుతుందని, దేదీప్యమానంగా వెలిగిపోతుందని ప్రకటన చేశారు. మున్సిపల్ ఆఫీసు స్థానే కార్పోరేషన్ అని బోర్డు కూడా పెట్టడం జరిగింది. నేను కార్పోరేటర్ అయిపోయానని, మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు సంబర పడ్డారు. కానీ, కార్పొరేషన్ అయితే, మున్సిపాలిటీ రద్దయిపోతుంది కాబట్టి, తిరిగి ఎన్నికలకు వెళ్లవలసి వస్తుందనే భయంతో, ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి జీ.ఓ.ను రద్దు చేశారని ప్రజలందరూ భావిస్తున్నారు. ఇక్కడ గమనించవలసిన విషయమేమంటే, ఇప్పుడున్న పాలకులకు అభివృద్ధి కంటే పదవులే ముఖ్యమని అర్థమవుతుంది. వాస్తవానికి కేవలం ఎన్నికలను ఎదుర్కొన లేకే జీవోను రద్దు చేశారు. మచిలీపట్నం, విజయనగరంతో పాటు శ్రీకాకుళాన్ని కూడా కార్పొరేషన్‌గా ప్రకటించారు. మరి శ్రీకాకుళాన్ని కార్పొరేషన్‌గా ఉంచారు. అక్కడ ఎన్నికలు అవలేదు కాబట్టి, కార్పొరేషన్‌గా ఉంచారు. ఇక్కడ ఎన్నికలు జరిగిపోయాయి కాబట్టి, కార్పోరేషన్‌ను చేయలేదు. ఈ ప్రభుత్వానికి, పాలకులకు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కంటే పదవులే ముఖ్యమని ప్రజలు అనుకుంటున్నారు.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, జిల్లా హెడ్ క్వార్టర్లను మున్సిపల్ స్థాయి నుంచి కార్పోరేషన్ స్థాయికి పెంచడానికి దాదాపు సంవత్సరం క్రితమే కేబినెట్ మీటింగులో నిర్ణయం తీసుకోవడం జరిగింది. నాకు తెలిసి, ఫిబ్రవరి 16, 2015న 13 జిల్లా హెడ్ క్వార్టర్లను కార్పోరేషన్‌గా చేయడానికి కేబినెట్ మీటింగు ఏర్పాటు చేశారు.

ఉ. 11.10

అధ్యక్షా, ఆ రోజుకు మున్సిపాలిటీలు ఉన్నాయి. కానీ, దాని తరువాత వాటికి జీవోలు ఇవ్వడానికి దాదాపు 10 నెలలు పట్టింది. అందులో కొన్ని కర్నూలు, తిరుపతి మొదలైన ప్రాంతాలకు ఇవ్వడానికి చాలా రోజులు పట్టింది. దానివలన అవి కార్పోరేషన్ స్టేటస్‌కు వెళ్ళాయా, మున్సిపల్ స్టేటస్‌లో ఉన్నాయా?

అవి కార్పొరేషన్ స్టేటస్‌కు వెళ్ళిన తరువాత, వాటి ఫైనాన్షియల్ శాంక్షన్ స్టేటస్ లిమిట్స్ డిఫరెంటుగా ఉన్నాయి. గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 మున్సిపాలిటీలుగా ఏ విధంగా చేస్తారో, ఆ విధంగానే కార్పొరేషన్లకు కూడా ఫైనాన్షియల్ శాంక్షన్ స్టేటస్ మారింది. ఇప్పుడు వారు ఏ రకంగా చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. వాళ్ళు మున్సిపాలిటీలలోనే కొనసాగుతారా? లేక కార్పోరేషన్ స్థాయికి ఎదుగుతారా? ఎప్పుడో ఫిబ్రవరి, 2015లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పనులన్నీ ఎప్పటికి అవుతాయి? ఈ ఎలక్షన్లు ఎప్పుడు జరుగుతాయి. ఈ ఎలక్షన్లు జరగకపోతే, వాటిని ఏ రకంగా క్రమబద్ధీకరణ చేయబోతున్నారనేది కూడా గౌరవ మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం మున్సిపాలిటీలు కానీ, కార్పోరేషన్లు కానీ, వాటి యొక్క లోకల్ బాడీస్, వాటి యొక్క కాలపరిమితి అయ్యేదాకా అవి అలాగే కొనసాగాలి. అయితే, ఏదైనా నిర్ణయం కౌన్సిల్‌లో తీసుకోవచ్చు. అయితే, విజయనగరం పురపాలక సంఘం వారు 31-07-2015న సి.ఆర్.నెం.573 ద్వారా వాళ్ళు కార్పోరేషన్‌ని చేయమని ఆమోదం పంపించారు. అయితే, ఇది చెప్పిన తరువాత, 09-12-2015న జీవో నెంబర్లు 268, 266 ద్వారా యాక్చ్యువల్‌గా విజయనగరాన్ని, మచిలీపట్టణాన్ని కూడా కార్పొరేషన్ చేయడం జరిగింది. అయితే, వెంటనే మళ్ళీ అక్కడి ప్రజాప్రతినిధులు వచ్చి రిక్వెస్టు చేసి, తెలియపరచారు. అలాగే, ఏదైతే ముందు జీవోని ప్రకటించామో, ఆ జీవోని గెజిట్‌లో నోటిఫై చేయలేదు. ఇక్కడ అందరూ గమనించవలసినది ఏమిటంటే, జీవోను రూపొందించాము. దానిని గెజిట్‌లో నోటిఫై చేసే లోపలే అక్కడి ప్రజాప్రతినిధులు వచ్చి రిక్వెస్టు చేశారు. వెంటనే దానిని గెజిట్‌లో నోటిఫై చేయకుండా ఆపడం జరిగింది. అందువల్ల ప్రస్తుతం అది మున్సిపాలిటీగానే కొనసాగుతోంది. అయితే, తరువాత ఇచ్చిన జీవోలు 35, 36ల ద్వారా చాలా స్పష్టంగా లోకల్ బాడీల పీరియడ్ అయిన తరువాత నుంచి అవి కార్పోరేషన్లుగా కొనసాగుతాయి.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు 7వ నెల, 2015వ సంవత్సరమని కౌన్సిల్‌కు ఒక తీర్మానం చేసి పంపించడం జరిగిందని ఆయన చెప్పడం జరిగింది. మున్సిపాలిటీలను కార్పొరేషన్లుగా చేయమని తీర్మానం వచ్చిన తరువాత, అవి కార్పొరేషన్లుగా ప్రకటించామని కూడా చెప్పారు. ఆ సభ్యుల యొక్క ఓరల్ రిక్వెస్టుతో ఈ కౌన్సిల్ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవడం ఎంతవరకు సబబు? కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించింది. కానీ, తమ దగ్గరకు కేవలం కొంతమంది సభ్యులు మాత్రమే వచ్చి రిక్వెస్టు చేశారు. మొత్తం కౌన్సిల్ సభ్యులు రాలేదన్న విషయాన్ని గౌరవ మంత్రిగారు గమనించవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు మేము చెప్పినట్లుగా ఈ ప్రభుత్వం ఎన్నికలను ఎదుర్కోవడానికి సరైన ఆలోచన లేనందున కార్పొరేషన్‌ని మళ్ళీ వెనక్కి తీసుకువచ్చి, వాటి అభివృద్ధిని కుంటుపరుస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వ అభివృద్ధి కూడా కుంటుపడుతుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు గమనించవలసిన విషయం ఏమిటంటే, జీవో నెం.266, 268 ఏదైతే ఇచ్చామో దానిని గెజిట్‌లో పబ్లిష్ చేయలేదు. ఏదైనా గెజిట్‌లో పబ్లిష్ చేస్తే తప్ప, దానియొక్క ఇంప్లిమెంటేషన్ రాదు.

శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి: (మైకు లేదు) గెజిట్‌లో పబ్లిష్ చేసినా, చేయకపోయినా సభ్యుల అభిప్రాయం తెలియజేసి, మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చారా? దానిని వెనక్కి తీసుకోవడానికి గల కారణం ఏమిటి? అలాగే, కౌన్సిల్‌లో అందరూ ఆమోదించిన దానిని ఎలా చేశారు? ఈ విషయాలు మీకు తెలియవా?

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, ఇది ప్రజా వ్యవస్థ. మనకున్న 74వ రాజ్యాంగ చట్టం ప్రకారం, ఆర్టికల్ 243U ప్రకారం వారికి 5 సంవత్సరాలు అధికారంలో కొనసాగే హక్కు ఉంది.

(సభ్యులు శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి నుంచి అంతరాయం)

MR. CHAIRMAN: Don't interfere. మంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు ఆయన చెప్పేది విన్న తరువాత అప్పుడు మాట్లాడండి. ఇది ఒన్ టు ఒన్ ప్రైవేట్ డిస్కషన్ మాదిరిగా ఉంది.

శ్రీ పి.నారాయణ: నేను చెప్పేది వినండి. యాక్చ్యువల్‌గా ప్రజాప్రతినిధులు రిక్వెస్టు చేశారు కావున దానిని గెజిట్‌లో పబ్లిష్ చేయలేదు. పబ్లిష్ చేసి ఉంటే, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఖచ్చితంగా రద్దు అయి ఉండేది, కానీ రద్దు కాలేదు.

శ్రీ రాము సూర్యారావు(ఉపాధ్యాయ నియోజకవర్గం– తూర్పు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, కీర్తిశేషులు శ్రీ ఎన్.టి.రామారావు గారు కార్పోరేషన్లకు, మున్సిపాలిటీలకు ప్రత్యక్ష ఎన్నికలని ఆయన ప్రవేశపెట్టడం జరిగింది. నిన్ననే ఆయనని మనం సభలో తలచుకోవడం జరిగింది. ఆయన ఆశయాల ప్రకారం ఈ పురపాలక సంఘాలకు, కార్పొరేషన్లకు కూడా ప్రత్యక్ష ఎన్నికలు పెడితే మంచిదని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, తిరుపతి పురపాలక సంఘ ఎన్నికలను ఎప్పటిలోగా నిర్వహిస్తారో తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణ : అధ్యక్షా, మనకు రాష్ట్రంలో రాజాం, నెల్లిమర్ల, కందుకూరు, రాజంపేట, శ్రీకాకుళం, విశాఖపట్టణం, కాకినాడ, గుంటూరు, ఒంగోలు, తిరుపతి, కర్నూలు మొదలైన 13 ప్రాంతాలలో ఎన్నికలు జరగవలసి ఉంది. అయితే, వీటిల్లో నెల్లిమర్ల, ఒంగోలు, రాజం పేటలో కోర్టు స్టే ఆర్డర్ ఉంది. ఆ తరువాత, కందుకూరు, జివిఎంసిలో కోర్టు కేసులు పెండింగులో ఉన్నాయి. అయితే, ఎలక్షన్ కమీషన్ వారు జివిఎంసిలోను, కర్నూలు, తిరుపతి, గుంటూరు, కాకినాడ, ఒంగోలులోను ఈ యొక్క డీ లిమిటేషన్లకు సంబంధించిన రూల్సును తయారుచేయమన్నారు. అది కూడా 16–05–2016వ తేదీ లోపల పూర్తి చేయమన్నారు. ప్రస్తుతం ఆ ప్రాసెస్ ఇప్పుడు జరుగుతోంది. అదేవిధంగా, ఎస్సీ, ఎస్టీ, బి.సి. మహిళలను గుర్తించి reservation of wards ను ఫైనలైజ్ చేయడం జరుగుతుంది. అది జరిగిన వెంటనే ఎలక్షన్లను నిర్వహిస్తాము.

## వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు

ప్రశ్న నెం. 9202 (77)
శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) వెలుగోడు బ్యాలెన్సింగు రిజర్వాయరు నీటి మట్టాన్ని గరిష్ఠ స్థాయి వరకు నిర్వహించేందుకు ఏవేని చర్యలను చేపట్టారా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన జలవనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు)

(అ) అవునండీ.

(ఆ)(i) లీకేజీలను అరికట్టడానికి ప్రధాన రెగ్యులేటర్ బ్యాలెన్సు పనులను చేపట్టడమయింది. పనులు పురోగతిలో ఉన్నాయి.

(ii) ఎఫ్ఆర్ఎల్ వరకు రిజర్వాయరు నిండిపోయినపుడు గేట్లను నిర్వహించడానికి 1 ఆర్ & 1 ఎల్ తూములకు మరమ్మతులు, దిద్దుబాట్లను పూర్తి చేయడమయింది. టిబిఎల్ వరకు మట్టి గట్టు పునరుద్ధరణ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి(స్థానిక సంస్థలు – కర్నూలు): అధ్యక్షా, వెలుగోడు రిజర్వాయరు ప్రాజెక్టు యొక్క గరిష్ఠ స్థాయి సామర్థ్యం దాదాపు 16.9 టిఎంసిల వరకు ఉంది. ఆ రోజున అధికారుల నిర్లక్ష్యమైతేనేమి, రాజకీయ నాయకుల జోక్యమైతేనేమి, అది ఈ రోజున నాణ్యతా లోపం వల్ల కేవలం 13.4 టిఎంసిలు మాత్రమే నింపగలుగుతున్నాము. అయితే ఇంకా 3.5 టిఎంసిల నీటిని నింపవలసిన అవసరం ఉంది. మనం కొద్ది సొమ్ముతో అంటే, దాదాపు పాత అంచనాల ప్రకారం రూ.15కోట్లు, క్రొత్త అంచనాల ప్రకారం రూ.21 కోట్లతో ఈ 3.5 టిఎంసిల నీటిని నింపవచ్చు.

అలాగే, ఈ రోజున కర్నూలు జిల్లాలో దాదాపు 1,14,000 ఎకరాల భూమి సాగు అవుతోంది. అలాగే, కడప జిల్లాలో కూడా ఈ వెలిగొండ రిజర్వాయరు ద్వారా 1,67,000 ఎకరాలు సాగు అవుతోంది. అదేవిధంగా, కర్నూలు జిల్లాలో దాదాపు 9 మండలాలు లబ్ధి పొందుతున్నాయి. అలాగే, శ్రీశైలం, నంద్యాల, ఆళ్ళగడ్డ మొదలైన 9 నియోజక వర్గాలలోని ప్రజలు కూడా ఈ నీటి ద్వారా లబ్ధిపొందుతున్నారు. ఈ రోజున దాదాపు 8.50 లక్షల మంది త్రాగునీటి అవసరాలకు ఈ నీరు ఉపయోగపడుతోంది. అలాగే, నంద్యాల, ఆళ్ళగడ్డ, ఆత్మకూరు, వెలిగోడు మొదలైన తాలూకాలకు కూడా ఈ రిజర్వాయర్ నీరే ఉపయోగపడుతోంది.

అదేవిధంగా, సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి కూడా ఇదే నీటిని పంపింగ్ చేయడం కోసం ఉపయోగిస్తున్నారు. అలాగే, సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఇప్పటికే చాలా ఆలస్యమయ్యాయి. ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం మా జిల్లాకు వచ్చినప్పుడు ఆ రోజున తంగెడంచలో ఒక ప్రామిస్ చేయడం జరిగింది. గత సంవత్సరం జూన్‌కే నీళ్ళు అందిస్తామని చెప్పడం జరిగింది. అప్పుడు మంత్రివర్యులు కూడా నీళ్లు ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది. అయితే, ఈ రోజు అక్కడి పనులు నత్తనడకన నడుస్తున్నాయి. కొంత కాంట్రాక్టర్లకు కూడా సొమ్ములు చెల్లించవలసి ఉంది. దాదాపు రూ.3 కోట్ల రూపాయల బిల్లులు పెండింగులో ఉన్నాయని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా, ఈ రోజున వెలుగోడు రిజర్వాయరు మట్టికట్ట పనుల ద్వారా నీటిని పూర్తిస్థాయిలో నిలువరించుటకు దాదాపు 16.9 టిఎంసిల నీరును నిల్వ ఉంచాలంటే, ఆ మట్టికట్ట పనులు జీరో నుండి 11.6 కిలోమీటర్లు ఎత్తు పెంచవలసిన అవసరం ఉంది. అదేవిధంగా, పారాపెట్ వాల్‌ను ఒకటవ కిలోమీటరు నుండి 11.6 కిలోమీటర్ల వరకు ఈ పారాపెట్ వాల్‌ను కట్టవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా, స్పిల్‌వేకు ఇరువైపులా రక్షణ గోడను కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఆ స్పిల్‌వే మరమ్మత్తు పనుల కోసం కూడా మనం ఖర్చుపెట్టవలసిన అవసరం ఉంది. అలాగే, రిజర్వాయర్ విద్యుదీకరణ చేయవలసిన అవసరం ఉంది. ఈ ఖర్చులన్నింటికి పాత ప్రతిపాదనల ప్రకారమైతే రూ.15కోట్లు, ఈ రోజున క్రొత్త ప్రతిపాదనల ప్రకారం రూ.21 కోట్లు అవసరమవుతాయి. దాదాపు రూ. 400 కోట్లు ఖర్చుపెడితే తప్ప ఈ 3.5 టిఎంసిల నీటిని మనం పూర్తిగా తీసుకోలేము. ఈ విధంగా చేసినట్లయితే, దాదాపు 35 లక్షల ఎకరాలకు నీరు అందించడానికి అవకాశం ఉంది.

దీనిని తప్పకుండా మంత్రివర్యులు ఈ సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కోసం మరియు ఎలక్ట్రిఫికేషన్ కోసం కూడా దాదాపు రూ.10కోట్లు డిపాజిట్లు కట్టవలసిన అవసరం ఉంది. అంతేగాకుండా, దాదాపు రూ.15కోట్లు స్టేజ్-1, స్టేజ్-2 పంపు హౌసుల కోసం కేటాయించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా, రూ.25కోట్లు సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కు, లేదా రూ.21కోట్లు కేటాయించినా ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా బ్రహ్మాండంగా దాదాపు 60,000 ఎకరాలకు ఈ రిజర్వాయర్ల ద్వారా నీటిని అందించగలుగుతాము.

ఉ.11.20

మంత్రి గారికి బ్రహ్మాండంగా పనిచేయాలన్న ఆలోచన ఉన్నది. ఎప్పుడు పిలిచినా పలికే వ్యక్తి మా మంత్రివర్యులు. ఇప్పటివరకు సాగునీరు గానీ, త్రాగునీరు గానీ ఏది అడిగినా కూడా కాదనకుండా మా జిల్లాను బ్రహ్మాండంగా ఆదుకున్నాడు. ఇటువంటి మంత్రి గారు మన రాష్ట్రానికి అవసరం. కాబట్టి, దీనికి కూడా తప్పకుండా నిధులు మంజూరు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, తెలుగు గంగ ప్రాజెక్టు అనేది మహానుభావుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి మదిలో నుండి వచ్చినది. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరులో బ్రహ్మాండంగా పూర్తి స్థాయిలో మనం నీళ్లు నిలబెట్టుకోవాల్సిన అవసరముంది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్, మే, జూన్ మాసాల్లోగా కృష్ణా నదికి వరదలొచ్చేలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చాము. తప్పకుండా పూర్తి స్థాయిలో వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరులో నీళ్లు నిలబెట్టడానికి ఎంత డబ్బు అవసరమైనా ఖర్చు చేయడానికి అధికారులకు ఆదేశాలిచ్చాము. ఎందుకంటే, గత సంవత్సరం రూ.204 కోట్లు బడ్జెట్ పెడితే, ఈ సంవత్సరం రూ.500 కోట్లు తెలుగు గంగకు ఖర్చుపెట్టాము. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు గానీ, సిద్ధాపురం లిఫ్ట్ పనులు కూడా నేను స్వయంగా చూశాను. ఆ తెలుగు గంగ కెనాల్ సమస్యలను గౌరవ సభ్యులు గతంలో కూడా తెలియజేశారు. తప్పకుండా ఆ లైనింగ్ పనులు గానీ, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు దగ్గర ఏమేం పనులు పెండింగులో ఉన్నాయో చూస్తాను.

ఎందుకంటే, కర్నూలు జిల్లాలో 1,75,000 ఎకరాల సాగు పూర్తికావొస్తోంది. కడప జిల్లాలో కూడా 1,67,000 ఎకరాల సాగు పూర్తికావస్తోంది. సిద్ధాపురం లిఫ్ట్ చాలా మంచి లిఫ్టు. ఆ చెరువులో మనం

రెండు, మూడుసార్లు నీళ్లు నింపుకోగలిగితే 21,000 ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుంది. భారీ వర్షాలు పడుతున్న సమయంలో బురదలో సైతం నేను చెరువంతా తిరిగొచ్చాను. డెఫినెట్‌గా ఈ రెండు నెలల్లో పెండింగు పనులు పూర్తి చేసి, సిద్ధాపురం లిఫ్ట్ నుండి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా నీళ్లు వదిలే కార్యక్రమాన్ని మీ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తాము. తప్పకుండా ఆ కార్యక్రమాన్ని చేస్తాము.

అలాగే, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు క్రింద గౌరవ సభ్యులు చెప్పిన రిపేర్లన్నీ కూడా రూ.21 కోట్లు గానివ్వండి, రూ.41 కోట్లు గానివ్వండి, పూర్తి స్థాయిలో అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు జరగడానికి ముఖ్యమంత్రి గారు అన్ని జాగ్రత్తలు తీసుకోమని మా శాఖను ఆదేశించారు. డెఫినెట్‌గా గౌరవ సభ్యులు చెప్పిన వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు సంబంధించిన రిపేర్లు గానీ, కట్టపనులు గానీ, స్పిల్‌వే పనులు గానీ పూర్తి స్థాయిలో చేసి, ఇంతవరకు 13.5 టిఎంసిలు మాత్రమే నీళ్లు నిలబెట్టారు. ఈ పనులన్నీ మనం పూర్తి చేసుకున్నట్లయితే వరద వచ్చినప్పుడు డెఫినెట్‌గా మరో 3 టిఎంసిలు అదనంగా నీళ్లు నిలబెట్టుకునే అవకాశముంది. నేను మళ్లీ ఒకసారి ఏప్రిల్ నెలలో వెళుతున్నాను అధ్యక్షా. సిద్ధాపురం లిఫ్ట్ గానీ, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు సంబంధించి గానీ పూర్తి స్థాయిలో పనులన్నీ పూర్తి చేయడానికి ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుని పూర్తి చేస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారిని నేను కోరేదేమంటే ముఖ్యమంత్రి గారిని మా కాన్‌స్టిట్యూయెన్సీకి పిలవండి. పిలిస్తే, కేవలం సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కోసమే పిలుస్తారు తప్ప, లేకపోతే పిలవరు. అది మీ బాధ్యత. తప్పకుండా పిలవండి. అదే విధంగా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరులో కూడా 1ఆర్ & 1ఎల్ తూముల మరమ్మత్తులు ఉన్నాయి. దాన్ని తక్కువ ఖర్చుతో పూర్తి చేసుకోవచ్చు. లేకపోతే అనవసరంగా మనం 3.5 టిఎంసీల నీటిని ఆపాల్సి వస్తుంది. ఎందుకంటే, 1ఎల్ తక్కువ ఖర్చుతో అంటే రూ.5 కోట్లతో పూర్తవుతుంది. 1ఆర్ తూముల మరమ్మత్తులు చేస్తే కూడా మనం ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని మళ్లించగలిగితే బాగుంటుంది. అది కూడా మనకు మేలవుతుంది. 3.5 టిఎంసిలు అనవసరంగా క్రిందికిపోతున్నాయి. వెలుగోడు మండలంలో 3.5 టిఎంసిలు క్రిందికి నీళ్లు వదలనివ్వరు. క్రింద బండి ఆత్మకూరు, మహానంది, ఆళ్లగడ్డకు నీళ్లు వదలకపోతే అక్కడి రైతులు ఇబ్బందిపడే పరిస్థితి ఉంది. మా దగ్గర ఒకే నియోజకవర్గంలో రెండు ప్రాంతాల రైతుల మధ్య తగాదా వస్తోంది. కాబట్టి, దీనితోపాటుగా మీరు 1ఆర్, 1ఎల్ తూముల మరమ్మత్తులు కూడా సత్వరం పూర్తి చేయాల్సిన అవసరముంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః తప్పకుండా అధ్యక్షా. గౌరవ సభ్యులు చెప్పినవిధంగా కర్నూలు జిల్లాలో దగ్గరదగ్గరగా 9 మండలాలు లబ్ది పొందుతున్నాయి. అవి వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది, నంద్యాల, సిరివెళ్ల, గోసపాడు, రుద్రవరం, ఆళ్లగడ్డ, చాగలమర్రి. అదేవిధంగా త్రాగునీటి అవసరాలతోబాటు, దగ్గర దగ్గరగా 8.5 లక్షల ఎకరాల ఆయకట్టుని కాపాడుకుంటూ నంద్యాల టౌన్‌కి, ఆళ్లగడ్డ టౌన్‌కి, ఆత్మకూరుకి, వెలుగోడుకి, కాలువ వెంట గ్రామాలన్నింటికీ కూడా మంచినీరు అందివ్వడానికి ఈ రిజర్వాయరు బ్రహ్మాండంగా ఉపయోగపడుతోంది. గౌరవ సభ్యులు చెప్పిన చక్కని సూచనలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, మా డిపార్టుమెంటు అధికారులు బాధ్యత తీసుకుని పనులు పూర్తి చేస్తారు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా..

MR.CHAIRMAN: You can summon the Minister to your Chamber and discuss. You have a right to do that. Ok.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరకు సంబంధించి మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. వెలుగోడు దాటిన తరువాత 0 to 18 k.m. చాలా దారుణంగా ఉంది. లైనింగ్ వంటివి సరిగ్గా లేనందువల్ల 5000 క్యూసెక్కుల కెపాసిటీ ఉన్నా కూడా 2000, 2500 కు మించి వాటర్ పోవడం లేదు. ఆ 18 కి.మీ.లైనింగ్ తయారు చేస్తే తప్పితే క్రిందకి అంటే కర్నూలు జిల్లాను దాటి కడప జిల్లాలో బ్రహ్మరాయసాగర్‌కు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. తెలుగు గంగ ప్రాజెక్టు ఆల్‌మోస్ట్ పూర్తయినా కూడా ఈ 18 కి.మీ. మేర ఉన్న ల్యాప్సెస్ వల్ల ఇప్పటివరకు నీళ్లు తీసుకోలేకపోతున్నాము. 0 TO 18 kms. from Velugodu విషయంలో ఏమన్నా చర్యలు తీసుకోబోతున్నారా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, నేనే స్వయంగా బద్వేలు బ్రహ్మంగారి మఠం పాయింట్ దగ్గర నుండి ఆ 18 కి.మీ. కాలువ మీద తిరిగి ఏవైతే రాళ్లన్నీ వేసి కాలువ ప్రవాహాన్ని మూసివేశాయో అవన్నీ కూడా తీయించాను. మొత్తం లైనింగ్ చేయడానికి ఎన్ని కోట్లు ఖర్చు అవుతుందన్నది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తక్కువ ఖర్చుతో ఏదైతే 5000 క్యూసెక్కులు మనం తీసుకువెళ్లడానికి low hanging fruit క్రింద ఎంత వీలైతే అంత పనిని రెండు, మూడు నెలల్లో పూర్తి చేయించి పూర్తి స్థాయిలో బ్రహ్మరాయసాగర్‌కి నీళ్లు వదలిపెట్టడానికి అన్ని జాగ్రత్తలు కూడా తీసుకుంటాము. తప్పకుండా గౌరవ సభ్యులు అడిగినవి కూడా పరిగణనలోకి తీసుకుంటాము.

## పంచాయతీల్లో ఖర్చు చేయని నిధులు

ప్రశ్న నెం.9209 (94)
శ్రీ బి. చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వివిధ కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద విడుదలైన నిధులను పూర్తిగా ఖర్చు చేయలేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు (శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు)

అ) లేదండీ. వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత పథకాల క్రింద విడులైన మొత్తాలన్నింటిని పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ నియంత్రణలో ఉన్న సంబంధిత శాఖాధిపతి కార్యాలయాల ద్వారా ఉపయోగించడమయింది. ప్రతీ పథకానికి సంబంధించిన వివరాలను ఇందువెంట జతపరచడమయింది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## L.C.Q. No-9209 (S) - కు అనుబంధం

(రూ. కోట్లలో)

| వ. సంఖ్య | కేంద్ర ప్రాయోజిత పథకం పేరు | నిధుల విడుదల రూ. | | | ఖర్చు రూ. | ఖర్చు చేయబడని రూ. |
|---|---|---|---|---|---|---|
| | | కేంద్ర వాటా | రాష్ట్ర వాటా | మొత్తము | | |
| **2014 – 15** | | | | | | |
| 1. | ఆర్.జి.పి.ఎస్.ఎ. | 24.19 | 8.06 | 32.25 | 32.25 | -- |
| 2. | బి.ఆర్.జి.ఎఫ్. | 43.80 | -- | 43.80 | 26.06 | 17.74 (ఇటీవల విడుదల చేయబడినది) |
| 3. | పి.ఎం.జి.ఎస్.వై. | 252 (32.26 + 219.74 ఓపెనింగ్ బాలన్స్) | 0.00 | 252 | 252.00 | -- |
| 4. | ఎన్.ఆర్.డి.డబ్లు.పి. | 377.78 | 280.00 | 657.78 | 572.78 | 85.00 (అవుట్ స్టాండింగ్ బాలన్స్) |
| 5. | ఎస్.బి.ఎం. | 116.09 | 45.04 | 161.43 | 161.43 | -- |
| 6. | ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. | 2891.84 | 202.53 | 3094.37 | 3111.00 | -- (16.63 కోట్లు ఓపెనింగ్ బాలన్స్) |
| **2015 – 16** | | | | | | |
| 1. | ఆర్.జి.పి.ఎస్.ఎ. | 10.00 | -- | 10.00 | 10.00 | -- |
| 2. | పి.ఎం.జి.ఎస్.వై. | 312.86 | 259.83 | 572.69 | 252.00 | 59.510 |
| 3. | ఎన్ఆర్ డి డబ్లు పి | 155.68 | 104.21 | 259.89 | 259.89 | -- |
| 4. | ఎస్.బి.ఎం. | 168.34 | 196.81 | 365.15 | 351.74 | 13.41 |
| 5. | ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. | 2856.84 | 317.43 | 3174.27 | 3779.67 | -- (605.4 కోట్లు ఓపెనింగ్ బాలన్స్) |

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్షా, బిఆర్జిఎఫ్ నిధులు కొన్ని అంగన్‌వాడీ స్కూల్స్‌కు, అడిషనల్ క్లాస్‌రూములకు పెట్టిన దానివల్ల అక్కడక్కడా సైట్ లేని దాని వల్ల ఆ మొత్తం ఖర్చు కాలేదు. ఆ గ్రామ పంచాయతీలను ఆల్టర్నేట్ వర్క్స్ ప్రపోజ్ చేసుకోమని చెప్పి ప్రభుత్వం నుండి ఆదేశాలు పోతే అక్కడ గ్రామ పంచాయతీలు ఖర్చుపెట్టేందుకు వీలుంటుంది. రెండవదేమంటే, 11వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వందే అయినా కూడా మీరేదో మొత్తం గ్రామ పంచాయతీలకు రిలీజ్ చేశామని అంటున్నారు.

కానీ, గ్రామ పంచాయతీలకు రాలేదు. ఎనర్జీ చార్జెస్ కట్టామంటున్నారు గానీ, ఇంత వరకు డీటెయిల్స్ రాలేదు. ఏఏ పంచాయతీలకు ఎంత కట్టారనేది రాలేదు. అవి కూడా గ్రామ పంచాయతీలకు ఏదో ఒక రూపంలో మెసేజ్ పంపగలిగితే సరిపోతుంది.

13th Finanance Commission గానీ, 14th Finance Commission గానీ 25 పర్సంట్ ఎనర్జీ ఛార్జెస్ కోసం కేటాయించారు. గ్రామ పంచాయతీలు మీ మాట తప్పకుండా డబ్బులు కట్టేశారు. 11th Finance Commission కూడా డైరెక్టుగా స్టేట్ గవర్నమెంట్ నుండే కట్టకుండా, 13th and 14th Finance Commissionలో పెట్టినట్లుగా పెట్టి certain percentage ఎనర్జీ బిల్లుకు పెట్టి మిగతాదానికి టైఅప్ పెట్టుకునే దానికి అవకాశం కల్పించవలసిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయన్నపాత్రుడు: అధ్యక్షా, బిఆర్‌జిఎఫ్ క్రింద విడుదల చేసిన మొత్తాన్ని పంచాయతీ ఏరియాలో స్థలాలు లేక ఆ గ్రాంట్లు ఖర్చుపెట్టలేదని చెప్పడం జరిగింది. దానికి ప్రభుత్వం పర్మిషన్లు ఇస్తే బాగుంటుందని వారు సూచించడం జరిగింది. ఆల్‌రెడీ శాంక్షన్ అయ్యింది కాబట్టి, సైట్ ప్రాబ్లం ఉండటం వల్ల ఖర్చుకాలేదు కాబట్టి ఆల్టర్నేట్ సైట్ తీసుకోవడానికి మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు.

శ్రీ బి.చంగల్‌రాయుడు: ఆల్టర్నేట్ వర్క్ సార్. వేరే వర్క్ ఏదన్నా పెట్టి ఉన్నారా?

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: సైట్ కూడా ఉంటే, ఆల్టర్నేట్ వర్క్ పెట్టుకోవడానికి బాగుంటుంది.

శ్రీ బి.చంగల్‌రాయుడు: రోడ్ల నిర్మాణానికి గానీ, డ్రింకింగ్ వాటర్‌కు గానీ పెడితే బాగుంటుంది.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: తప్పకుండానండీ. మాకేమీ అభ్యంతరం లేదు. తప్పనిసరిగా ఆ రకంగా పర్మిషన్లు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎటువంటి అబ్జెక్షన్లు లేవని తెలియజేస్తున్నాను. 11 వ ఆర్థిక సంఘం నిధుల విషయంలో వారు సూచనలు చేయడం జరిగింది. ఇవాళ పంచాయతీల్లో కరెంటు బిల్లులు కట్టడానికి ఒక ప్రొవిజన్ ఉంది. చాలా పంచాయతీల్లో కరెంటు బిల్లులు కట్టకుండా ఇబ్బందిపడుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాము. 13వ ఆర్థిక సంఘం నుండి గానీ, 14 వ ఆర్థిక సంఘం నుండి గానీ మనం డబ్బులు రిలీజ్ చేసినప్పుడు కొంత శాతం కరెంటు బిల్లులు కట్టాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందువల్ల, ఈ 11వ ఆర్థిక సంఘం నుండి కాకుండా 13 వ ఆర్థిక సంఘం నుండి రూ.2,175 కోట్లు ఈ కరెంటు బిల్లుల చెల్లింపుల కోసం ఇచ్చాము. అందుచేత, ఎక్కడెక్కడ ఇచ్చాము, ఏఏ పంచాయతీలకు ఇచ్చామన్న వివరాలను కూడా గౌరవ సభ్యులకు పంపించడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ అంగర రామ్మోహన్: సార్, సార్..పంచాయతీరాజ్ గురించి సార్..

MR.CHAIRMAN: Your name is not there.

శ్రీ అంగర రామ్మోహన్(స్థానిక సంస్థలు – పశ్చిమ గోదావరి): చిన్న క్వశ్చన్ సార్. అడగనివ్వండి.

ఉ. 11.30

అధ్యక్షా, 13 వ ఆర్థిక సంఘం నిధులు ఈ నెలాఖరులోపు ఖర్చు చేయకపోతే మురిగిపోతాయని, వెనక్కి వెళ్లిపోతాయని అంటున్నారు. ఇది వాస్తవమేనా? ఇటీవల ఎన్ఆర్ఇజిఎస్‌లో పనులన్నీ కూడా ఒకేసారి ప్రారంభించడం వల్ల పనులు పూర్తవ్వలేదు. నెలాఖరు కల్లా పనులు క్లోజ్ చేయకపోతే బిల్స్ రావు, 13 వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులను వెనక్కిపంపాల్సి ఉంటుందని అంటున్నారు. అది వాస్తవమేనా అని అడుగుతున్నాను. అలా జరగకుండా చూడాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, NREGS లో కన్వర్జన్స్ తీసుకొచ్చి 13వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులతోబాటు, అలాగే NREGS క్రింద 50:50 పద్ధతిలో గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్లు, సిసి రోడ్లు వేయడం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. ఈ నెలాఖరులోపు ఆ నిధులన్నీ ఖర్చు పెట్టకపోతే ల్యాప్స్ అవుతాయని గౌరవ సభ్యులకు అనుమానంగా ఉంది. అటువంటిది ఏమీ లేదు. ఇమ్మీడియట్‌గా ఆ వర్క్స్ కంప్లీట్ చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, I will take up item No.II of the Agenda. All the papers are deemed to have been laid on the Table of the House.

## **3.PAPERS LAID ON THE TABLE**:

1. Copies of the Audit Certificates and Annual Accounts of the Andhra Pradesh Khadi and Villaqge Industries Board, Khadi-N-Crafts and Khadi Gramodyog Mahavidyalaya, for the Years, 2000-2001, 2001-2002, 2002-2003, 2003-2004, 2004-2005, 2005-2006, 2006-2007, 2007-2008, 2008-2009, 2009-2010, 2010-2011, 2011-2012, 2012-2013 and 2013-2014 (upto 01.06.2014), as required under Section 22(2) of the Andhra Pradesh Khadi and Village Industries Board Act, 1958.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India on the State Financel relating to the State of Andhra Pradesh, for the year ended 31st March, 2015, as required under Article 151(2) of the Constitution of India read with Section 45(1) of Andhra Pradesh Re-organisation Act, 2014.

3. Copies of the Report of the Comptroller and Auditor General of India on the Local Bodies relating to the State of Andhra Pradesh, for the year ended 31st March, 2015, as required under Article 151(2) of the Constitution of India read with Section 45 (1) of Andhra Pradesh Reorganisation Act, 2014.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India on the Economic Sector relating to the State of Andhra Pradesh, for the year ended 31st March, 2015, as required under Article 151(2) of the Constitution of India read with Section 45(1) of Andhra Pradesh Re-organisation Act, 2014.

5. A copy of the Report of the Comptroller and Auditor General of India on the Revenue Sector relating to the State of Andhra Pradesh, for the year ended 31st March, 2015, as required under Article 151(2) of the Constitution of India read with Section 45(1) of Andhra Pradesh Re-organisation Act, 2014.

6. A copy of the Consolidated Audit and Review Report (CARR) on the Accounts of Panchayat Raj Institutions, Municipal Corporations, Municipal Councils, Agricultural Market Committees and Zilla Parishads, for the year, 2011-2012, as required under Article 151(2) of the Constitution of India read with Section 45(1)of Andhra Pradesh Re-organisation Act, 2014.

7. A copy of the Report of the Comptroller and Auditor General of India on the Finance Accounts, for the years, 2014-15 (1st April to 1st June, 2014) and 2014-15 (2nd June, 2014 to 31st March, 2015) and Appropriation Accounts, for the year, 2014-15, relating to the State of Andhra Pradesh, as required

under Article 151(2) of the Constitution of India read with Section 45(1) of Andhra Pradesh Re-organisation Act, 2014.

8. A copy of the Report of the Comptroller and Auditor General of India on the General and Social Sector relating to the State of Andhra Pradesh, for the year ended 31st March, 2015, as required under Article 151(2) of the Constitution of India read with Section 45(1) of Andhra Pradesh Re-organisation Act, 2014.

9. A copy of the Report of the Comptroller and Auditor General of India on the Public Sector Undertakings relating to the State of Andhra Pradesh, for the year ended 31st March, 2015, as required under Article 151(2) of the Constitution of India read with Section 45(1) of Andhra Pradesh Re-organisation Act, 2014.

10. A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

11. Copies of the Audited Annual Accounts of the Andhra Pradesh Health and Medical Housing and Infrastructure Development Corporation (Presently Andhra Pradesh Medical Services and Infrastructure Development Corporation), for the years, 2007-08, 2008-09, 2009-10, 2010-11 and 2011-12, as required under Clause 1-6 of Memorandum and Articles of Association of Andhra Pradesh Medical Services and Infrastructure Development Corporation, along with reasons for delay.

12. A copy of the 1st Annual Report of the Andhra Pradesh State Skill Development Corporation, for the year, 2014-15, as required under Section 394 (1) (b) of the Companies Act, 2013.

Now, I will take up item No.III Presentation of Committee Reports.

## 4. PRESENTATION OF COMMITTEE REPORTS :

### 1. COMMITTEE ON PAPERS LAID ON THE TABLE:

MR. CHAIRMAN: Mr. Changal Rayudu, please present the Committee Report.

SRI B. CHANGAL RAYUDU: Chairman Sir, I beg to present:

"That the Second Report of the Committee on Papers Laid on the Table of the House as required under Rule 224 (1) of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Council.

MR CHAIRMAN: Motion moved. The Report presented to the House.

దీనికి ముందు ఒక మాట. ఇది 26వ సెషన్‌లో 25 డిపార్ట్‌మెంట్‌లకు 69 యాన్యువల్ రిపోర్ట్స్ సబ్‌మిట్ చేశాం. It is the history in the Legislative Council.

### 2. COMMITTEE ON PETITIONS:

MR CHAIRMAN: Mr. S. Venkata Satish Kumar Reddy, please present Committee Report.

SRI S. VENKATA SATISH KUMAR REDDY: Chairman Sir, I beg to present:

"That the Report of the Committee on Petitions as required under Rule 224 (1) of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Council.

MR. CHAIRMAN: Motion moved. The Report presented to the House.

**3. COMMITTEE ON GOVERNMENT ASSURANCES:**

MR CHAIRMAN: Mr. Govinda Reddy, please present Committee Report.

SRI METTU GOVINDA REDDY: Chairman Sir, I beg to present :

" That the Second Report of the Committee on Government Assurances as required under Rule 224 (1) of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Council."

MR. CHAIRMAN: Motion moved. The Second Report of the Committee presented to the House.

Now, I will take up item No.IV laying of the Committee Report.

## 5. LAYING OF COMMITTEE REPORTS:

**COMMITTEE ON PUBLIC ACCOUNTS:**

MR. CHAIRMAN: Smt. Samanthaka Mani, please lay the Committee Report.

SMT. PAMIDI SAMANTHAKAMANI: Chairman Sir, I beg to lay :

"1. Report (Second) on Report of the Comptroller and Auditor General of India (G & SSA) for the year 2011-12 pertaining to Higher Education Department.

2. Report (Third) on Report of the Comptroller and Auditor General of India (Civil) for the year 2007-08 pertaining to Agriculture and Co-operation Department.

3. Report (Fourth) on Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) on the Functioning of Directorate of Mines and Geology (Report No.2 of 2014) pertaining to Industries and Commerce Department."

MR CHAIRMAN: Motion moved. The above Reports are laid before the House.

Now, the House is adjourned Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 11.35 a.m.)

* * *

మ.12-10

**(AFTER TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 12- 15 P.M.)**

**(THE HON'BLE CHAIRMAN IS IN THE CHAIR)**

* * *

## 6.సభా కార్యక్రమం – ప్రకటన:

**ANNOUNCEMENT**

MR.CHAIRMAN: I am to announce to the House, that the answers pertaining to 87 Starred Questions, and 14 Un-Starred Questions which were not included in the

business on any day till 30-03-2016, are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are hereby, directed to furnish the replies directly to the Members, as regards the remaining Starred, Un-starred Questions and Notice under Rule 70 and 311, which were admitted and communicated to the Departments and for which answers have not been furnished, under intimation to this Secretariat.

Now, Special Mention.

## 7.ప్రత్యేక ప్రస్తావన:

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, జి.ఓ.నెం.279ను మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. దానిమీద మున్సిపల్ కార్పొరేషన్స్, మున్సిపాలిటిలలో పనిచేస్తున్నటువంటి వేలాదిమంది ఒప్పంద ఉద్యోగులు, పొరుగుసేవల ఉద్యోగులు ఉద్యోగ భద్రతను కోల్పోవడమే కాకుండా వారి యొక్క సాంఘిక భద్రతను కూడా కోల్పోతున్నటువంటి ఒక విపరీత పరిస్థితి దాపురించింది. దీనికి వ్యతిరేకంగా అనేకసార్లు ప్రభుత్వానికి, దానికి సంబంధించిన శాఖలకు రిప్రజెంట్ చేయడం జరిగింది. నేను మనవిచేసేదేమిటంటే, తరతరాలుగా పారిశుద్ధ్యం పనిలో నిమగ్నమైనటువంటి దళిత గిరిజన కుటుంబాల సేవలతో పరిశుభ్రతను ఈ సమాజం అనుభవించిన తరువాత ఈ రోజున వారిని ఆ పనులనుంచి కూడా గెంటివేసే పద్ధతిలో ఈ జి.ఓ.నెం.279ను చాలా దుర్మార్గమైనటువంటి పద్ధతులలో ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, మేము ప్రభుత్వంయొక్క దృష్టికి తీసుకువచ్చి వారిని పరిశీలించమని కోరేదేమిటంటే, సామాజిక న్యాయం చేయాలని. పారిశుద్ధ్య రంగంలో 70శాతం మహిళలు, దళితులు, ఎస్.టిలు పనిచేస్తున్నారు. వారికి సామాజికమైనటువంటి, తీవ్రమైనటువంటి అన్యాయం జరుగుతోంది. ఈరోజు విజయవాడలో అన్ని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల తరపున వేలాదిమంది మున్సిపల్ కార్మికులు ఈ విషయాన్ని ప్రభుత్వంయొక్క దృష్టికి తీసుకువచ్చి ఆ జి.ఓ.ను ఉపసంహరించుకోమని నిరసన ప్రదర్శిస్తున్నారు. దీనిని ప్రభుత్వం పరిశీలించి ఆ జి.ఓ.నెం.279ను వెనక్కితీసుకోవల్సిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Now, presentation of Petitions.

## 8.అర్జీల సమర్పణ :

డా. ఎం. గేయానంద్: గిరిజన ప్రాంతాలలో, గిరిజన ప్రాంత ప్రజలకు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ పెద్ద ఎత్తున సేవలు అందిస్తున్నారు. కానీ, వారికి గౌరవ వేతనం నెలకు రూ.400 వస్తుంది. వారు కాలి నడకన అన్ని ప్రాంతాలకు వెళ్లి పి.హెచ్.సిలకు సేవలను అందించడంలో ఈ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారు. ముంపు మండలాలలో, నిజానికి ఈరోజు ఏవైతే మండలాలు తెలంగాణ నుంచి వచ్చినవో వారికి చాలా బకాయిలు ఉన్నాయి. 34 నెలలుగా వారికి బకాయిలు ఉన్నాయి. వారి వేతనం రూ.400 అంటే చాలా అన్యాయమైనది. కాబట్టి వారి వేతనం రూ.5,000 లకు పెంచాలని మీ ద్వారా ఒక పిటిషన్ ఇస్తున్నాను. అదేవిధంగా ఈరోజు జన విజ్ఞాన వేదిక, పీపుల్స్ మానీటరింగ్ గ్రూప్ అనే రెండు సంస్థలు ఈ అంశాలమీద అధ్యయనం చేశారు. అధ్యయనం చేసి మీకు కూడా ఇచ్చారు. ఈరోజు ప్రజలందరి యొక్క ఆలోచన, వారి దృష్టి , వారి యొక్క ఆరోగ్యం మీద ఉంది.

కాబట్టి, ఆరోగ్యరంగంలో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ఎవరైతే ఉన్నారో వారి డిమాండ్‌లను తీర్చవలిసినదిగా మీద్వారా సంక్షేమ శాఖ మంత్రిని కోరుతున్నాను.

(గౌరవసభ్యులు పిటిషన్‌ను అధ్యక్షుల వారికి సమర్పించారు)

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: 2004వ సంవత్సరము తరువాత ప్రభుత్వ ఉద్యోగంలో ఉపాధ్యాయులుగాని, ఎన్.జి.ఓ.లుగాని, ఎవరు జాయిన్ అయినా సరే పాత పెన్షన్ పోయి, కొత్త పెన్షన్ సి.పి.యస్. (contributory pension scheme) అనే కొత్త విధానం అమలులోకి వచ్చింది. ఆ స్కీమ్‌లో ఉద్యోగులు జాయిన్ అయి పన్నెండు సంవత్సరాలు అవుతుంది. ఆ విధానంలో ఉద్యోగులు, ఎవరైనా అకాలంగా మధ్యలో కనుక చనిపోయినట్లయితే పెన్షన్ పొందుతూ ఉన్న వారి కుటుంబసభ్యులకు, ఉద్యోగికి వచ్చేటువంటి బెనిఫిట్స్ ఏమీ రాకపోవడంవలన ఆ కుటుంబాలు చాలా దీనావస్థలో పడుతున్నాయి. ఈరోజుకి సుమారుగా, ఈ రాష్ట్రంలో 65 కుటుంబాలు ఈ పరిస్థితిని మన దృష్టికి తీసుకువచ్చాయి. ఏదైనా సి.పి.ఎస్ విధానంలో ఉద్యోగి చనిపోయినట్లయితే రిటైర్డు ఉద్యోగికి ఇచ్చే బెనిఫిట్స్ అన్నీ వర్తింపచేయాలని, కేంద్రప్రభుత్వం 2009 లో ఒక మెమో నెం.38/41/06, తేది.5.5.2009 ను జారీ చేసింది. కానీ అది అమలుకావడంలేదు. ఈ మెమోను అమలు చేయాలని ఈ 65 కుటుంబాల తరఫున నేను మీ ద్వారా, ఈ కౌన్సిల్ ద్వారా ఈ పిటిషన్‌ను సమర్పిస్తున్నాను. దయచేసి స్వీకరించి వారికి న్యాయం చేయమని కోరుతున్నాను అధ్యక్షా.

(గౌరవసభ్యులు పిటిషన్‌ను అధ్యక్షుల వారికి సమర్పించారు)

మ. 12.20

MR. CHAIRMAN: Now, we will continue short discussion on Higher Education.

## 9. ఉన్నతవిద్య పై లఘు చర్చ – కొనసాగింపు :

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, ఈ రోజు ఉన్నత విద్య మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈనాడు విద్య అనేది ఎంత ప్రాధాన్యమైన అంశమో అందరికీ తెలిసినదే. ఈ అంశం మీద నాకంటే ముందుగా మాట్లాడిన నా సహచర సభ్యులు సవివరంగా చెప్పారు. ప్రస్తుతం విద్యమీద ఏ విధంగా దృష్టి సారించాలి అనేదానిపై విస్తృతంగా చర్చించాల్సిన సందర్భం ఉన్నది. 1995 వ సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబునాడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత విద్యకు ఉన్న ప్రాధాన్యత, అవసరాలు, ఆవశ్యకతను పరిగణనలోకి తీసుకుని ఒక మంచి దృక్పథంతో, దూరదృష్టితో ఆలోచించి ఆనాడే బీజం నాటారు. 1995 నుండి 2004 వరకూ ఒక ప్రయోగాత్మకంగా, విశిష్టమైన విధానంతో రాబోయే రోజులలో ఏ విద్య అవసరమో, ఏ విద్య ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయో ఆలోచించి విద్యావిధానంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చారు. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకూ సమూలమైన మార్పులు, సంస్కరణలు తీసుకురావడం మూలంగా ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతానికి వెళ్లి చూసినా బాగుపడిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.

మా తాతగారి కాలంలో 8 వ తరగతి చదువుకుంటే బాగా చదువుకున్నారని అనుకునేవారు. మా తండ్రిగారి హయాంలో 10వ తరగతి చదువుకుంటే మంచి విద్యావంతుడని అనుకునేవారు. మా

కాలంలో కనీసం డిగ్రీ చదవాలి, డిగ్రీ చదవకపోతే ఉపయోగం లేదనే ఆలోచన ఉండేది. మరి ఈనాడు, పి.జి., ఉన్నత విద్య చదివితే గానీ మనకు భవిష్యత్తు ఉండదనే ఆలోచనతో యువత ఉన్నత విద్యకై ప్రాధాన్యతనిస్తూ, పరుగులు తీస్తున్న విధానం మనం చూస్తున్నాము. అందుకు శ్రీకారం చుట్టిన ఘనత, ఆ ఆలోచనకు మూల కారణం గౌరవ ముఖ్యమంత్రిగారి దూరదృష్టి, వారి విధానాలు, విద్యావ్యవస్థలో వారు తీసుకువచ్చిన సంస్కరణలే అని చెప్పక తప్పదు. గతంలో ఉన్నటువంటి పి.జి., ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు ఈనాడు దాదాపు రెట్టింపు అయ్యాయి. ఆ విధంగా మంచి విద్యావ్యవస్థని మన యువతకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికే దక్కుతుంది.

నా స్వానుభవం సభ దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. నేను చదువుకున్న రోజులలో పి.జి. చదువు మాకు అందుబాటులో లేనందువల్ల డిగ్రీ చదువుకున్న తరువాత ఆంధ్రాయూనివర్శిటీలో చదువుకునే అవకాశం మాకు రాదనే ఉద్దేశంతో నేను ఉత్తర భారతదేశంలోని భోపాల్‌లో పి.జి. విద్యనభ్యసించే పరిస్థితి వచ్చింది. అప్పుడు నాకే కాదు నాతో పాటు అనేకమంది పి.జి. విద్య కోసం బయట రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి మా తరానికి పట్టింది. కానీ, ఈనాడు మా స్వగ్రామంలో, మా నర్సాపురంలో పి.జి.లో ఏ కోర్సు అయినా సరే విద్యార్థుల ముంగిట పెట్టే విధానం వచ్చిందంటే, ఆనాడు చంద్రబాబు నాయుడు గారు తీసుకువచ్చిన సంస్కరణలేనని, అందువల్లనే ఇది సాధ్యమైందని నేను మనవిచేస్తున్నాను. ఈనాడు విద్యకు అధిక ప్రాధాన్యత ఉంటున్న సందర్భంలో ఈనాడు అనేక స్కూల్సు, కాలేజీలు సేవా దృక్పథంతో బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. వాటికి మంచి పేరు ప్రఖ్యాతులు కూడా ఉన్నాయి. అయితే, అటువంటి కాలేజీలు కొంచెం ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంలో చెప్పక తప్పదు.

ప్రభుత్వ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలు, ప్రైవేటు కాలేజీల విషయంపై నా కంటే ముందు మాట్లాడిన సభ్యులు స్టాటిస్టిక్స్‌తో సహా వివరంగా చెప్పారు. సుమారు 15లక్షల మంది పిల్లలు చదువుకుంటున్నారు. అందులో ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ కళాశాలల్లో కంటే ప్రైవేటు కళాశాలల్లోనే చదువుకుంటున్నారని అంటున్నారు. ఆ సమాచారాన్నంతా సభ్యులు ఈ సభ ముందు ఉంచారు.

అధ్యక్షా, విద్యకు ప్రాధాన్యతనిచ్చే క్రమంలో ప్రభుత్వం సరైన ఆలోచన చేస్తే, ఈనాడు విద్యా ప్రమాణాలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. కార్పొరేట్ వ్యవస్థ వచ్చిన తరువాత విద్య ఒక వ్యాపారంగా మారిందని మనకు తెలిసిన విషయమే. సేవా దృక్పథంతో పెట్టిన కాలేజీలు, ఫిలాంత్రఫీ కాలేజీలు మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి. ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో వై.ఎన్.ఎం. కాలేజీ, భీమవరంలో ఎవిఎస్ఆర్ కాలేజీ, ఏలూరులో సి.ఆర్. రెడ్డి కాలేజీ గానీ ఇటువంటి బ్రహ్మాండమైన కాలేజీలు ఉన్నాయి. అక్కడ వేల కొద్దీ విద్యార్థులు చదువుతున్నారు. 60, 70 సంవత్సరాల నుండి విద్యావ్యాప్తి కోసం సర్వీసు ఓరియంటెడ్‌గా నడుపుతున్న విద్యాసంస్థలపై ప్రభుత్వం ప్రచార దృష్టి సారించాలని కోరుకుంటున్నాను. కార్పొరేట్ వ్యవస్థ వచ్చిన తరువాత విద్యార్థులలో యాంత్రికమైన విధానం కనబడుతున్నది తప్ప, ఉత్తేజభరితమైన వాతావరణంలో చక్కగా చదువుకునే విధానం లేకుండా పోయింది. ఈనాడు కార్పొరేట్ విద్యావ్యవస్థ వ్యాపారాత్మకంగా మారి, క్వాలిటీ విద్య కంటే రిజల్ట్ ఓరియంటెడ్ విధానంలోకి మారిపోతున్నది. పిల్లల్ని రాత్రింబవళ్లు చదివించి మంచి మార్కులతో పాసవడమే ధ్యేయంగా ఆయా కాలేజీలు నడుస్తున్నాయి. ఎయిడెడ్ కళాశాలల్లో బ్రహ్మాండంగా చదువుకొని మంచి పేరు ప్రతిష్టలు సంపాదించిన ప్రముఖులెందరో ఉన్నారు. 2006 మార్చి 7 వ తేదీన ఏదైతే జిఓ నెం. 35 ఇచ్చారో దాంతో ఎయిడెడ్ లెక్చరర్స్ వ్యవస్థ కుంటుపడింది.

ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జిఓ ద్వారా బ్రహ్మాండంగా పనిచేస్తున్న ఎయిడెడ్ కాలేజీలు, చరిత్రలో నిలచిపోయిన కాలేజీలు ఏవైతే ఉన్నాయో, అవన్నీ ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులకు వచ్చాయి. రిటైర్ అయిన లెక్చరర్స్ స్థానంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని నియమించుకునే విధానం దీని ద్వారా వచ్చింది. తద్వారా సరైన లెక్చరర్స్ రాని విధానం, సరైన బోధన లేని పరిస్థితికి ఇది అవకాశం కల్పించినదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. సుమారు 60 సంవత్సరాల చరిత్ర ఉన్నటువంటి నర్సాపురంలో వైయస్ఎమ్ (వై.నారాయణ మూర్తి) కాలేజీలో ఒకప్పుడు యుజిసి స్కేల్స్ కింద గానీ, స్టేట్ స్కేల్స్ కింద గానీ పనిచేసే 80 మంది లెక్చరర్స్ ఉండేవారు. తరువాత వాళ్లు ఎప్పుడైతే రిటైర్ అయ్యారో ఆ స్థానంలో వేరే వాళ్లను రూ.10,000లు జీతమిచ్చి కాంట్రాక్ట్ బేసిస్‌లో పెట్టడం వల్ల క్వాలిటీ లేని, సరిగ్గా విద్యను చెప్పలేని విధానానికి నాంది పలికినట్లు అయింది. ఈనాడు అక్కడ 20 మంది మాత్రమే పనిచేస్తున్నారు. పేరు ప్రతిష్టలు కలిగిన ఎయిడెడ్ కాలేజీలలో ఫీజులు తక్కువ ఉండడం వల్ల అక్కడ పనిచేస్తున్న లెక్చరర్లకు యుజిసి స్కేల్స్, స్టేట్ స్కేల్సు ఇవ్వలేని పరిస్థితిలో కారణంగా ఆ కాలేజీలకు ఇటువంటి పరిస్థితులు వచ్చాయని మనవిచేస్తున్నాను.

మ.12.30

అధ్యక్షా, ఈరోజు యు.జి.సి. స్కేళ్లతో లెక్చరర్లను నియమించడం లేదు గానీ, బిల్డింగులు, లైబ్రరీలు మరియు ల్యాబ్‌ల కోసం యు.జి.సి. గ్రాంట్లను ఇవ్వడం జరుగుతోంది. ఆ గ్రాంట్లకు సార్థకత చేకూరాలంటే, యు.జి.సి. స్కేళ్లను కూడా ఇవ్వవలసిన అవసరముందని, దీనిని మంత్రిగారు తమ దృష్టిలో పెట్టుకోవాలని నేను ఈ సందర్భంగా తమరిద్వారా వారికి మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా, మైనారిటీల విద్యకోసం కూడా మనం మాట్లాడుకోవలసిన అవసరముంది. మన రాష్ట్ర జనాభాలో నేడు 8.8 శాతం మైనారిటీ జనాభా ఉంది. పదిహేను సూత్రాల ప్రధానమంత్రి కార్యక్రమం ద్వారా వారి విద్యావ్యాప్తి కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. నేడు రాష్ట్రంలో మైనారిటీ వర్గాలు విద్యకు, ఉపాధికి దూరమయ్యారు. తద్వారా వారు దారిద్ర్యానికి లోనవుతున్నారనేది నేడు చాలా స్పష్టంగా అనేక సర్వేలు చెబుతున్నాయి. ఈరోజు మైనారిటీ వర్గాల విద్యావ్యాప్తి కోసం ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరముంది. మైనారిటీ విద్యాసంస్థలు స్థాపించడానికి వెసులుబాటు కల్పించిన విధానం మూలంగా అనేక మైనారిటీ విద్యాసంస్థలు సమైక్య రాష్ట్రంలో ఎక్కువగా ఉండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనారిటీలకు చెందిన ఇంజనీరింగు కళాశాలలు, పి.జి. కళాశాలలు, వైద్య సంస్థలు లాంటి సుమారు 75 శాతం సంస్థలు తెలంగాణ ప్రాంతానికి పోవడం వల్ల ఆంధ్ర ప్రాంతంలో మైనారిటి విద్యాసంస్థల కొరత ఏర్పడిందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఇంజనీరింగు మరియు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులు రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాదు మరియు రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కువగా చదివేవారు. రాష్ట్ర విభజన జరిగినప్పటికీ సుమారు 3,500 మంది విద్యార్థులు ఆ కోర్సులను పూర్తిచేయడం కోసం ఇంకా అక్కడే తమ చదువులను కొనసాగిస్తున్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆ 3,500 మంది విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంటును ఇప్పటికి కూడా ఇవ్వకపోవడం వల్ల వారు పాసైనా వారి డిగ్రీ సర్టిఫికెట్లు పొందలేని పరిస్థితి నేడు దాపురించింది. కాబట్టి రాష్ట్రవిభజన జరగక ముందు నుంచి హైదరాబాదు మరియు రంగారెడ్డి జిల్లాల్లో చదువుతున్న ఆంధ్ర ప్రాంత విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంటు బకాయిలను వెంటనే చెల్లించవలసిందిగా ఈ సందర్భంగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆనాడు  గచ్చిబౌలిలో 250 ఎకరాల విస్తీర్ణంలో జాతీయస్థాయిలో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన ఘనత శ్రీ చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది.  ఆ రకంగా ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని హైదరాబాదులో స్థాపించడమే కాకుండా రాష్ట్రవిభజన జరిగిన తర్వాత  ఈనాడు ఆంధ్రప్రాంతంలో  ఉర్దూ విశ్వవిద్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం పెట్టిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఈనాడు పిల్లలు ఉర్దూ విశ్వవిద్యాలయంలో చదువుకోవాలంటే ప్రాథమిక స్థాయిలో సరైన సదుపాయం కల్పించవలసిన అవసరముంది. మన రాష్ట్రంలో  ఉర్దూ పాఠశాలలు స్థాపించి ఉర్దూ ఉపాధ్యాయులను నియమించవలసిన అవసరముంది.  అప్పర్ ప్రైమరీ పాఠశాలల వరకే పిల్లలు ఉర్దూ మీడియంలో చదువుతున్నారు కానీ ఉర్దూ ఉన్నత పాఠశాలలు లేవు.  ఈరోజు 8వ తరగతి, 9వ తరగతి, 10వ తరగతి గానీ,  ఉర్దూ మీడియంలో చదువుకోవడానికి వీలులేక పిల్లలు మధ్యలోనే చదువును ఆపివేసే పరిస్థితి వస్తోంది. ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినీ, విద్యార్థుల కోసం  ఏవైతే ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు ప్రభుత్వం ఈ మధ్య స్థాపించడం జరిగిందో  అవి తప్ప ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలతో పాటు ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలు కూడా లేవు.  దీనివల్ల భవిష్యత్తులో ఉర్దూ విశ్వవిద్యాలయానికి పిల్లలు రావడానికి ప్రతిబంధకంగా మారే పరిస్థితులు ఉన్న దృష్ట్యా ఈనాడు ఉర్దూ ఉపాధ్యాయుల నియామకాల విషయంలో గానీ, ఉన్నత విద్యకు అవసరమైన ఉర్దూ కోర్సులు పెట్టడం గానీ,  ఉర్దూ విద్యాసంస్థలు పెట్టే విషయంలో గానీ  నేడు ప్రభుత్వం చొరవ చూపవలసిన అవసరముంది.

అధ్యక్షా, నేడు కార్పోరేట్ విద్య ద్వారా తెలుగు మీడియం మరియు ఇంగ్లీషు మీడియంలో పిల్లలకు చదువుకునే వీలుంది. కానీ, ఉర్దూ మీడియంలో చదువుకోవాలంటే కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే చదువుకోవాలి తప్ప ప్రయివేటు విద్యాసంస్థల్లో ఎక్కడా ఉర్దూ మీడియం పాఠశాలలు, కళాశాలలు లేవు.  అందువల్ల ఈనాడు ఉర్దూ మీడియంలో ఉన్నత పాఠశాలలు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలను స్థాపించడంలో  ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది.  ఆ రకంగా మైనారిటీ వర్గాల విద్యావ్యాప్తి కోసం దోహదపడవలసిన అవసరముందని ఈ సందర్భంగా మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రపంచవ్యాప్తంగా ఈనాడు  ఏ రకంగా మార్పులు వస్తున్నాయో, ప్రాధాన్యాంశాలు ఈనాడు ఏవైతే కనపడుతున్నాయో, అవసరానికి అనుగుణంగా ఏవైతే మార్పులు తీసుకురావాలో ఆ రకంగా చేయవలసిన అవసరముంది.   విద్య అనేది కేవలం కోర్సులు పెట్టాము, ఏదో విధానం నడుస్తోంది, వారు అడిగిన వాటికి  గ్రాంట్లు ఇస్తున్నామని కాకుండా  మనం పెట్టిన విద్య ఎంతవరకు జ్ఞానం మరియు ఉపాధి కోసం ఉపయోగపడుతోంది, వారి జీవనవిధానంలో ఏ రకంగా మార్పులు తీసుకురావడం కోసం ఉపయోగపడుతుందనే విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవలసిన అవసరముంది.

ముఖ్యంగా, ఉపాధ్యాయులు మరియు ప్రొఫెసర్లు రొటీన్‌గా పాఠాలను బోధించకుండా విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంచి, వారిని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా  తీర్చిదిద్దేవిధంగా  చేయవలసిన అవసరముంది.  తెలంగాణ ప్రాంతంలో 16,675 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు  పి.హెచ్.డి. అర్హత కలిగిన వారు ఉండవలసిన స్థానంలో కేవలం 1500 మంది మాత్రమే ఉన్నారని ఈనాడు పేపర్‌లో వచ్చింది.  అదేరకమైన పరిస్థితి మన ఆంధ్రప్రాంతంలో కూడా ఉండవచ్చు.  నేడు అన్ని  పెద్ద పెద్ద కళాశాలల్లో  అన్ని కోర్సులకు తగిన అర్హతలు ఉండేవారిని నియమించుకోవడానికి మనం ప్రయత్నం చేయాలి.  అవసరమైతే ప్రభుత్వమే  ఒక కమిటీని నియమించి ప్రయివేటు సంస్థల్లో కూడా మంచి సామర్థ్యం, సమర్థత, అర్హత కలిగిన వారిని నియమించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, విద్యను అభ్యసించేవారు భారంగా భావించకుండా నేర్చుకుంటున్నామనే భావనను కలిగి ఉండాలి. ఇంతకుముందు మంత్రిగారు క్రీడారంగం గురించి మాట్లాడిన సందర్భంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనై చదువుతున్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కులు రాక ఒత్తిడి ఎక్కువగా అయిపోయి కార్పొరేట్ వ్యవస్థలో పెట్టే ఒత్తిడిని తట్టుకోలేక పిల్లలు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని చెప్పారు. నేడు అనేక కళాశాలలు, పాఠశాలల్లో ఆటస్థలాలు ఉండడం లేదు. ఆ విధంగా కాకుండా, మానసిక ఉత్సాహంతో పిల్లలు చదివే పరిస్థితిని కల్పించవలసిన అవసరముందని తెలియజేస్తూ, ఆ దిశగా మంత్రిగారు ఆలోచన చేయాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఖాళీగా ఉన్న అన్ని ఫిజికల్ డైరక్టర్లు, పి.ఇ.టి. పోస్టులను కూడా భర్తీచేయాలి. ఎయిడెడ్ కళాశాలల్లో పెద్ద పెద్ద ఆటస్థలాలు ఉన్నాయి. అటువంటి కళాశాలల్లో మరియు ప్రభుత్వ కళాశాలల్లో కూడా పిల్లలు ఆటలు అదే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మైనారిటీలకు విద్య మరియు ఉద్యోగం విషయంలో కూడా 4 శాతం రిజర్వేషన్లు ఈ ప్రభుత్వం కల్పించింది. ఒక పిల్లవాడు నాకు కాకినాడ నుంచి ఫోన్ చేశాడు. ఆ పిల్లవాడు కాకినాడ ప్రభుత్వ కళాశాలకు వెళ్లి 'బి.సి. - ఇ' క్రింద సీటు ఇచ్చి నాకు చదువుకోవడానికి అవకాశం ఇవ్వండని అంటే, అటువంటి 'బి.సి. - ఇ' మా వద్ద లేదు. అటువంటి ఆదేశాలు మావద్ద లేవని వారు ఆ పిల్లాడిని రిజెక్ట్ చేస్తే, నేను స్వయంగా ఆ ప్రిన్సిపాల్‌తో మాట్లాడడం జరిగింది. ప్రభుత్వం మైనారిటీలకు విద్య మరియు ఉద్యోగం విషయంలో 4 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జి.ఓ. జారీ చేసింది, ఆ పిల్లవాడికి ఎందుకు సీటు ఇవ్వలేదని నేను అడిగితే, అటువంటి జి.ఓ. వచ్చిన విషయం మాకు తెలియదు, ప్రభుత్వం నుంచి అటువంటి ఆదేశాలు మాకు రాలేదు, మీరు ఆ జి.ఓ.ను పంపిస్తే, అప్పుడు నేను చూస్తానని ఆ ప్రిన్సిపాల్ గత సంవత్సరం నాకు చెప్పిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. మైనారిటీ వర్గాల విద్యావ్యాప్తి కోసం ప్రభుత్వం కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను అన్ని ప్రభుత్వ కళాశాలల్లో తు.చ.తప్పకుండా అమలు జరిగేవిధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేయాలని ఈ సందర్భంగా తమరిద్వారా కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను శెలవు తీసుకుంటున్నాను.

మ. 12.40

మిస్టర్ ఛైర్మన్: షరీఫ్‌గారు అచ్చ తెలుగులో చాలాబాగా మాట్లాడారు. ఒక్క ఉర్దూ పదంకానీ, ఇంగ్లీషు పదంకానీ లేదు. నేర్చుకోవాలి ఆయన దగ్గర.

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, విద్యకు సంబంధించిన ప్రభుత్వ కళాశాలలను గమనించినట్లయితే, ఉదాహరణకు కర్నూలులో సిల్వర్‌జూబ్లీ కళాశాల, రాజమండ్రిలో ఆర్ట్స్ కళాశాల చాలా ప్రఖ్యాతిగాంచినవి. గతంలో ప్రభుత్వ కళాశాలలు చాలాచక్కటి తీరుతెన్నులు కనబరచినట్లు మనం గమనించాము. కానీ, ఎందుకో ఈ మధ్యకాలంలో అవి వెనుకబడ్డాయి. ఇలా అన్ని సంస్థలూ అవుతున్నాయి.

సాధారణంగా మన చర్చ ఏ విధంగా ఉంటుందంటే ప్రభుత్వంయొక్క పోకడలు, నిధులు, విద్య, ఆరోగ్యానికి సంబంధించి అనేక రకాలైన సమస్యల్ని ప్రభుత్వం ముందుంచడానికి ప్రజా ప్రతినిధులు

సహజంగా ప్రయత్నిస్తుంటారు. వాటితోపాటు ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించడానికి, కమిట్‌మెంట్‌తో పనిచేయించే విషయంలో ప్రజా ప్రతినిధుల బాధ్యత కూడా ఎంతగానో ఉంది. పరిపాలనా వ్యవస్థలో పనిచేస్తున్న కిందిస్థాయి వ్యక్తులద్వారా ఇవాళ పరిపాలన సాగించాల్సిన అవసరముంది.

విద్య, వ్యవసాయం, ఆరోగ్యం ఇలా అనేకరకాలైన విభాగాల్లో నిధులు సరిపోవడంలేదనే ప్రశ్న వస్తోంది. అయితే ప్రభుత్వం నిధులు పెంచినంతమాత్రాన, అనేక అంశాలను ప్రతిపాదన చేసినంత మాత్రానే సరిపోదు. అలాగే ఒక ఆసుపత్రిలో ఎలుక కరిస్తేనే చిన్నపిల్లవాడు మరణించాడంటే వ్యవస్థ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో మెయింటెనెన్స్ కింద రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి మూడులక్షల రూపాయలు ఇస్తే, ప్రస్తుతం పది లక్షల రూపాయలు ఇస్తున్నారు. అలాగే గుంటూరు ఆసుపత్రికికూడా ముప్పై లక్షలు చేశారు. అయితే అలా ఇవ్వడమేగాక ఆరుసార్లు మెయింటెనెన్స్ చేయాలని, పెస్టిసైడ్స్ వాడాలని ఇలా అనేకరకాలైన నిబంధనలు పొందుపరిచారు.

ఈమధ్యకాలంలో ప్రైవేటు కళాశాలలోని ఒకసీటుకు ఫీజు తగ్గించమని అడగడానికి వెళ్తే, వారు ఒకటే మాటన్నారు. అందేంటంటే ఒక విద్యార్థికి ఇంత ఖర్చవుతోంది, మేము ఇంకా తక్కువ ఫీజునే వసూలు చేస్తున్నామనీ, కాబట్టి ఫీజు తగ్గించమని అడగవద్దన్నారు. అంటే ప్రభుత్వం పెట్టే ఖర్చుమూలంగా ఇవాళ అవుట్‌పుట్ ఏంటనేది మనం పరిశీలించాలి. ఈరోజు విద్యారంగంలో అనేకమైన సమస్యలున్నాయి. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేకమంది పెద్దలు చర్చిస్తూ నివేదికలు సమర్పిస్తున్నారు. కానీ, అవి ఏవిధంగా అమలుచేస్తున్నారనేది చూడాలి. మన చిన్నతనంలో చదువుకున్నప్పుడు విద్యావ్యవస్థ తీరుతెన్నులు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల పనితీరు ఎంతో నాణ్యతగా ఉండేది. ఇవాళ నాణ్యత ఎందుకు తగ్గిపోతోంది? ఈ నాణ్యతలో మనపాత్ర ఏమిటనేది చూడాలి. ఎందుకు ఈ విధంగా జరుగుతోంది. నిజంగా ఇవన్నీ పెంచినంత మాత్రాన విద్యలో మనం ముందుకెళ్ళడానికి అవకాశముందా?

గతంలో ఒక నర్సు ఎవరి ఇంటికైనా వెళ్ళి పురుడుపోసేది. కానీ, ఇప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నర్సులుండే పరిస్థితి లేదు. ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? ఇది రాజకీయ వ్యవస్థ వైఫల్యమా, ప్రజాప్రతినిధుల వైఫల్యమా, లేక ప్రభుత్వయంత్రాంగం తీరును మార్చడంలో ఏ వ్యవస్థ అయినా ఇలా వైఫల్యం చెందుతోందా అనేది ఇవాళ చర్చించాల్సిన ప్రధాన అంశం. నేను విద్య, ఆరోగ్యంవంటి అనేక అంశాలలో కిందిస్థాయిలో పరిశోధన చేసినప్పుడు కొంతమంది నెలకు రూ.400, రూ.600, రూ.1000కి పనిచేస్తున్నట్లు తెలిసింది. అయితే వారు తీసుకుంటున్న వేతనానికి సరిపడా పనిచేయడంలేదు. మా ఇంటివద్దనున్న ఐసిడియస్ పాఠశాలను పరిశీలిస్తే అందులో ఎప్పుడూ ఆశా వర్కర్‌ను చూడలేదు. వాళ్ళ జీతంగురించి నేను కూడా ఆవేదన చెందుతాను. కానీ అవి పనిచేసే తీరుతెన్నులు మాత్రం అధ్వాన్నంగా ఉంది. ప్రభుత్వం వనరులు కేటాయించి, అనేకరకాలైన అంశాలను ప్రస్తావించినంత మాత్రాన ఇవాళ క్లారిటీ వస్తుందా. విద్య పెరుగుతుందా. ఇలాంటి విషయాలను కూడా సభ చర్చిస్తే మంచిదని నా అభిప్రాయం. నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అధ్యక్షా.

డా. బచల పుల్లయ్య: అధ్యక్షా, ప్రాథమిక విద్యనుండి ఉన్నత విద్యవరకూ ఇవాళ ప్రభుత్వం అనేక కోట్ల రూపాయలు ఖర్చుపెడుతోంది. 2016-17 సంవత్సరానికి సంబంధించి ప్రాథమిక విద్య మీద రూ.17,502.65కోట్లు, ఉన్నత విద్య మీద రూ.2,644.64కోట్లు ప్రతిపాదించినట్లు చెప్పారు. అంటే

విద్య మీద ఎంత డబ్బు ఖర్చుపెడ్తున్నారనే సమాచారాన్ని మనం ఒకసారి ఆలోచన చెయ్యాలి. అధ్యక్షా, ఇంతకుముందు ప్రాథమిక విద్య, సెకండరీ విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య ఇలా నాలుగు విభాగాలకు నలుగురు మంత్రులుండేవారు. అయితే ఇప్పుడున్న ప్రభుత్వంలో విద్యకు సంబంధించి ఒకే మంత్రికి, అదీ సమర్థవంతంగా చిరునవ్వుతో చేసే మంత్రిగారికి అప్పగించడమనేది నిజంగా చాలా సంతోషించదగ్గ విషయం.

ఎంత అభివృద్ధి జరుగుతున్నా విద్యారంగంలో అనేక మార్పులు రావాలని, కొత్త ఒరవడి సృష్టించాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నప్పటికీ కొన్ని విషయాలలో సరైన సమయంలో నిర్ణయం తీసుకోకపోవడంవల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయనేది నా అభిప్రాయం. దీనికి సంబంధించి చిన్న విషయాన్ని మీదృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. గత సంవత్సరం ఎలిమెంటరీ పాఠశాలలను రేషనలైజేషన్ చేస్తూ విద్యార్థుల సంఖ్యలేని ఎలిమెంటరీ పాఠశాలలను తీసేసి మిగతా పాఠశాలలో కలుపుతామని చెప్పారు. ఎక్కడైతే కలుపుతున్నారో ఆ పాఠశాలలో అన్ని వసతులూ కల్పిస్తామని, బస్సులు, బల్లలు, గదులు, టాయ్‌లెట్స్ ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి ఆ ఎలిమెంటరీ పాఠశాలల్లో మీరుచెప్పిన సౌకర్యాలన్నీ కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ ఉంది. ఐ.ఆర్, సి.ఆర్ ప్రిఫర్ చేస్తున్నారు. వీళ్ళందరి అభిప్రాయమేమంటే మాకేమైనా ఉద్యోగ భద్రత ఉందా. మాకు ఉద్యోగ భద్రత లేకుండా ఎంతకాలం మేము ఈ విధంగా జీవించాలనే అభిప్రాయాన్ని చాలామంది వ్యక్తం చేస్తున్నారు.

మ.12.50

మనకు 2014వ సంవత్సరంలో డిఎస్సీ జరిగింది. అప్పుడు ఒక షెడ్యూల్ ఇస్తూ, ఏ సమయంలో ఎగ్జామ్ జరుగుతుంది, ఎప్పుడు ఫలితాలు ప్రకటిస్తారు, అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఎప్పుడు ఇస్తారు, ఏ సమయంలో జాయిన్ అవ్వాలనే విషయాలతో ఒక షెడ్యూల్ విడుదల చేశాము. కానీ దానిని ప్రభుత్వం ఫాలో అవ్వలేదని నేను మనవి చేస్తున్నాను. అందుకు కారణం బహుశా కోర్టులో ఉన్న కేసులు కావచ్చు. అవన్నీ క్లియర్ అయిపోయాయి. దానికి అణుగుణంగానే రిజల్ట్ వచ్చింది. దానికి సంతోషంగా ఉంది. ఇంకా ఇప్పటికి స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించిన కేసులు ఉన్నాయి. అవి ఇంకా బయటకు రాలేదు.

శ్రీ ఎం.వి.వి.ఎస్.శర్మ: అధ్యక్షా, ఇది ఉన్నత విద్యపై చర్చ, పాఠశాల విద్యపై కాదు. మా సమయం వృథా అయిపోతుంది.

డా. బచల పుల్లయ్య: సార్, వాస్తవమే. కానీ, నేను పరిశ్రమలు, వ్యవసాయం పైన మరో విషయం పైన మాట్లాడడం లేదు. అధ్యక్షుల వారు నాకు విద్యపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. విద్యపై మాట్లాడుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: సార్, వారు ప్రైమరీ ఎడ్యుకేషన్‌ని బలీయం చేయకపోతే, హయ్యర్ ఎడ్యుకేషన్‌ని అభివృద్ధి చేయలేమనే చెబుతారు. చివరకు ఆ మాటకు వస్తారు.

మిస్టర్ ఛైర్మన్: శ్రీనివాసులు నాయుడు గారూ.. ఆరోజు బిఏసీ చర్చలో ఫ్లోర్ లీడర్‌గా మీరు కూడా ఉన్నారు. ఆరోజు మనం ప్రత్యేకించి ఉన్నత విద్య పై చర్చిస్తే బాగుంటుందని అనుకున్నాము.

ఏదో రెఫరెన్స్ ఇవ్వచ్చు గానీ, అన్ని కలిపి మాట్లాడితే ఉన్నత విద్యకు న్యాయం జరగదని వారి అభిప్రాయం.

డా. బచలపుల్లయ్య: సరే అధ్యక్షా. వాస్తవానికి, నేను స్వతహాగా ఉన్నతవిద్యారంగం నుంచి వచ్చిన వ్యక్తిని. 5 సంవత్సరాలపాటు ఒక డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పని చేసి, 26 సంవత్సరాల పాటు ప్రిన్సిపల్‌గా పనిచేశాను. ఆ ఉన్నత విద్యావంతుల సహకారంతోనే నాకు మీ ముందుకు వచ్చే అవకాశం వచ్చింది. ఏదిఏమైనప్పటికీ సెకండరీ ఎడ్యుకేషన్‌లో ఉన్న సమస్యలు పక్కన పెట్టి, హయ్యర్ ఎడ్యుకేషన్ విషయం తీసుకుంటే, డిగ్రీ ఎడ్యుకేషన్‌ను ప్రభుత్వ కాలేజీలు, ఎయిడెడ్ కాలేజీలు మరియు ప్రైవేటు కాలేజీలు అందిస్తున్నాయి. మనం ప్రభుత్వ కాలేజీలను పరిశీలిస్తే, రాష్ట్ర విభజన జరుగక ముందు డిగ్రీ కాలేజీలో పని చేసే జూనియర్ లెక్చరర్లకు డిగ్రీ లెక్చరర్లుగా ప్రమోషన్ పొందారు. వారికి అధర్ సిన్హా ఫిట్‌మెంట్ ఫార్ములా తేవడం జరిగింది. ఆ ఫార్ములాని తెలంగాణా రాష్ట్రంలో అమలు చేశారు. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలలో పనిచేసే డిగ్రీలెక్చరర్లకు ఇంతవరకు అమలు కాలేదు. వాస్తవంగా ఈ విషయమై మంత్రిగారు కూడా ఆలోచించి, సంతకం పెట్టడం కూడా పూర్తయింది. మన ఫైనాన్స్ డిపార్టుమెంటులో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని విధంగా అధికారుల పనితీరు ఉందని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. డబ్బుతో ముడిపడి ఉన్న విషయాలైతే ఇబ్బంది ఉంటుంది కానీ, డబ్బుతో సంబంధం లేని అంశాలు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యమైనది రీ డిజిగ్నేషన్. భారతదేశంలో ఈ విధానాన్ని మన రాష్ట్రంలో తప్ప, అన్ని రాష్ట్రాలలో అమలు చేశారు. ఇప్పుడు డిగ్రీ కళాశాలలో ఉన్న లెక్చరర్, రీడర్ అనే డిజిగ్నేషన్‌ను మార్పు చేసి, వాళ్లను రీ డిజిగ్నేట్ చేసి, ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రమోట్ చేయమని యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ వాళ్లు ఎప్పుడో ప్రభుత్వానికి రికమెండ్ చేశారు. అది తెలంగాణా రాష్ట్రంలో కూడా అమలు చేశారు. నేను మంత్రిగారి దృష్టికి తెచ్చేదేమంటే, ఇది ఏమాత్రం డబ్బుతో సంబంధం లేని విషయం కనుక, వీలైనంత తొందరగా వారికి ప్రమోషన్స్ ఇవ్వాలని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీము (సి.ఏ.ఎస్) ఉంది. దాదాపుగా ఏ ఫైల్ అయినా కూడా ముఖ్యమంత్రి గారు సంతకం పెట్టారంటే, జీవో వచ్చినట్లుగా పరిగణిస్తారు. అయితే వాస్తవమేమంటే, ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టడం పూర్తయ్యి, దాదాపుగా మూడు నెలలు గడిచినా, ఇంతవరకు సి.ఏ.ఎస్‌కు సంబంధించిన గైడ్‌లైన్లు బయటకు రాలేదని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, అనంతపురంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉంది. రాష్ట్రంలో ఏ డిగ్రీ కాలేజీలో లేని విధంగా దాదాపుగా 8వేల మంది విద్యార్థులు అక్కడ చదువుతున్నారు. 2013 సంవత్సరమో, 2014 సంవత్సరమో నాకు గుర్తు లేదు కానీ, మన రాష్ట్రంలో నీలం సంజీవ రెడ్డి గారి ఉత్సవాలు జరిగినప్పుడు సాక్షాత్తు రాష్ట్రపతి గారు కూడా హాజరయ్యారు. వారు ఆ విద్యార్థుల సంఖ్యను చూసి, ఆ కళాశాలలో అదనపు తరగతి గదులకు రూ.13 కోట్లు గ్రాంటు క్రింద మంజూరు చేస్తానని ఆయన పబ్లిక్ మీటింగులో చెప్పడం జరిగింది. రాష్ట్రపతి గారు చెప్పిన ఆ ప్రపోజల్స్ ఏమయ్యాయని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

ఇక ఎయిడెడ్ కళాశాలల విషయానికి వస్తే, నేను ఎయిడెడ్ విద్యా వ్యవస్థ నుంచి వచ్చిన వ్యక్తిని. ప్రభుత్వ కళాశాలల్లో, యూనివర్సిటీ కళాశాలల్లో పనిచేసే వారికి యుజిసి అరియర్స్ ఇచ్చారు. ఒక్క ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులకు యుజిసి అరియర్స్ రాలేదు. ఈమధ్యనే మంత్రి శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు ఈ విషయమై రూ.27కోట్లు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అది

కూడా రేపటితో అనగా మార్చి 31తో గడువు ముగుస్తుంది. కాబట్టి, ఆర్డర్లు ఇచ్చినట్లయితే ఉన్నటువంటి రూ.27 కోట్లు కూడా సద్వినియోగం చేసే అవకాశం ఉంటుందని వారికి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా అన్ని చోట్ల ఇ.ఎల్. ఎన్‌క్యాష్‌మెంట్ సౌకర్యం ఉంది. ఒక్క ఎయిడెడ్ కళాశాలల్లో మాత్రం ఇ.ఎల్. ఎన్‌క్యాష్‌మెంట్ సౌకర్యం లేదు. అదికూడా గమనించాల్సిందిగా కోరుతున్నాను. ఈ మధ్య కాలంలో 101 అని ఒక జీఓ వచ్చింది. ఇంతకు ముందు ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేసే ఉద్యోగులందరికీ మూడ్నెళ్లకోసారి బడ్జెటు వచ్చేది. ఇప్పుడు ఆ సిస్టమ్‌ని తీసేసి, జీవోనెం.101 ని ఇష్యూ చేసి 12 నెలలకు సరిపోయే బడ్జెటుని ఒకేసారి విడుదల చేయడం జరిగింది. ఆ జీవోను తొందరగా అమలు చేయాలని నేను కోరుతున్నాను.

అదేవిధంగా డైట్ కళాశాలలు ఉన్నాయి. ఒకసారి మీరు గమనించినట్లయితే, ప్రతి జిల్లాకు ఒక డైట్ కళాశాల ఉంది. ఆ డైట్ కళాశాలలో సుమారు 27 మంది లెక్చరర్లు పనిచేయవలసి ఉంది. కానీ, ఇప్పుడు ఏ కళాశాలలో చూసినా కూడా నలుగురైదుగురు లెక్చరర్లు మాత్రమే పనిచేస్తున్నారు. వారిలో కూడా కొందరు డెప్యుటేషన్ మీద అటు ఇటు తిరుగుతున్నారు. కాబట్టి ఉన్న నలుగురైదుగురికి కూడా అడిషనల్ ఛార్జెస్ ఇవ్వడం వల్ల వాళ్లు డైట్ కాలేజీలలో అప్పుడప్పుడు మాత్రమే ఉంటున్నారు. డైట్ కాలేజ్ అంటే టీచర్లను తయారుచేసే ఒక సంస్థ, వ్యవస్థ. అటువంటి దానిలోనే రెగ్యులర్ అధ్యాపకులు లేకపోతే, ఏవిధంగా మనం టీచర్లను తయారు చేయగలుగుతామనేది ఆలోచించమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ప్రతి డైట్ కళాశాలలోనూ 7 సీనియర్ లెక్చరర్ల పోస్టులు ఉంటాయి. మన 13 జిల్లాల్లో కూడా సీనియర్ లెక్చరర్ల పోస్టులు ఇంతవరకు భర్తీ చేయలేదు. నేను ప్రభుత్వాన్ని, కోరేదేమంటే లెక్చరర్లకు జూనియర్ లెక్చరర్ల పదవి నుండి సీనియర్ లెక్చరర్లుగా ప్రమోషన్ ఇవ్వాలి. ప్రమోషన్‌కి సంబంధించిన ఫైలు ప్రస్తుతం న్యాయశాఖలో ఉందని మేము అనుకుంటున్నాము. కాబట్టి, వీలైనంత తొందరగా వారికి ప్రమోషన్ ఇస్తే బావుంటుంది.

అదేవిధంగా, ఈ రోజు అన్ని యూనివర్సిటీ కళాశాలల్లో ఉన్న ఉద్యోగుల కంటే కూడా చాలా ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. కేవలం యూనివర్సిటీ ఎడ్యుకేషనే కాకుండా, అక్కడ రీసెర్చ్ ఓరియెంటెడ్ క్లాసెస్ కూడా ఖచ్చితంగా ఉండాలి. దాని గురించి చర్యలు తీసుకోమని కోరుతున్నాను. యూనివర్సిటీలకు గ్రాంటు కూడా మంజూరు చేయడం జరిగింది. కడప జిల్లాలో ఉన్న వై.వి.యోగి వేమన యూనివర్సిటీలో భవనాల నిర్మాణాలు మిడిల్‌లో ఉన్నాయి. అవి పూర్తిచేయడానికి కొంత మేర నిధులు కేటాయించాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా రీసెర్చ్ విషయంలో, యోగివేమన యూనివర్సిటీలో, వైజాగ్‌లో ఉన్న యూనివర్సిటీలో కూడా రీసెర్చ్ చేయడానికి కావాల్సిన వసతులు కల్పించవలసిన బాధ్యత యూనివర్సిటీల మీద ఉందని నేను తెలియజేస్తున్నాను.

మ. 1.00

అయితే, సర్వీసులో ఉన్నటువంటి లెక్చరర్లకు, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లకు పార్ట్ టైం రీసెర్చి కోర్సులు కూడా ఉన్నాయి. అయితే, మా యోగి వేమన యూనివర్శిటీలో మాత్రం మాకు సంబంధం లేదు, అవి మాకు వద్దు అని చెపుతున్నారు. పార్ట్ టైం రీసెర్చి చేసుకోవడానికి కూడా అవకాశం కల్పించవలసిందిగా తమ ద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

సాధారణంగా అందరూ ఒక విషయాన్ని గమనించినట్లయితే, మన పిల్లలందరినీ ఏ పాఠశాలల్లో, ఏ కళాశాలల్లో, ఏ విశ్వవిద్యాలయాల్లో చేరుస్తామంటే, ఎక్కడైతే ఎడ్యుకేషన్, వాటి స్ట్రక్చర్సు, అన్ని

సౌకర్యాలు ఉంటాయో, అక్కడే మన పిల్లల్ని చేరుస్తాము. అందులో ఎటువంటి అనుమానం కూడా లేదు. కాబట్టి, అటువంటి సౌకర్యాలను కల్పించవలసిన బాధ్యత మాత్రం ప్రభుత్వం మీద ఉంది. మా మంత్రిగారి మీద మాకు పూర్తి నమ్మకం ఉంది కాబట్టి, దానిని కూడా తప్పనిసరిగా చేస్తారని ఆశిస్తున్నాను. అదే రకంగా, మా ముఖ్యమంత్రి గారి మీద కూడా పూర్తి విశ్వాసం ఉంది. ఆ విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆశిస్తూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా, నాది ఒక చిన్న డౌటు. కాన్‌స్టిట్యూషనల్ హెడ్స్‌కు శాంక్షన్ చేసే అధికారం ఉందా? లెజిస్లేచర్ హెడ్స్‌కు outside their jurisdiction కు శాన్‌క్షన్ చేసే అధికారం ఉందా? President of India అనంతపూర్‌కి వచ్చి దాదాపు కోటి రూపాయలు ఇస్తానంటే, ఎవరు నమ్మాలి? ఇది ఏమైనా ఎలెక్షన్ మేనిఫెస్టోనా కాదు కదా? There is no provision for the Constitutional Heads to sanction anything. But, the Gram Panchayat Sarpanch has got the right to sanction anything within the limits of the Gram Panchayat.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, నేను ఈ శాసనమండలికి వచ్చిన తరువాత, మొదటిసారిగా ఉన్నత విద్యారంగానికి సంబంధించిన చర్చకు అనుమతించడం మొదటి పర్యాయం అనుకుంటాను. అధ్యక్షా, నేను కేవలం సూచనలే చేస్తాను. ఇందులో రిపిటేషన్లు ఎక్కడా ఉండవు. ఈ రోజున ఉన్నత విద్యా రంగానికి కేటాయించిన బడ్జెట్ నామ మాత్రపు బడ్జెట్‌గా నేను అభిప్రాయ పడుతున్నాను. నాది ప్రసంగం కాదు. ఎక్కడా కూడా రిపిటేషన్లు ఉండవు.

అధ్యక్షా, మనం దాదాపుగా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్‌ను పూర్తిగా మరచిపోయాము. దాదాపుగా 6,000 మంది అధ్యాపకులు ఉండవలసిన స్థానంలో 1,000కి దిగువగా అధ్యాపకులు పనిచేయడం జరుగుతోంది. ఇది ఆ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేటట్లుగా ఉంది. దీనికి తక్షణమే కాయకల్ప చికిత్స చేసే విధంగా చూడాలి. అదేరకంగా, డిగ్రీ కళాశాలల పరిస్థితి కూడా ఉంది. అదేవిధంగా, ఎయిడెడ్ కళాశాలల దుస్థితి కూడా ఇదేవిధంగా ఉంది. గతంలో ఈ ఎయిడెడ్ కళాశాలలు 2,500 వరకూ ఉండేవి. ఒకప్పుడు ఉన్నత విద్యారంగానికి బాటలు వేసిన ఆ విద్యారంగం ఈనాడు అత్యంత సంక్షోభంలో ఉంది. దీనిని ఎప్పుడు మీరు బాగుపరుస్తారు.

పాలిటెక్నిక్ కళాశాలలు కూడా రెండవ ఫేజ్‌తో 150 కళాశాలల వరకు నిర్వహించబడుతున్నాయి. ప్రస్తుతం అవి నామమాత్రంగా నిర్వహించబడుతున్న ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి. అలాగే, ఎం.ఫార్మసీ కోర్సులకు ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్సుమెంటు పేరుతో రెండు సంవత్సరములకు సుమారు రూ.1.2 లక్షల వరకు ఇస్తున్నాము. కానీ, అవి సక్సెస్‌ఫుల్‌గా లేని పరిస్థితి ఉంది. ఇంజనీరింగ్ ప్రైవేటు కళాశాలల్లో అసలు స్టాఫ్ ప్యాట్రన్ ఉందా? లేదా? అందుకే, అక్కడ 18 శాతం మాత్రం ఉద్యోగ కల్పన క్రింద తీసుకుంటున్న పరిస్థితి ఉంది. వాటి మీద కూడా ఏ మాత్రం అజమాయిషీ లేని ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి.

అలాగే, ఫీజు రీ-యింబర్స్‌మెంటు కల్పించే పరిస్థితులలో ప్రైవేటు కళాశాలలకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ఫీజు రీ-యింబర్స్‌మెంటుకూ కాలేజి కాస్ట్ రీ-యింబర్స్‌మెంటుగా చేసినట్లయితే, ఎయిడెడ్ కళాశాలలకు కూడా ప్రైవేటు కళాశాలల వలే ఆ యొక్క ఫీజు రీ-యింబర్సుమెంటు వచ్చే పరిస్థితి ఉంటుంది. ఎందుకంటే, ఆ ఎయిడెడ్ కళాశాల సిబ్బందికి జీతాలు లేక, మెయింటెనెన్స్ లేక రకరకాల

ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ పరిస్థితులను కూడా గౌరవ మంత్రిగారు దృష్టిలో ఉంచుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఈ విశ్వవిద్యాలయాలకు సంబంధించి ఈ మధ్య కొంత చర్చ కూడా వచ్చింది. మా విద్యా శాఖ మంత్రి అందరి వారు కూడా. ఈ విశ్వవిద్యాలయాలలో సెనెట్‌కు, అదేవిధంగా ఈసీకి కూడా ఎన్నికలు జరిపి ఒక ప్రజాస్వామ్యమైన వాతావరణాన్ని ఈ విశ్వవిద్యాలయాలలోను, కళాశాలల్లోను ప్రత్యేకంగా తీసుకురావలసిన పరిస్థితి నేడు ఉందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అవి వస్తే, సామాజిక బాధ్యతగా, దేశభక్తిగాను, మంచి పౌరులుగా, మంచి నాయకులుగా ఎదిగే పరిస్థితి కల్పించినట్లు అవుతుంది.

అలాగే, ఈ కళాశాలల్లో విద్యార్థులకు జరిగే విద్యార్థి సంఘు ఎన్నికల్లో కూడా ఈ ప్రభుత్వం వాటిని అప్పుడప్పుడైనా గమనిస్తూ, వాటిని సక్రమంగా నిర్వహించలేకపోతున్నారు. ఈ విద్యార్థి సంఘు ఎన్నికలు కూడా విద్యాభివృద్ధికి మరియు కళాశాలల అభివృద్ధికి అన్నింటికి కూడా ఉపయోగకరంగా ఉంటాయని, వాటిని ఈ సందర్భంగా పునరుద్ధరించవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

రాష్ట్ర విభజన జరిగిన సందర్భంలో 10వ షెడ్యూలు వల్ల విద్యారంగంలో ఏర్పడిన నష్టాలు, వాటివల్ల కలిగే ఇబ్బందులు కూడా చాలా ఉన్నాయి. దాదాపు 12 రకాల జాతీయ విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు మొదలైనవి ఉన్నాయి. ప్రధానంగా మహిళా విశ్వవిద్యాలయం, ద్రవిడియన్ యూనివర్శిటీ మొదలైనవన్నీ కూడా ఉన్నాయి. అందులో భాగంగానే అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీకి సంబంధించి దాదాపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నిచోట్లా స్టడీ సెంటర్లు ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా ఇన్‌టైంలో రిజల్ట్సు ఇవ్వలేని పరిస్థితి ఉంది. అందులో స్టడీ సర్కిల్సులోని సిబ్బందికి వేతనాలు ఇవ్వకపోవడం వల్ల వారు అనేకమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇటీవలి కాలంలో వేసవి కాలంలోనైనా ఈ కార్పొరేట్ కళాశాలల్లో మధ్యాహ్నం పూట కూడా కళాశాలలను నిర్వహిస్తున్నారు. తెల్లవారుఝాము నుంచి రాత్రిపూట వరకు ఇందులో క్లాసులను నిర్వహిస్తున్నారు. అధ్యక్షా, కార్పొరేట్ కళాశాలల్లో దాదాపు 60 వరకు ఆత్మహత్యలు జరిగాయి.

ఇక, విశ్వవిద్యాలయాల పరిస్థితికి వచ్చినట్లయితే, ఈ ప్రభుత్వం మొన్ననే దీనికి సంబంధించిన బిల్లును కూడా తీసుకువచ్చింది. ఈ విశ్వవిద్యాలయాలను సొసైటీ యాక్ట్ ప్రకారం ప్రభుత్వం నడపవచ్చు. అదేవిధంగా, ప్రైవేటు, విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా రావచ్చు. కానీ, ఈ ప్రైవేటు, విదేశీ విశ్వవిద్యాలయాలు మన దేశం యొక్క విద్యారంగాన్ని సమూలంగా, అసమానంగాను ఉంచడానికి అవి తోడ్పడుతున్నాయి. ఉదాహరణకు చత్తీస్‌ఘడ్‌లో తీసుకున్న 104 ప్రైవేటు యూనివర్శిటీలు అవి అట్టర్ ప్లాప్‌గా ఉంటున్నాయి. అందులో వికాస్ యూనివర్శిటీ లేక మన రాష్ట్రంలోని కేరళ విశ్వవిద్యాలయం కావచ్చు, అవి విశ్వవిద్యాలయ స్థాయికి చేరుకోలేకపోతున్నాయి. అందువలన ఉన్న విశ్వవిద్యాలయాలను పూర్తి స్థాయిలో పటిష్టపరచాలని కోరుతున్నాను. అదేవిధంగా, గత సంవత్సరం దాదాపు 13 విశ్వవిద్యాలయాలలో 1700ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు వాటికి కూడా హేతుబద్ధీకరణ చేసి, దాదాపు 1300 ఖాళీలుగా తేల్చారు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఆ విశ్వవిద్యాలయాలలో అధ్యాపకులు, ఆచార్యుల నియామకాలలో ఒక పారదర్శకతను తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇన్ని సంవత్సరాలుగా ఆ విశ్వవిద్యాలయాలు కుల, ధన, గ్రూపుల నిలయాలుగా మారిపోయాయి. అందువల్ల, ఆ విశ్వవిద్యాలయాలు స్వయంప్రతిపత్తిని కాపాడుకునేలా, ఆ నియామకాల్లో కూడా చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించే విధంగా, అధ్యాపకులు నియామకాలలో ఈ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి. అలాగే, ఈ విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, నైపుణ్యతకు, ప్రశ్నించే తత్వానికి, పరిశోధనలకు నిలయాలుగా ఉండేలా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అదేవిధంగా, యుజిసి నిధులలో కోత, రూసా నిధులలో 48 శాతం కోత, రకరకాలుగా వారికి యుజిసి స్కేల్సుకు సంబంధించి ఇంప్లిమెంటేషన్ చేసే క్రమంలో కేవలం చిన్న చిన్న సమస్యలను కూడా వాటి చుట్టూ ఉండే విధంగా ఉండకుండా, వాటిని కూడా పరిష్కరించేలా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఏది ఏమైనప్పటికీ మన దేశంలో, మన రాష్ట్రంలో కూడా ప్రపంచ దేశాలన్నింటిలో కూడా ప్రభుత్వరంగంలో ఉన్న విశ్వవిద్యాలయాలు మాత్రం ఘనమైన అభివృద్ధిని సాధిస్తున్నాయి. మనకు మంచి కమీషనర్‌గారు, ముఖ్యకార్యదర్శిగారు, మంచి సిబ్బంది కూడా మనకు ఉన్నారు. ఈ ప్రత్యేకమైన పరిస్థితులలో పేదవాడు ఉన్నత విద్యను అందుకోలేక, ఒక విద్యను వాణిజ్య వస్తువుగా మార్చేసి, మెడికల్ వైద్యాన్ని, విద్యను కూడా పూర్తిగా కార్పొరేటీకరణ చేసే రోజులు ప్రస్తుతం ఉన్నాయి.

అధ్యక్షా, ఈ రోజున మన రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఆవశ్యకత ఎంత ఉన్నదంటే, అంత ఉన్నది. ఈరోజున విద్యార్థులు వైద్యవిద్య చదువుకోవాలంటే, ఇక్కడ ఉన్న ప్రైవేటు కళాశాలలను వదిలేసి, ఎక్కడో విదేశాలకు వెళ్ళి వైద్య విద్యను నేర్చుకుని వస్తే కూడా అతి స్వల్పంగా చదువుకుని వచ్చే పరిస్థితులు నేడు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నటువంటి పరిస్థితులను అర్థం చేసుకుని, విద్య, వైద్యం మా వంతు కాదు, అవి కార్పొరేట్లకు, విదేశాలకు అప్పచెప్పాలనే దృక్పథాన్ని ఈ ప్రభుత్వం మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రెండు రంగాలను కూడా పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అవే అన్ని అభివృద్ధి పనులకు మూలమవుతాయని ఈ సందర్భంగా నేను భావిస్తున్నాను. అధ్యక్షా, ఇవే కాకుండా, ఇంకా అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయి. వాటి పరిష్కారానికి కూడా సరైన దిశగా మీరు డైరెక్షన్లు తీసుకోవాలని కోరుతున్నాను.

ముఖ్యంగా కార్పొరేట్ కళాశాలలు వసూలు చేస్తున్న ఫీజులకు జీ.వో. ఎం.ఎస్.నెం.1 ప్రకారం ఈ ప్రభుత్వం ఏమైనా కళ్ళెం వేయగలుగుతుందా? ఇక ఈ కార్పోరేట్ కళాశాలల్లో ఇంజనీరింగ్, మెడికల్, డైట్, పాలిటెక్నిక్ మొదలైన కళాశాలల్లో స్టాఫ్ ప్యాట్రన్ ఏమైనా ఉందా? అక్కడ కనీస సదుపాయాలు ఏమైనా ఉన్నాయా? వాటిపైన మనం ఏ విధమైన మానిటరింగ్ చేయగలుగుతున్నాము. అసలు క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ అవి ఇస్తున్నాయా? ఆ దిశగా కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు సీట్లు వస్తే, ప్రైవేటు కళాశాలలకు వారి పిల్లల్ని పంపించడానికి తల్లిదండ్రులు కూడా ఇష్టపడరు.

అత్యంత వైభవంగా ఉండే ఈ ప్రభుత్వ వైద్య కళాశాలలను ఇంకా ముందుకు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. అంతేగానీ, అపోలో హాస్పిటల్స్‌కు చిత్తూరు వైద్య కళాశాలను ఇచ్చేసినట్లుగా,

లేకపోతే కొన్ని ట్రైనింగ్స్‌ను ఈ కార్పొరేట్ కళాశాలలే సక్రమంగా నిర్వర్తిస్తాయని మీకు మీరే నచ్చచెప్పి ఆ రకంగా తీసుకోవద్దని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, దయచేసి, ఈ విద్యావైద్యాన్ని ప్రభుత్వం అధీనంలో ఉంచుకుని, ఈ రెండు సెక్టార్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఉన్నత విద్యారంగం చాలా సంక్షోభంలో ఉంది. గ్యాడ్యుయేట్స్ స్థాయి కేవలం జాతీయ స్థాయిలో తక్కువగా ఉంది. అంతకంటే, కొంత మెరుగ్గా ఉన్నామేమోనని సంబరపడవచ్చేమో కానీ, గ్రాడ్యుయేషన్ పై స్థాయి టెక్నికల్‌గాను అభివృద్ధి చేసుకునే దానికి రకరకాల కోర్సుల అవసరం అధికంగా ఉన్నప్పటికీ కూడా మనం వాటిని ఇంప్లిమెంట్ చేసుకోలేదు. ఈ రోజున ఐటిఐ కళాశాలలను చూస్తే, దాదాపు 60 శాతం స్టాఫ్ ప్యాట్రన్ అక్కడ లేదు.

మ.01.10

ఎప్పుడో ప్రారంభించిన లేబొరేటరీలు, తుప్పుపట్టిపోయిన పరికరాలు, టెక్నికల్ స్టాఫ్ లేక ఐటిఐ చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు కల్పించే అవకాశం, వాటి బాగోగులు చూడలేని పరిస్థితులున్న నేపధ్యంలో ఈ టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు అత్యంత ప్రాధాన్యతనివ్వవలసిన సందర్భంలో, నన్నడిగితే ఈ బడ్జెట్‌లో టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు చేసి ఉన్నట్లయితే బాగుండేదని విద్యా శాఖామంత్రి గారికి సూచిస్తున్నాను. ఈ సందర్భంగా democratization of education కళాశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ తీసుకురండి. అవే ఉత్తమమైన పాత్రను నిర్వర్తిస్తాయని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: రామకృష్ణ గారూ..

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: వచ్చారు సార్.

MR.CHAIRMAN: Mr. Ramakrishna, you are always going out. Already, I have called your name.

డా.ఎ.ఎస్.రామకృష్ణ: అధ్యక్షా, ఇవాళ చాలా మంచి సబ్జెక్టు అయిన హయ్యర్ ఎడ్యుకేషన్ మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: చెప్పేవాళ్లు ఏం చెబుతున్నారన్నది వినడం ఒక ఆర్ట్. విని మాట్లాడాలి కదా. చాలా మంచి సూచనలు చేశారు.

డా.ఎ.ఎస్.రామకృష్ణ: నేను ఇప్పటివరకు ఇక్కడే ఉన్నాను సార్. జస్ట్ రెండు నిమిషాలే బయటకు వెళ్లాను. అధ్యక్షా, హయ్యర్ ఎడ్యుకేషన్ అనేది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. అనేక సందర్భాలలో అనేక కమీషన్లు, విద్యావేత్తలు చెప్పిందేమంటే ప్రైమరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ కంటే కూడా హయ్యర్ ఎడ్యుకేషన్ అనేది చాలా ప్రొడక్టివ్‌గా ఉండాలనేది అందరి యొక్క అభిప్రాయం. అంటే ప్రైమరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ అయిపోయిన తరువాత హయ్యర్ ఎడ్యుకేషన్‌లో విద్యార్థి చేరడం జరుగుతోంది. ఇవాళ ఎంతమేరకు ఈ హయ్యర్ ఎడ్యుకేషన్ అనేది ప్రొడక్టివ్‌గా ఉంది. ప్రొడక్టివ్‌నెస్‌ని మనం రెండు రకాలుగా చెప్పవచ్చు. Tangible and intangible. అంటే నిత్యజీవితంలో హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తి అయిన తరువాత అతను సెటిల్ అవుతున్నాడా, లేదా? అనేది ఒక ప్రొడక్టివ్ యాస్పెక్ట్. రెండవదేమంటే, సామాజిక విలువలతో హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తి చేసినటువంటి వాళ్లు ఉంటున్నారా, లేదా అనేది మరొక అంశము. ఈ రెండు అంశాల్లో మన హయ్యర్ ఎడ్యుకేషన్ విఫలమయ్యిందనేది నా

అభిప్రాయం. ఎందుకంటే, 1979 నుండి 1984 వరకు నేను ఆంధ్రా యూనివర్సిటీలో చదువుకోవడం జరిగింది. నాకు గుర్తుకు వస్తోంది. ఆ ఆంధ్రా యూనివర్సిటీలో ఒక ఇంటెలెక్చువల్ అట్మాస్ఫియర్ అనేది ఆ రోజుల్లో కనిపించేది. ప్రతిరోజూ సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు అటు విద్యార్థి సంఘ నాయకులు గానీ, ఉపాధ్యాయ సంఘ నాయకులు గానీ, డిపార్టుమెంట్సులో గానీ intellectual churning అనేది జరుగుతుండేది. ఆనాటి ఆంధ్రా యూనివర్సిటీతో పోలిస్తే, ఈనాటి ఆంధ్రా యూనివర్సిటీని చూస్తే నాకు చాలా ఆశ్చర్యమేస్తోంది. దీనికి ప్రధానమైన కారణం ఒక్క ఆంధ్రా యూనివర్సిటీ మాత్రమే కాదు. అన్ని యూనివర్సిటీల్లో కూడా ఇవాళ ఇదే రకమైన పరిస్థితి కనిపిస్తోంది. దీనికి ప్రధానమైన కారణాలేమిటని ఆలోచిస్తే ఒకవైపున యూనివర్సిటీల్లో వి.సి.ల అపాయింటుమెంటు, మరోవైపున టీచర్ల అపాయింట్‌మెంటు కూడా చాలా లోపభూయిష్టంగా ఉందని నేను అనుకుంటున్నాను. ఆ రోజుల్లో ఇంటర్నేషనల్ ఫేమస్ ప్రొఫెసర్లు మాకు కనిపించేవాళ్లు. ఈ దేశంలోనే కాదు, ఇతర దేశాల్లో కూడా వాళ్ల పేర్లు చెప్పుకుంటూ ఉండేవాళ్లు. ఇవాళ అలాంటి ఇంటర్నేషనల్ ప్రొఫెసర్లని మనం వేళ్లమీద లెక్కపెట్టుకోవచ్చు. దీనికి ప్రధానమైన కారణమేమంటే – రిక్రూట్‌మెంట్ పాలసీలో లోపముందని నేను అనుకుంటున్నాను. అందువల్ల, ఈ సందర్భంగా నేను కోరేదేమంటే కుల ప్రాతిపదికన కాకుండా, మతం ప్రాతిపదికన, ప్రాంతాల ప్రాతిపదికన కాకుండా యూనివర్సిటీల్లో పనిచేసేటటువంటి ఈ ఫ్యాకల్టీని తప్పనిసరిగా మెరిట్ ప్రాతిపదిక మీద నియమించాలనేది నా ఉద్దేశం.

1979లో నేను ఆంధ్రా యూనివర్సిటీలో చదువుకునేటప్పుడు ఇద్దరు వైస్ ఛాన్సలర్లు మారారు. ఒకరు ఎం.ఆర్. అప్పారావు గారు, రెండవ వారు ఆవుల సాంబశివరావు గారు. ఈ సందర్భంగా నాకు అనిపిస్తోంది. కేవలం ప్రొఫెసర్లని మాత్రమే వైస్ ఛాన్సలర్‌లుగా నియమించాల్సిన అవసరం లేదని నాకు అనిపిస్తోంది. అనేక సందర్భాల్లో టీచర్ల రిక్రూంట్‌మెంట్‌లో వైస్ ఛాన్సలర్లు వాళ్ల ఇష్టారీతిన ప్రవర్తించిన సందర్భాలున్నాయి. ఎందుకంటే, నేను కూడా అందులో బాధితుడిని. కులం ప్రాతిపదికన, డబ్బు ప్రాతిపదికన లెక్చరర్లను నియమించినటువంటి సందర్భాలు కోకొల్లలు మన యూనివర్సిటీల్లో కనిపిస్తాయి.

ఇవాళ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మన రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నారు. యూనివర్సిటీల్లో గానీ, కళాశాలల్లో గానీ ఉపాధ్యాయులు అనేవాళ్లు చాలా ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తారు. కాబట్టి, రిక్రూట్‌మెంట్ పాలసీని పూర్తిగా మనం మార్పు చేయాల్సిన ఆవశ్యకత ఉందని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే, అటానమీ అన్న మిషతో యూనివర్సిటీలు ఇష్టారాజ్యంగా రిక్రూట్‌మెంట్లలో వ్యవహరిస్తున్నాయని నేను అభిప్రాయపడుతున్నాను. మన మంత్రి గారు కూడా చాలా మంచి విషయాలు చెప్పారు. దాదాపు 1000 మంది ఫ్యాకల్టీలని యూనివర్సిటీల్లో నియమించబోతున్నామని చెప్పారు. దీనికి రాష్ట్రవ్యాప్తంగా ఒక కామన్ బోర్డుని ప్రవేశపెట్టి దాన్నొక అటానమస్ బాడీగా గుర్తించి యూనివర్సిటీల్లో రిక్రూట్ చేసే లెక్చరర్లు గానీ, రీడర్లు గానీ, ప్రొఫెసర్లు గానీ ఎవరైతే వాళ్ల ప్రతిభని నిరూపించుకుంటారో వాళ్లకే అవకాశం కల్పించేలా చూడాలి.

అధ్యక్షా, నిన్న నాకు outstanding achievers of the world అని ఒక లెటర్ వచ్చింది. మరి వాళ్లు నా అడ్రస్‌ని ఎలా సంపాదించారో నాకు తెలియదు. ఇటీవల మ్యాగజైన్స్ కూడా అలాగే వచ్చాయి. డబ్బులు తీసుకుని మ్యాగజైన్లలో ఆర్టికల్స్ వేయడం అన్నది జరుగుతోంది. అలా కాకుండా స్టాండర్డ్ జర్నల్స్‌లో అంటే ఇవాళ ఇంటర్నేషనల్, నేషనల్ లెవల్లో గానీ, ఎన్‌సిఇఆర్‌టి, ఎన్‌సిటిలో స్టాండర్డ్ జర్నల్స్ ఉన్నాయి. వాటిల్లో రీసెర్చ్ ఆర్టికల్స్ వ్రాసినటువంటి వాళ్లు గానీ, మంచి మంచి పుస్తకాలు వ్రాసినటువంటి

వాళ్లు గానీ, అదేవిధంగా టీచింగ్‌లో అత్యంత ప్రతిభావంతమైన వ్యక్తుల్ని యూనివర్సిటీల్లో మనం నియమించినట్లయితే బాగుంటుంది.

అట్లాగే, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు కూడా చాలా ముఖ్యమైన పాత్రని నిర్వహిస్తారని నేను తెలియజేస్తున్నాను. యూనివర్సిటీ స్పిరిట్ అనేటటువంటిది ఉండాలి. 1945 లోనే స్వాతంత్ర్యం తరువాత మొట్టమొదటిసారిగా నియమించిన రాధాకృష్ణన్ గారితో నియమించబడిన కమీషన్ యూనివర్సిటీ కమీషన్. అందులో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. The University should stand for innovation research and search for truth. అని చాలా స్పష్టంగా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఆబ్జెక్టివ్స్ గురించి చెప్పడం జరిగింది. అదేవిధంగా రాధాకృష్ణన్ గారు ఒక సందర్భంలో మాట్లాడుతూ, the University is not meant only to giving Degrees or Diplomas and they have meant to develop the spirit of the University. ఏ యూనివర్సిటీలోనూ అటువంటి స్పిరిట్ అనేది లేకుండా పోయింది.

అధ్యక్షా, గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జరిగిన సంఘటనలు తలుచుకుంటేనే చాలా బాధవేస్తోంది. మరి మన మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు రెండు, మూడు సందర్భాల్లో యూనివర్సిటీని సందర్శించి అక్కడ పరిస్థితులను చక్కదిద్దారు. నిజంగా నాకు చాలా బాధేస్తోంది. రిషితేశ్వరి కేసు తరువాత అనేకమైనటువంటి సంఘటనలు జరిగాయి. అసలు యూనివర్సిటీలో కుల సంఘాలు ఏమిటి? ఆత్మహత్యలు ఏమిటి? నాకు చాలా బాధవేస్తోంది. ఎందుకంటే, యూనివర్సిటీల్లో రీసెర్చ్ ఉండాలి, ఇన్నోవేషన్ ఉండాలి. అటువంటి ప్రొడక్టివ్ వాతావరణం ఉండాలి. అటువంటి వాతావరణం ఏమాత్రం లేదు. దీనికి ప్రధానమైన కారణం అక్కడున్న కులాలు, మతాలు, ముఠాలు. ఈ విధమైన ప్రాతిపదిక మీద లెక్చరర్ల రిక్రూట్‌మెంట్ జరగడమే ప్రధానమైన కారణమని నేను అనుకుంటున్నాను. అందువల్ల రిక్రూట్‌మెంట్‌లో పూర్తి మార్పు తీసుకువచ్చినట్లయితే యూనివర్సిటీల వ్యవస్థ బాగుపడుతుందని నేను అనుకుంటున్నాను.

అధ్యక్షా, మరో ముఖ్యమైన విషయమేమంటే – ఇవాళ ఎయిడెడ్ కళాశాలలు చూస్తే మన రాష్ట్రంలో సర్వీసు ప్రాతిపదికగా పని చేస్తున్నటువంటివి చాలా ఉన్నాయి. వాటిల్లో విజయవాడ సిద్ధార్థ కళాశాల, గుంటూరులోని జె.కె.సి. కళాశాల, ఏలూరులోని సి.ఆర్.ఆర్.కళాశాల, తెనాలిలో ఉన్న వి.ఎస్.ఆర్.కళాశాలలు ఉన్నాయి. ఒకప్పుడు ఈ విఎస్ఆర్ కాలేజీలో 7వేల మంది విద్యార్థులు ఉన్నారు. ఇవాళ 26 మంది మాత్రమే ఎయిడెడ్ లెక్చరర్లు ఉన్నారు. నాకు ఆ మధ్య వాళ్లు చెప్పారు. ఆ కాలేజీని నిర్వహించడం చేతకాక వాళ్లు ఇంజనీరింగ్ కాలేజీని పెట్టుకోవడం జరిగింది. సిద్ధార్థ ఉమెన్స్ కళాశాలకు సంవత్సరానికి సుమారు రూ.80 లక్షల నష్టం వస్తోందని నాకు సెక్రటరీ లక్ష్మణరావు గారు చెబుతుంటే ఆశ్చర్యం వేసింది. ఎందుకంటే, వాళ్లు ఆ కళాశాలను ఎలా నిర్వహిస్తున్నారా అనిపించింది. విషయమేమంటే వాళ్లు ఒక నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా రిక్రూటైన లెక్చరర్‌కు మినిమం స్కేల్ రూ.20,000 అక్కడ ఇవ్వడం జరుగుతోంది. కొన్ని కళాశాలల్లో పది సంవత్సరాల పాటు పనిచేసినా కూడా కేవలం రూ.3500తో పనిచేసే లెక్చరర్లు కూడా ఉన్నారు. వారు నాకు తెలుసు. వాళ్లు చెప్పే సలహా ఏమంటే – బ్లాక్ గ్రాంట్స్ ఇస్తే మ్యాచింగ్ క్రింద మేం కొంత పెట్టుకుంటాము, గవర్నమెంట్ కొంత పెట్టుకుంటుందా అని అడగడం జరిగింది. ఇటువంటి విప్లవాత్మకమైన నిర్ణయాలు మనం తీసుకునేటట్లయితే చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం కోరుకున్నట్లుగా మన రాష్ట్రాన్ని తప్పనిసరిగా ఎడ్యుకేషనల్ హబ్‌గా మనం తీర్చిదిద్దవచ్చునని నేను భావిస్తున్నాను. అంతేగాకుండా మెరిట్ ప్రమోషన్స్ అనేవి చాలా అవసరం.

అఫిలియేటెడ్ కళాశాలల్లో, యూనివర్సిటీలలో చిత్తశుద్ధిగా, కమిటెడ్‌గా పనిచేసే లెక్చరర్లు, ప్రొఫెసర్లు, అసోషియేట్ ప్రొఫెసర్లు ఉన్నారు. వీరిని ప్రమోట్ చేసే విధంగా, ప్రోత్సహించే విధంగా మెరిట్ ప్రమోషన్స్ స్కీము వారికి ఇంక్రిమెంట్ ఇచ్చేటటువంటి పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే, ఒక intellectual atmosphere ఉంటుందని నేను అనుకుంటున్నాను. మరొక ముఖ్యమైనటువంటి అంశం. నాకు అనిపిస్తుంది, ఎందుకంటే 33 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాను కాబట్టి, మ్యాన్‌పవర్ ప్లానింగ్ చాలా ముఖ్యమైనదని నేను అనుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో ఎన్ని బి.ఎడ్ కళాశాలలు కావాలి, ఎన్ని డి.ఎడ్. కళాశాలలు కావాలి, ఎన్ని ఇంజనీరింగ్ కళాశాలలు కావాలి, ఎన్ని ఫార్మాస్యూటికల్ కళాశాలలు కావాలి? అనేక సంధర్భాలలో మన రాష్ట్ర ప్రభుత్వం NCT కి లెటర్ రాసినా కూడా మాకు కళాశాలలు వద్దు అన్నప్పటికీ ఫుల్‌స్టాప్ పెట్టాల్సినటువంటి అవసరం ఉంది. ఎందుకంటే అనవసరంగా బి.ఎడ్. కళాశాలలు చాలావరకూ పూర్తిగా దివాలా తీయడం జరిగింది. కొన్ని కళాశాలల్లో ఒక్కరు కూడా చేరనటువంటి పరిస్థితి ఉంది. వీటిని మ్యాన్‌పవర్ ప్లాన్ ప్రకారంగా కళాశాలలను తగ్గించవలసినటువంటి అవసరం ఉందని అనుకుంటూ ఇటువంటి విప్లవాత్మకమైనటువంటి నిర్ణయాలు తీసుకోవటంలో మన రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంటుందని ఆశిస్తూ హయ్యర్ ఎడ్యుకేషన్ మీద మీరు మూడు సార్లు బెల్ కొట్టారు కాబట్టి నేను విత్‌డ్రా చేయవలసినటువంటి అవసరం ఉందని భావిస్తూ తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో హయ్యర్ ఎడ్యుకేషన్‌లో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఒక దిక్సూచిగా ఆదర్శంగా ఉంటుందని పూర్తి విశ్వాసం ఉంది. నాకు మంచి అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ వట్టికూటి వీర వెంకన్న చౌదరి: అధ్యక్షా.....

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు, సమయం లేదు. I called some names, చౌదరిగారు మీరు అప్పుడు లేరు. ఆయన ఏం చెబుతారో సమాధానం చెప్పిన తరువాత సభ్యులు క్లారిఫికేషన్ అడగవచ్చు. వినడం కూడా ఓపికేనండి. మనం పిలిచినప్పుడే చెప్పాలి అంటే, వారు వచ్చి మాట్లాడుతారు అజెండాలో ఉంది. చౌదరి గారు మీ ఒక్కరికి కాదు చెప్పేది, మరో రెండు, మూడు పేర్లు నేను పిలిచాను. చౌదరి గారిని పిలిచాను, జనార్ధన్ గారు మీరు కూడా అప్పుడు లేరు. పిలిచినప్పుడు లేనందుకు చెబుతున్నా, వినడం కూడా మనకు అలవాటు ఉంటే బాగుంటుంది. ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో వినడం కూడా ఒక పెద్ద విద్య. Listening is a great art. మనం వినాలి కదా? మీరు(ముఖ్యమంత్రి) రావాలని చాలా రోజుల నుండి సభ్యులు కోరుకుంటున్నారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి) మా వద్దకు కూడా మీరు రండి సార్. ఇక్కడ ప్రశాంతంగా ఉంటుంది.

SRI NARA CHANDRABABU NAIDU: You are right. ప్రశాంతంగా ఉంటుంది కానీ.....

డా.ఎం. గేయానంద్: సార్, ఈ రోజు కూడా మీరు వస్తారో, రారో అని అనుకున్నాం సార్.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అందుకే వచ్చా.

డా.ఎం. గేయానంద్: సార్, మీ అపాయింట్‌మెంట్ అడుగుతున్నాం, అసలు దొరకటం లేదు సార్.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అమరావతికి రావాలి. అమరావతిలో ప్రాబ్లమ్ లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి): లేదు సార్ అక్కడ కూడా చాలా ప్రాబ్లమ్‌గా ఉంది. దయచేసి ఒక సిస్టమ్ పెట్టండి.

SRI NARA CHANDRABABU NAIDU: We will keep a system.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు(మైకు లేకుండా ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి): సార్, ఛైర్మన్‌గారి అధ్యక్షతన మీ నాయకత్వంలో కౌన్సిల్ ప్రశాంతంగా జరుగుతుంది కాబట్టి, మీరు వచ్చే అవసరం కలగలేదు. అయినప్పటికీ కూడా మీరు వస్తూ ఉంటే మాకు సంతోషంగా, ధైర్యంగా ఉంటుంది సార్.

డా. బచల పుల్లయ్య (మైకు లేకుండా ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి): సార్, మాకు పెద్ద పెద్ద కోరికలు కూడా లేవు. మీరు వస్తే చాలు మాకు ఆనందంగా ఉంటుంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మీకు కోరికలు లేకుండా అన్ని పనులు మేమే చేసేస్తున్నాం. కాబట్టి మీకు సమస్యలు కూడా పెద్దగా ఉండకుండా చేయాలనేది నా ఉద్దేశం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా ముఖ్యమంత్రి గారిని ఉద్దేశించి): సార్, మిమ్మల్ని చూస్తే కొన్ని కోరికలు కోరాలని అనిపిస్తుంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నో ప్రాబ్లమ్, వీలైనంత వరకు పరిష్కరించుకుందాము.

మిస్టర్ ఛైర్మన్: మీ వద్ద నుంచి ఎంతో కొంత నేర్చుకోవడం కోసం వారు మిమ్మల్ని రమ్మని అంటున్నారు. I think being teachers, they only know about teaching and they also want to learn also from you.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, టీచర్స్ కాబట్టి Intellectual caliber అంతా ఇక్కడే ఉంది. వారంతా బాగా చదువుకున్నవాళ్లు.

మిస్టర్ ఛైర్మన్: వాళ్లంతా కూడా లైఫ్ లాంగ్ లెర్నర్స్.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ సభలో continuous learners ఉన్నారు. వారు మాట్లాడిన స్పీచ్‌లు చూస్తే, దాదాపు 4 రోజుల నుంచి విద్య, ప్రజా ఆరోగ్యంపై ఈ సభలో చర్చలు జరుగుతున్నాయి. వారికి వదలిపెడితే మొత్తం సెషనంతా వారే మాట్లాడగలరు. ఎందుకంటే, వారికి బాగా తెలిసివున్న విద్య ఎడ్యుకేషన్. నాకు చాలా ఆనందంగా ఉంది. నేను మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. భవిష్యత్తు అంతా ఎడ్యుకేషన్ మీదనే ఉంది. There is no doubt it. ఒకప్పుడు

శారీరక కష్టం, రాబోయే రోజుల్లో తెలివితేటలతో నాలెడ్జ్ ఎకానమి ఉంటుంది. ఇప్పుడే కొద్దిగా రామకృష్ణ గారు చెప్పింది విన్నాను. మిగిలిన సభ్యులు చెప్పింది మన వాళ్లందరూ విన్నారు. గత పది సంవత్సరాలలో విద్యారంగంలో మనం చాలా వెనుకబడి ఉన్నాం. నేను ప్రిపేర్ అయ్యి రాలేదు కానీ రఫ్‌గా నాకుండే అనుభవంతో నేను చెబుతున్నాను. ఒకప్పుడు 1995 - 2004లో మీరు ఒకసారి రికార్డ్ చూస్తే 17.5 శాతం అక్షరాస్యతను ఒక దశాబ్దంలో పెంచాము. ఈ మధ్య ఒక దశాబ్దంలో 6 శాతం లేదా 6.5 శాతం వచ్చి ఆల్ ఇండియా లెవల్‌లో మొత్తం లిటరసీ చూస్తే మనం 30 లేదా 31వ స్థానానికి దిగజారిపోయాము. అయితే మరొకపక్క యూనివర్సిటీలను చూస్తే బైఫర్‌కేషన్ అయిన తరువాత ఏదో కొద్ది యూనివర్సిటీస్ మాత్రమే వచ్చాయి. ఆర్ అండ్ డీ మరియు మంచి విద్యాసంస్థలన్నీ కూడా హైదారాబాదులో ఉన్నాయి. ఇప్పుడు కొత్తసంస్థలను మనం స్థాపించాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మంజూరు చేసినటువంటి IIM, IIT, NIT,Tribal University, NIT, IIIT Central University, లాంటి విద్యాసంస్థల గురించి మనం work out చేసుకుంటే, ఏ యూనివర్సిటీ అయినా మనం పెట్టిన తరువాత 5 సంవత్సరాల కోర్సు అయితే 5 సంవత్సరాలు పడుతుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం డబ్బులు వస్తే అవన్నీ కూడా నాణ్యతతో పూర్తిచేయాలంటే కనీసం ఆరేడు సంవత్సరాలు పడుతుంది. ఫస్ట్ బ్యాచ్ స్టూడెంట్స్ ఔట్ గోయింగ్ స్టూడెంట్స్ రావాలంటే దాదాపు ఐదు సంవత్సరాలు పడుతుంది. ఇక్కడి నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వారు పెట్టిన కండీషన్స్ ప్రకారం మనం ల్యాండ్ ఇచ్చాం, కాంపౌండ్ వాల్ కూడా కడుతున్నాం. మిగిలిన డబ్బులు కూడా కొద్దికొద్దిగా వస్తున్నాయి. ప్రతి సంవత్సరం time bound programme పెట్టుకొని ఉదాహరణకు, ఐ.ఐ.టి. సంస్థకు రూ.700 కోట్లు కావాలి. ఆ మొత్తంలో రూ.20 కోట్లు లేదా రూ.50 కోట్లు ఇస్తే, 20 సంవత్సరాలు పడుతుంది. 20 సంవత్సరాలు పడితే స్టాండర్డ్స్ కూడా establish చేసే పరిస్థితి రాదు. ఇలాంటివి ఒక పక్క చేసుకోవలసిన అవసరముంది. రెండవ పక్కన మన యూనివర్సిటీలు కొన్ని కొన్ని పెట్టడం జరిగింది. యూనివర్సిటీలంటే ఆషామాషీగా పెట్టవద్దని నేను ఆనాడే చెప్పాను. యూనివర్సీటీని ఒక పద్ధతి ప్రకారం పెట్టండని చెబితే, నెల్లూరులో ఒక క్లబ్‌లో యూనివర్సిటీని పెట్టారు. షెడ్‌లో టెంపరరీ యూనివర్సిటీ పెట్టారు. అంటే యూనివర్సిటీస్ అనేది ప్రపంచంలో ఒకసారి చూస్తే పెద్ద పెద్ద ఎండోమెంట్స్ ఉన్నాయి. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీని చూస్తే, లక్షల కోట్ల రూపాయల ఎండోమెంట్స్ వుంది. Harvard మరియు Oxford యూనివర్సిటీలకు కూడా అదేమాదిరిగా ఉంది. ఒకటి, రెండు కాదు అన్నింటిలో కూడా పెద్దఎత్తున ఉన్నాయి. మన దేశంలో ఉండే యూనివర్సిటీల పరిస్థితిని చూస్తే, Andhra University is the oldest University. కొద్దిగా స్టాండర్డ్ ఉండి ఇటీవల కాలంలో కొద్దిగా ఇంప్రూవ్ అయింది. ఇండియాలో ఉండే యూనివర్సిటీలలో దాదాపు 18వ ర్యాంకును కలిగివుంది. రాష్ట్రంలో ఉండే యూనివర్శిటీల్లో న్యాక్ సంస్థ ఆంధ్రయూనివర్శిటీకి ఈమధ్యనే నెంబర్‌వన్ ర్యాంకింగ్ ఇచ్చింది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్టాండర్డ్స్‌ను ఇంకా పెంచుకోవలసిన అవసరం ఉంది. మిగిలినవి చూస్తే ఒక పక్క శ్రీ కృష్ణదేవరాయ, ఇంకో పక్క చూస్తే నాగార్జున, ఇప్పుడే నాగార్జున విశ్వవిద్యాలయం గురించి మాట్లాడారు. ఎంత బ్యాడ్ అంటే అక్కడ మొత్తం స్టూడెంట్స్ చూస్తే, sorry to say this, ఈ మధ్య కాలంలో విశ్వవిద్యాలయం గొడవలలో రాజకీయ పార్టీలకు చెందిన వారు కూడా interfere అవుతున్నారు. ఇంతకు ముందు నేను కూడా స్టూడెంట్ లీడర్‌నే. నేను యూనివర్సిటీ క్యాంపస్ నుంచి పోటి చేశాను. నా ఎలక్షన్ క్యాంపైన్ యూనివర్సిటీ నుంచి ప్రారంభమై 1978వ సంవత్సరంలో మొదటిసారిగా నేను శాసనసభ్యుడిగా ఎన్నికైనాను. నేను చదివిన విశ్వవిద్యాలయం నుంచి చంద్రగిరి నియోజకవర్గం ప్రారంభమయ్యేది.

ప్రచారం చేసి వెహికల్స్‌లోనే యూనివర్శిటీకి వచ్చేవాణ్ని. అంటే అవన్నీ చూసిన తరువాత యూనివర్శిటీస్‌లో ఇవన్నీ జరిగితే కష్టాలు వస్తాయని నేను ఒక డిసిప్లిన్ పెట్టుకొన్నాను. నేను యమ్.ఎల్.ఏ. అయిన తరువాత మరళా ఆ యూనివర్శిటీకి పోలేదు. ఎందుకంటే నా ప్రభావం అక్కడ ఉంటుంది. వీరు గొడవలు ఉంటాయి. ఇది మంచిది కాదని, మంత్రిని అయినా, ముఖ్యమంత్రిని అయినా పోలేదు. చాలా డిసిప్లిన్‌గా ఉండిపోయాను. దానికి కారణం ఏమిటంటే యూనివర్శిటీస్ వీలైనంతవరకూ రాజకీయాలకు అతీతంగా ఉండాలి. Leader - ship ఉండాలి. Not only political leader- ship, in all walks of lifeలో leader - ship ఉండాలి. మనము అనుకుంటాము, లీడర్ అంటే ఒక రాజకీయనాయకుడే కాదు, ఒక బిజినెస్ చేయాలన్నా, వ్యాపారం చేయాలన్నా, లేకపోతే ఒక ఎకడమిక్‌గా పైకి రావాలన్నా, ఏదైనా ఒక స్ట్రాంగ్ లీడర్ షిప్ అవసరం. అబ్రాడ్‌లో ఏ యూనివర్శిటీలో అయినా చూడండి. యూనివర్శిటీలలో కాన్వకేషన్స్ జరిగినప్పుడు కూడా బెస్ట్ లీడర్స్‌ను పిలిపించి స్పీచెస్ ఇప్పిస్తారు. ఒక ఇన్స్పిరేషన్ ఇస్తారు. మొన్న ఇన్‌స్ట్రిరేషన్ వచ్చారు. మా డాటర్ ఇన్ లా డిగ్రీ తీసుకుంటే నేను యూనివర్శిటీకి పోతే ఆయన కాన్వకేషన్ అడ్రస్ ఇచ్చారు. అదొక బెస్ట్ కాన్వకేషన్ అడ్రస్. పిల్లలకు జీవితంలో గుర్తుండే విధంగా ఎలాంటి ఇన్స్పిరేషన్ ఇవ్వాలి, అక్కడ ఎలాంటి మెసేజ్ ఇవ్వాలి అనేది స్పష్టంగా ఇచ్చే పరిస్థితి ఉంది. మన దగ్గర ఎక్కడకు వెళ్లినా రాజకీయనాయకులే వస్తారు. రాజకీయనాయకుల దగ్గర నేర్చుకొనేది ఏమి లేదు. మనం చేయచ్చు, సందేహమేలేదు. పాలసీ మేకర్స్ మనమే. పాలసీ మేకర్స్ మనమేగాని ఒక్కొక్క సారి మనం వెళ్లినప్పటికంటే కూడా best people in the society, successful people in the society వచ్చి convocation address ఇస్తే దాని వలన వారికి ఇన్స్పిరేషన్ వస్తుంది. వారి యొక్క భవిష్యత్తును మలుచుకొనే అవకాశం వస్తుంది.

అదే మాదిరిగా మీరు abroad Universitiesని చూస్తే every university is the best consultant. ఏప్రాజెక్టు తయారుచేయాలన్నా యూనివర్శిటీలను సంప్రదిస్తారు. ఎన్నో దేశాలకు కన్‌సల్‌టెంట్‌గా పనిచేస్తారు. కమర్షియల్‌గా డబ్బులు సంపాదిస్తారు. ఇలాంటివన్నీ ఉన్నాయి. మన దగ్గర మీరు చూస్తే రీసెర్చ్ పేపర్స్, మన దగ్గర వ్రాసేటువంటివి కూడా చాలా తక్కువ. అదే కాకుండా ఎస్టాబ్లిష్డ్ మ్యాగ్‌జైన్స్‌లో మన వారి పబ్లికేషన్స్ సరిగా రావు. పి.హెచ్.డిలు కూడా సొసైటీకి రిలెవంట్‌గా ఉండేవి రావడంలేదు. ఈ రోజు మీరు చూడండి. స్టార్టప్ గాని, ఇంక్యుబేషన్ గానీ, ఇవన్నీ మెజారిటీ యూనివర్శిటీస్ స్పాన్సర్ చేసిన దగ్గరనే వస్తున్నాయి. నాలెడ్జ్‌ను ఎక్కడైతే ప్రమోట్ చేస్తున్నారో అక్కడ ఇన్నోవేషన్స్ వస్తున్నాయి. ఇంక్యుబేషన్ కాన్సెప్ట్ వస్తుంది. ఇలాంటివి చాలా జరిగే పరిస్థితి వస్తుంది. అందుకనే, మన రాష్ట్రంలో యూనివర్శిటీస్ అన్నీ worth mentioning అని చెప్పుకోవాలంటే విశాఖపట్టణంలో బెటర్ మౌలిక సదుపాయాలున్నాయి. తిరుపతిలో కొద్దిగా ఉంది, ఇంకా నాగార్జున యూనివర్శిటీలో మౌలికసదుపాయాలున్నా చిన్న చిన్న బ్రీతింగ్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఇంకా అక్కడవుండే ప్రాబ్లమ్స్ చూస్తే నాకైతే మొదటిరోజు వింటే షాక్ అధ్యక్షా. ప్రతి ఒక్క హాస్టల్‌కు ఒక క్యాస్ట్ అసోసియేషన్ బోర్డులు పెట్టేశారు. ఇదెక్కడ దౌర్భాగ్యమో నాకు అర్థం కావడంలేదు. అంటే చదువుకున్న వారు ఇవన్నీ చేయడం అనేది చాలా భాదగా ఉంది. ఇన్‌డిసిప్లిన్ అనేది కోర్‌కు వెళ్లిపోయింది. మొత్తం యూనివర్శిటీ క్యాంపస్‌లన్నీ ఒకతను చదువుకోవడానికి వస్తే చదువు పూర్తిచేసి బయటకెళ్లాలి. కానీ యూనివర్శిటీ పర్మనెంట్ స్థావరం అయ్యిపోయింది వీరికి. ఇలాంటి పరిస్థితి కూడా వచ్చింది. అందుకే ఇవన్నీ ఒక డిసిప్లిన్‌గా, పద్ధతి ప్రకారం చేయమన్నాము. నేను మంత్రిగారికి ఒక్కటే చెప్పాను. మొదటిసారి వైస్‌ఛాన్స్‌లర్‌ను నియమించడానికి అన్ని కులాలను బేలన్స్ చేస్తున్నాము. కానీ, మొదటిసారి ఇంటిగ్రిటీ, ఎఫిషియెన్సీ ఉన్న ది బెస్ట్ ప్రొఫెసర్స్ ఎవరైతే ఉన్నారో వారిని ఏరి, ఏరి ఈ రోజు సెలక్ట్ చేస్తున్నాము అధ్యక్షా.ఇది ఫస్ట్ అచీవ్‌మెంట్ అని గుర్తుపెట్టుకోవాలి.

(సభ్యుల హర్షధ్వానాలు)

ఒకసారి ఈ పేర్లన్ని కచ్చితంగా వస్తే యూనివర్శిటీలో చాలా వరకూ డిసిప్లెయిన్ వస్తుంది. తరువాత అధ్యక్షా, Executive Council. ఈ Executive Councilలో ఇంతకు ముందు ఇద్దరు Membersని వేసేవారు. ఎవిరినంటే వారిని వేసేవారు. ఈ రోజు ఫస్ట్‌టైమ్ Executive Councilsలో కూడా one of the best people in the societyలో ఉండే వారిని select చేశాము. ఏవరైతే successfulగా different walks of lifeలో ఉంటారో వారందరినీ కూడా పెట్టాము. అందులో మీరు చూస్తే ఆంధ్ర యూనివర్శిటీకి జిఎమ్ఆర్, దివి లేబొరేటరీస్ మురళీ గారిని సభ్యులుగా పెట్టాము. ఒకాయన కెమికల్ ఇంజనీరింగ్ చదివితే, మరొకాయన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చదువుకున్నారు. మిగిలిన ప్రొఫెసర్స్ విషయంలో అఫిలియేటెడ్ కాలేజీల్లోని బెస్ట్ ప్రొఫెసర్లని గుర్తించి ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్‌లో సభ్యులుగా నియమించారు. అదేమాదిరిగా తిరుపతిలో ఎస్‌వి యూనివర్శిటీకి అమరరాజా బ్యాటరీస్‌కు చెందిన గల్లా రామచంద్రనాథ్ గార్ని, రెడ్డి ల్యాబ్స్‌కు చెందిన ప్రసాద్ రెడ్డి గార్ని నియమించాము. అపోలో హాస్పిటల్స్ నుండి సంగీతా రెడ్డి గార్ని, మార్గదర్శి యండీ శైలజా కిరణ్ గార్ని పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్‌లో నియమించాము. ఈవిధంగా మొత్తం వెతికి succeful peopleని పెడితే నెట్‌వర్కింగ్ చేయడమే కాకుండా ఫండ్స్ కూడా మొబిలైజ్ కావడానికి అవకాశం ఉంది. మన దగ్గర ఫండ్స్ మొబిలైజ్ చేసే అలవాటేలేదు. అల్యుమ్నా ఉన్నారు. ఆంధ్రాయూనివర్శిటీలో చదువుకున్నవారు చాలా మంది ఉన్నారు. కానీ, ఆ అల్యుమ్నా వచ్చి కాంట్రిబ్యూట్ చేసే కల్చర్ మన దగ్గరలేదు. వారంతా వచ్చి ఇవ్వగలిగితే బ్రహ్మాండమైన ఫలితం వచ్చే అవకాశం ఉంటుంది.

ఉన్నతవిద్యగురించి మీరు ఒక్కసారి ఆలోచిస్తే ఇప్పుడే ప్రక్షాళన ప్రారంభించాము. మొన్ననే చాలా సార్లు మనవాళ్లనుకున్న వాళ్లకి కూడా ఇవ్వకపోతే 1100 మంది లెక్చరర్స్‌ను, ప్రొఫెసర్స్‌ను శాంక్షన్ చేశాము, వారిని నియమిస్తున్నాము. మౌలికసదుపాయాలు లేకుండా స్టాండర్డ్స్ రావు. కాబట్టి ఆ మౌలిక సదుపాయాలు ప్రొవైడ్ చేస్తున్నాము. ఇప్పుడే కొంత మంది కొన్ని డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు. రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఒకటి ఎకానమీ, దానిని కాదని మనం బయటనుంచి చేస్తే యూనివర్శిటీస్ ఎంతవరకూ పని చేయగలుగుతాయి లేదా strict guidelines పెట్టుకుని ఎవరైతే ఆ guidelinesని violate చేస్తారో, అవినీతి చేస్తారో వారిని శిక్షిద్దాము. లాస్ట్‌టైమ్ అయితే చాలా బాధేస్తుంది చెప్పడానికి, డబ్బులు తీసుకుని పోస్టింగ్స్ ఇచ్చారు. ఇలాంటివి వింటే ఎంత బాధ వేస్తుందో. యూనివర్శిటీలు కూడా డబ్బులు తీసుకుని పోస్టింగ్స్ ఇస్తారా? కులం పేరుపెట్టుకొని ఇస్తే ఏమవుతుంది నా కర్థంకావడంలేదు. ఇది దారుణం, దుర్మార్గం, బాధాకరం. ఇవన్నీ కూడా ప్రక్షాళన చేస్తున్నాము. మీకెవరికైనా ఇన్ఫర్మేషన్ ఉంటే ఇవ్వండి. ఎవరైనా తప్పుడు మార్గంలో పోతే వారిని ఇంపీచ్ చేయడమే కాకుండా, కఠినంగా శిక్షిద్దాము. దానిలో మరో ఆలోచన లేదు చాలా గట్టిగా ఉంటాము. మనం ఎంత స్వేచ్ఛ ఇస్తామో, వారు అంత పద్ధతి ప్రకారం పని చేయాలి. ఉన్నతవిద్యలో మన వారు చాలా ముందున్నారు. చాలా మంది గల్ఫ్ దేశాలకు, సింగపూర్, మలేషియాకు వెళ్లారు. ఎక్కువగా ఉన్నతవిద్యపైన కాన్‌సన్‌ట్రేట్ చేయవలసిన అవసరం ఉంది. మన భారతదేశం మొత్తం చూచినప్పుడు ఆంధ్రప్రదేశ్ మొత్తంలో క్రియేటివిటిలో, ఉన్నతవిద్యలో చాలా ముందున్నాము. చాలా మంది ఇండియా నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లారు. నేను సింగపూర్, మలేషియా వెళ్లినప్పుడు ఆ దేశాలకు వెళ్లిన వారందరూ ఏ పని లేకుండా లేబర్‌గా ఇళ్లలో పని చేయడం నేను చూశాను. ఆంధ్రప్రదేశ్ నుండి చాలా మంది అమెరికాకు వెళ్లారు. మొదట డాక్టర్స్ , తరువాత ఇంజనీర్సు వెళ్లారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ నుంచి అన్ని దేశాలకు ఇంజనీర్సు వెళ్లారు. ఈ రోజు మీరు తమిళనాడులో చూస్తే మొత్తం ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్‌లో మనవారు 30 శాతం మంది

ఉన్నారు. ఎస్.ఆర్.ఎమ్., విట్, బెంగుళూరులో కూడా మన వారు ఉన్నారు. ప్రీమియర్ ఇనిస్టిట్యూషన్స్ ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లుతున్నారు. బిట్స్ పిలానీ, ఒకప్పుడైతే బిట్స్ పిలానీలో 60,70 శాతం తెలుగువారే ఉండేవారు.

మ.01.40

ఇదేమిటి మేము తెలుగువాళ్ల కోసమా పెట్టింది అని పరీక్షలు మార్చే పరిస్థితికి వచ్చారు. ఎంట్రన్స్ ఎగ్జామే మార్చారు. అయినా గానీ మనవాళ్లే వచ్చారు. మొన్న చైనాకు వెళితే అక్కడ డాక్టర్లు ఎక్కువ. అక్కడ ఒక సిటీలో ఒక 100 మంది వచ్చి కలిశారు. మనవాళ్లు చాలా ఇన్నోవేటివ్‌గా ఉంటారు. That is a good sign. అదే మాదిరిగా అలాంటి ఎడ్యుకేషన్‌ను మనం ఇక్కడ ప్రొవైడ్ చేయగలిగే అవకాశాలున్నాయి. ఆ విషయం గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. అందుకనే ఈనాడు అమరావతిలో పిలుపు ఇచ్చాము. మన దగ్గర పెట్టుబడులు లేవు. కొన్ని ఇబ్బందులున్నాయి. ఇనిస్టిట్యూషన్ల విషయంలో కూడా మనకు కావలసిన మంచి సంస్థలు 8 లేక 9 వస్తాయి. అవి కాకుండా 5, 6 బెస్ట్ యూనివర్శిటీలను తీసుకువస్తున్నాము. ఎనర్జీ యూనివర్శిటీని కూడా తీసుకువస్తున్నాము. We are number one in theft control in energy. భారతదేశంలో కేంద్రం ఏవైతే 5 అవార్డులు ఇచ్చిందో, ఆ 5 అవార్డులు మనకే వచ్చాయి. అందులో కూడా థెఫ్ట్, కమర్షియల్ లాసెస్ మొత్తం చూస్తే 10.23 శాతానికి వచ్చాము. వచ్చే సంవత్సరానికి సింగిల్ డిజిట్‌కు వెళుతున్నాము. Conventional energy విషయంలో సోలార్, విండ్ ఎనర్జీలలో మనం ముందుకు వెళుతున్నాము. సోలార్ ఎనర్జీ మధ్యాహ్నం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల పగటి పూట రైతులకు విద్యుత్తును ఇవ్వవచ్చు. సమ్మర్‌లో డే టైం లో ఎక్కువ కరెంట్ అవసరమవుతుంది. మనకు వేసవిలో విద్యుత్తు అవసరం పగటిపూట కావాలి, అదే విధంగా పగటిపూట సోలార్ విద్యుత్తును ఎక్కువగా మనం తీసుకోవచ్చు. సాయంత్రం పూట గాలి బాగా వస్తుంది. విండ్, సోలార్ విద్యుత్తులను మనం మెర్జ్ చేసుకోగలిగితే మనకు చాలావరకు wheeling charges తగ్గే పరిస్థితి వస్తుంది. Hydel wheeling తగ్గే పరిస్థితి వస్తుంది. అయితే ఇంకా రీసెర్చ్ చాలా జరగాలి. పవర్ సెక్టార్‌లో రూ.25,000లు ఖర్చుపెడుతున్నాము. అందుకోసం మనం అనంతపురంలో ఎనర్జీ యూనివర్శిటీని పెట్టాలని అనుకుంటున్నాము. అనంతపురంలో సోలార్ ప్యానల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కొరకు చాలామంది ముందుకు వచ్చారు. ఈనాడు దేశంలో ప్రధానమంత్రిగారు కూడా సోలార్ ఎనర్జీని పెద్ద ఎత్తున ప్రమోట్ చేస్తున్నారు. కానీ, సోలార్ ఎనర్జీ విషయంలో కొంచెం బ్రేక్ త్రూ వస్తే బాగుంటుంది. సోలార్ యూనిట్ రూ.4.60 పైసలు ఉన్నది. థర్మల్ పవర్ అయితే యూనిట్ రూ.3.50 పై. లేదా రూ.3.00 లకే వస్తున్నది. ఒక బ్రేక్ త్రూ వచ్చి సోలార్ ఎనర్జీ రూ.3.50 పై.లు లేదా రూ.3లకే వస్తే బాగుంటుంది. భగవంతుడు ఇండియాకు ఇచ్చిన వరం ఎండ. ఆ ఎండను ఉపయోగించుకుంటే మన ఇబ్బందులన్నీ తీరిపోతాయి. ఈ బ్రేక్ త్రూ రావాలి. దానికోసం ఈ రోజున యూనివర్శిటీ ఒకటి పెడుతున్నాము.

రెండవది – వాటర్ రిసోర్సెస్ యూనివర్శిటీ. ఈనాడు నీటి గురించి ఎన్నో బాధలు ఉన్నాయి. దానిని ప్రభుత్వం ప్రతిష్టగా తీసుకున్నది. ఇక్కడ కూడా ఒకరిద్దరు పట్టిసీమ గురించి మాట్లాడారు. అది రాదని కూడా మాట్లాడారు. కానీ, ఇది ఒక రికార్డ్ అని నేను చెబుతున్నాను. పోలవరం జాతీయ ప్రాజెక్టు. పోలవరం ప్రాజెక్టు రావడానికి దగ్గర దగ్గర మూడు, నాలుగు సంవత్సరాలు పడుతుంది. దానికోసం మనం ఎంత కష్టపడినా దానికి డబ్బులు రావాలి, ప్రాజెక్టు కట్టాలి, రీహాబిలిటేషన్ చేపట్టింది. 220 ట్రైబల్ గ్రామాలను మనం రీహాబిలిటేట్ చేయాలి. వాళ్ల పొలానికి గాను మనం పొలం కొనివ్వాలి, ఇళ్లు కట్టివ్వాలి అదే విధంగా వాళ్లు కూడా అడవిని నమ్ముకుని అటాచ్‌మెంట్ పెంచుకున్నారు. మరి వాళ్లను

తీసుకురావాలంటే అన్ని విధాలుగా కన్విన్స్ చేసి వాళ్లు కూడా ఆనందంగా ఉండేట్లు చూడాలి. ఆ విధంగా ప్రాజెక్టు ముందుకు పోవాలి. ఇటువంటి సమయంలో రైట్ మెయిన్ కెనాల్ 60, 65 శాతం పూర్తి చేశారు. కానీ, నూరు శాతం పూర్తి చేయలేదు. సుమారు 1750 ఎకరాలు కోర్టులో డిస్ప్యూట్ పెట్టుకుని కూర్చున్నారు. అది కూడా పూర్తవలేదు. సరే, నేను ఆలోచించి రాయలసీమకు నీళ్లు లేవని బాధ కలిగి పులివెందుల ప్రాంతానికి 2 టిఎంసిల నీళ్లిస్తే, బత్తాయి తోటలు కాపాడుకున్నాము. లేకపోతే ఆ తోటలు ఎండిపోయేవి. హార్టీకల్చర్ విషయంలో మనం ఒక్క విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. ఒక్క సంవత్సరం తీవ్రమైన ఎండలు ఉండి నీళ్లు లేకపోతే 5, 10, 20 సంవత్సరాల పాటు పండిన పంట ఒక్కసారిగా ఎండిపోతుంది. మళ్లీ కొత్తగా మొక్కలను పెట్టుకోవాలి. అందుకోసం ఎంతైనా ఫరవాలేదు, ట్రాన్స్‌పోర్టేషన్ ఇస్తానని నేను చెప్పాను. ఒక ఎకరానికి రూ.2,000 ఖర్చు అవుతుంది. అయినా ఫరవాలేదు ఇస్తానని చెప్పి మనం ముందుకు వెళ్లాము. కొంతవరకు ఆ పంటలను కాపాడుకున్నాము. నీళ్లు ఇచ్చాము. ఏదైతేనేమి పట్టిసీమను పూర్తి చేశాము. ఇదొక చరిత్ర. అందరూ గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. భారతదేశంలో మరెక్కడైనా ఇటువంటిది జరిగితే చెప్పండి నేను కరెక్ట్ చేసుకుంటాను. ఈ సైజు ప్రాజెక్టు 365 రోజులలో పూర్తి చేసిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుంది.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి సభ్యుల హర్షధ్వానాలు)

దీనివల్ల 80 టిఎంసిల నీళ్లు వస్తాయి. దారిలో streams ఉన్నాయి. వరుసగా రామిలేరు, తమ్మిలేరు, ఎర్రకాలువ, బుడమేరు ఇవన్నీ ఉన్నాయి. ఆ నీళ్లన్నింటినీ వదిలిపెట్టి, వాటిని కూడా తీసుకువచ్చి పంటలకు ఉపయోగించే పరిస్థితి వస్తుంది. ఈ సభలో సభ్యులకు అనుమానం రాదనుకుంటాను. కానీ, అసెంబ్లీలో ఎన్నిసార్లు చెప్పానో తెలియదు. స్టోరేజి లేదు సముద్రంలోకి వెళ్లిపోయాయని అక్కడ అంటున్నారు. నేను మొదటినుండి చెబుతున్నది ఒక్కటే. 100 రోజులు ఫ్లడ్ వస్తుంది. జూన్ నుండి మొదలవుతుంది. ఆ నీళ్లను లిఫ్ట్ చేస్తాము. ఆ లిఫ్ట్ చేసిన నీటిని కృష్ణా డెల్టాకు తీసుకువస్తే, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కారంచేడు ప్రాంతాలలో పంటకు నీరిస్తాము. వాళ్లు వాడే నీళ్లు 175 టిఎంసిలు వాడేవారు. ఈసారి తగ్గించాము. ఎంత మినిమమ్ వాడినా గానీ ఖరీఫ్‌కి 130, 140 టిఎంసి నీళ్లు కావాలి. మనం తీసుకువచ్చేది 100 టిఎంసి నీళ్లు. మిగిలినవి సప్లిమెంట్ చేసుకోవాలి. ఎక్కువ వస్తే ఇస్తాము. పైన వచ్చే శ్రీశైలంలో నీళ్లు ఆపుకుంటే అక్కడ నుండి రాయలసీమకు, గాలేరు-నగరి, హంద్రీనీవా, అలాగే గండికోట, ముద్దనూరు రిజర్వాయర్స్‌కు నీళ్లు పంపించేందుకు అవకాశం ఉంటుంది. ఒక్కొక జిల్లాలకు చూసుకుంటే కడప జిల్లాలో 60 టిఎంసిలు పెట్టుకోవచ్చు. అనంతపురానికి 40,50 టిఎంసి నీళ్లు పెట్టవచ్చు. చిత్తూరులో 30, 40 టిఎంసిల నీళ్లు పెట్టవచ్చు. నెల్లూరుకు 150 టిఎంసిలు, సోమశిల, కండలేరు రెండింటిలో నీళ్లు నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ఆ నీటిని ఈ విధంగా డైవర్ట్ చేసి మనం నీటిని అన్ని జిల్లాలకు పంపించవచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం మనకు తెలంగాణాకు కంబైన్డ్ ప్రాజెక్టు. ఇక్కడ నీటిని ఉంచుకోగలిగితే పులిచింతలకు 40 టిఎంసిల నీళ్లు పంపిచవచ్చు. పులిచింతల మన ప్రాజెక్టు గానీ, అందులో వచ్చే పవర్ మాత్రం తెలంగాణా వైపు ఉంది. వీటన్నింటినీ మనం పూర్తి చేసుకోగలిగితే చేసుకోగలిగితే రెండు, మూడు సంవత్సరాలు నీళ్లు ఉండే అవకాశం ఉంది.

మా ప్రభుత్వం కొత్తగా ఒక ప్రోగ్రామ్‌ని చేపట్టింది. డా. గేయానంద్ గారు ఎప్పుడూ రాయలసీమ గురించే మాట్లాడుతుంటారు. చాలా సంతోషం. రాయలసీమ గురించి మనం పేద అరుపులు అరుస్తున్నాం. బాధ పడుతున్నాం. Genuine గా బాధ పడుతున్నాము. కాదనడం లేదు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందిపడుతున్నాము. మా కేశవ్ అయితే మా జిల్లా ఎడారిగా మారిపోతోందని

అంటాడు. ఎడారిగా మారిపోతోందని మనం ప్రేక్షకులుగా ఉండేందుకు వీలు లేదు. ఈ రోజు రాయలసీమకు నీళ్లిస్తే, కోస్తా జిల్లాలు కూడా రాయలసీమతో పోటీ పడలేవు. ఎందుకంటే, రాయలసీమ బ్రహ్మాండమైన హార్టీకల్చర్ హబ్‌గా తయారవుతుంది. ఎకరానికి రెండు, మూడు లక్షలు సంపాదించుకునే అవకాశం వస్తుంది. అక్కడ నీళ్లు కావాలి. నీళ్లు వస్తే ఏదైనా సాధ్యమే.

రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తయారు చేయాలి. ఇది వినడానికి బాగానే ఉంది, సాధ్యమా! అనే అనుమానాలు చాలామందికి ఉన్నాయి. ఇందులో ఎటువంటి అనుమానాలు అవసరం లేదు, అనుకుంటే జరుగుతుంది. అయితే, అందరూ అనుకోవాలి. అనుకోకపోయినా జరిపిస్తాము. దీనికి నదుల అనుసంధానం అవసరం. మొదటిది పట్టిసీమ ద్వారా 80 నుండి 100 టిఎంసిల నీళ్లు వస్తాయి. 100 టిఎంసిల నీటిని కరవు ప్రాంతాలలో ఉపయోగిస్తాము. పోలవరం పూర్తయితే, సముద్రంలోకి పోయే నీళ్లు అటు విశాఖపట్టణానికి తీసుకువెళతాము, ఇటు కృష్ణాకు తీసుకువస్తాము, దీని నుండి మనం ఇంకా ప్లాన్ చేసుకుని పెన్నాకు లింక్ చేస్తే ఇంకా మేలు జరుగుతుంది. కృష్ణా నుండి పెన్నాకు నీటిని తీసుకుపోతే సోమశిల, కండలేరుకు పూర్తిగా నీటిని ఇవ్వవచ్చు. అక్కడ నుండి నీటిని రాజంపేట వైపు లిఫ్ట్ చేస్తే హంద్రీ నీవా, గాలేరు నగరికి కూడా కనెక్ట్ చేసే అవకాశం ఉంటుంది. అప్పుడు అనుసంధానం పర్‌ఫెక్ట్‌గా అవుతుంది. మరోపక్క వంశధార నాగావళి లింక్‌ను ఎస్టాబ్లిష్ చేయగలిగితే శ్రీకాకుళం, విజయనగరం నూరు శాతం నీటిని వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. అయితే అధ్యక్షా, ఈ నీరు చాలా కాస్ట్లీ. ఆ విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. కానీ, అదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌కు uniform terrain ఉంది. బకింగ్‌హామ్ కెనాల్ ఉంది. కాకినాడ నుండి బయలుదేరి పాండిచ్చేరి వరకు తీసుకెళ్లాము. అంతవరకు నీళ్లు పోవడానికి యూనిఫార్మ్ లెవల్స్ పర్మిట్ చేస్తాయి. కొద్దిగా అటూ ఇటూ ఉన్నా, లెవల్స్ పర్మిట్ చేసే పరిస్థితి ఉన్నది. ఈరోజు మనం గ్రావిటీతో నీటిని తీసుకువెళ్లగలిగితే, సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీకి స్మాల్ లిఫ్ట్ పెట్టి నీళ్లిచ్చే అవకాశం వస్తుంది. వీటికి ఎస్టిమేట్స్ తయారు చేస్తున్నాము. అయితే, నీళ్లు లిఫ్ట్ చేయాలంటే ఎక్కువ ఖర్చవుతుంది కాబట్టి భగవంతుడు మనకు వర్షపు నీటిని ఇచ్చాడు. ఆ నీటిని మనం భూగర్భ జలాలుగా మార్చుకోగలగాలి. ప్రపంచమంతా అది జరిగింది. ఈ సంవత్సరం మనం పిలుపునిచ్చాము. గత సంవత్సరం వచ్చిన మేజర్ సమస్యేమిటంటే మనమంతా ఉదాసీనంగా ఉన్నాము. దానివల్ల సమస్య వచ్చినప్పుడు అంతా బాధపడుతున్నాము. మళ్లీ అవసరం వచ్చినప్పుడు మాత్రం మనం పనిచేయకుండా మానేస్తున్నాము.

మ.01.50

గత సంవత్సరంలో అన్ని జిల్లాలకంటే చిత్తూరు జిల్లాలో భూగర్భజలాలు అతి తక్కువగా ఉన్నాయి. దాదాపు 10 లేదా 12 సంవత్సరాల నుంచి వర్షాలు పడలేదు. దానివల్ల చాలా సమస్యలు వచ్చాయి. సుమారు 33 మీటర్ల లోతుకు నీరు వెళ్లిపోయింది. త్రాగడానికి కూడా నీళ్లు దొరకని పరిస్థితిలో ఎవరు అక్కడకు వెళ్లినా మాకు నీరు లేదండీ, మీరు మాకు ఏమీ ఇవ్వనవసరం లేదు, నీరు ఇవ్వండి అనే పరిస్థితిలో వారు ఉన్నారు. Cascading of tanksను కనెక్ట్ చేశాము. చెరువుల్లో పూడికలను తీశాము. అక్కడ కొన్ని చెక్‌డ్యామ్‌లను నిర్మించాము.

అధ్యక్షా, ప్రకృతి అనేది ఎంత బలమైనదంటే, పోయినసారి సోమశిల, కండలేరుకు నీటిని తీసుకువచ్చాము, పంట బాగా పండింది. ఈ సంవత్సరం నీరు లేదు, ఇంక మీరు పంటను వేయలేరు, ఏదైనా dry crop వేసుకోవాలని చెప్పి dry crop కోసం విత్తనాలను కూడా పొజెషన్ చేశాము. All of a sudden వర్షాలు వచ్చాయి. లోకల్ క్యాచ్‌మెంట్ ఏరియాలో సోమశిల, కండలేరు ప్రాజెక్టులు ఫుల్

అయ్యాయి. అదేమాదిరిగా, కడప, చిత్తూరుకు కూడా ఈ వర్షం రావడంతో మొత్తం అన్ని చెరువులకు నీళ్లు వచ్చాయి. చిత్తూరులో 33 మీటర్ల లోతు ఉన్నటువంటి భూగర్భజలాలు 8 మీటర్ల వరకూ వచ్చాయి. ఇది ఒక చరిత్ర. దాదాపు 25 మీటర్ల ఎత్తుకు నీరు పెరిగింది. ఆవిధంగా పెరిగిన తర్వాత ఈరోజు చిత్తూరు జిల్లాలో బాగా పంటలు పండే అవకాశం వచ్చింది. People are very happy. చెరువులు తెగిపోతాయనే భయంతో ఒక పిలుపునిస్తే, అక్కడకు వెళ్లి రాత్రులు పడుకుని ఇసుక బస్తాలు మొదలైనవన్నీ పెట్టుకుని వారు కాపాడుకునే పరిస్థితికి వచ్చారు. దీనిపై నేను ఆలోచించింది ఏమిటంటే, మనం చేసే అన్ని కార్యక్రమాల వల్ల వర్షాకాలం కంటే ముందు రాష్ట్రంలో -8 మీటర్లలో ఉండాలి. వర్షాకాలం తర్వాత -3 మీటర్లలో ఉండాలి. ఇది సాధ్యమేనా అని కొంతమందికి అనిపిస్తుంది. ఇది సాధ్యం. దానికోసమే మేము ఈరోజు ఆలోచించి దాదాపు 10 లక్షల నీటికుంటలు తవ్వడానికి శ్రీకారం చుట్టడం జరిగింది. మొన్ననే ప్రధానమంత్రి గారు 5 లక్షలు నీటికుంటలు అని అన్నారు. కాదు, ఆంధ్రప్రదేశ్‌లో మనం 10 లక్షల నీటికుంటలు తవ్వాలని ఒక కార్యక్రమాన్ని రూపొందించుకున్నాము. అనంతపురంలో ఈ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. సైజును కూడా ఇచ్చాము. 5X5X2, 8X8X2, 10X10X2 అక్కడ పరిస్థితిని బట్టి, భూమిని బట్టి వాళ్లను తవ్వుకోమన్నాము. ఎండాకాలం కాబట్టి నీటికోసం మధ్యాహ్నం పనిచేయలేరు. ఉదయం, సాయంత్రం పనిచేసుకోమని చెప్పాము. భూమిగానీ గట్టిగా ఉంటే, ట్యాంకర్లతో నీటిని తీసుకువచ్చి అవసరమైతే అక్కడ తడిచేస్తే, భూమి మెత్తబడుతుంది, ఆ రకంగా చేయాలని చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చాము. ఇవి recharge wellsగా కూడా పనిచేస్తాయి. అక్కడ పడిన వర్షపునీరు వెళ్లిపోకుండా ఆ నీళ్లు ఈ కుంటలలోకి వస్తే, ఆ కుంటలు recharge wellsగా పనిచేస్తే, ఆటోమేటిక్‌గా భూగర్భజలాలు పెరుగుతాయి.

అధ్యక్షా, రాయలసీమలో వచ్చిన సమస్యను మీరు చూస్తే, పంటంతా చేతికి వస్తుంది, 15 లేదా 20 రోజుల్లో two dry spells వస్తాయి. వీటివల్ల పంటంతా ఎండిపోతుంది. వేరుశనగ పంట మొత్తం పోతుంది. దానితో పెట్టిన పెట్టుబడి మొత్తం పోతుంది. గత సంవత్సరం కూడా సుమారు రూ. 650 కోట్ల నుంచి రూ.700 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే పరిస్థితికి వచ్చాము. గతంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఉండేది కాదు. గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2000 సంవత్సరానికి ముందు నేను అనంతపురం జిల్లా వెళ్లినపుడల్లా అడుగుతూ ఉంటే, ఇన్‌పుట్ సబ్సిడీని ప్రకటించాము. ఇప్పుడు మేము rain-gun అనే ఒక కాన్సెప్ట్‌ను తీసుకువచ్చాము. ఆ rain-gun అంటే, mobile sprinkler. పంట సంజీవని పథకం క్రింద ఎక్కడ నీటికుంటలు తవ్వుతున్నారో అక్కడ nearest point నుంచి ఒక పైపును పెట్టి, లిఫ్ట్‌చేసి ఇందులో నీళ్లను పెట్టడం, nearest pointలో నీళ్లు లేకపోతే ట్యాంకర్‌తో నీటిని తీసుకువచ్చి, ఈ నీటికుంటల్లో పెట్టి, ఆ నీరు కూడా ఇంకిపోతుందని అనుకుంటే, ఒక ప్లాస్టిక్ కవర్ వేస్తే, నీరు ఉంటుంది. రూ. 1000లు ఖర్చయినా ఈ rain-gunతో ఒకటి లేదా రెండుసార్లు తడిచేస్తే, సుమారు రూ. 15 వేల నుంచి రూ. 20 వేల విలువచేసే పంటను కాపాడుకుంటాము. పైలట్ ప్రాజెక్టు క్రింద 15 rain guns ప్రయోగాత్మకంగా చేస్తున్నాము. రాబోయే రోజుల్లో లక్ష ఎకరాల కోసం rain guns ఆర్డర్ చేస్తున్నాము. ఒకరోజు లక్ష ఎకరాలకు చేసినట్లయితే, 40 సార్లు మార్చుకుంటే, 40 లక్షల ఎకరాలంటే, ఒక ఎకరానికి ఒకసారి గానీ లేదా రెండుసార్లు గానీ లేదా మూడుసార్లు గానీ లేదా నాలుగుసార్లు గానీ, లేదా అసలు తడి చేయవలసిన అవసరం కూడా లేకపోవచ్చు. సగటున రెండుసార్లు ఒక ఎకరాన్ని తడిచేస్తే, సుమారు 20 లక్షల ఎకరాల పంటను మనం కాపాడుకునే పరిస్థితి వస్తుంది. ఈ విధంగా పంటను కాపాడడంలో భారతదేశంలోనే మనం వినూత్నంగా ఆలోచించడం జరిగింది.

అధ్యక్షా, మన రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా చేయాలంటే, దానికి రెండు మార్గాలున్నాయి. భూగర్భజలాలను పెంచడం, dry spell mitigation చేయడం, ఈ రెండు కార్యక్రమాలు చేయగలిగితే,

చాలావరకూ ఉపయోగపడుతుంది. దీనిపై అనునిత్యం రీసెర్చి చేయడానికి నేను చెప్పినటువంటి water resource university పనికివస్తుంది. దానిపై రీసెర్చి చేసి ప్రపంచంలోనే best practices తీసుకురావడం, నీటిని కనెక్ట్ చేయడమే కాకుండా పొల్యూషన్ కూడా లేకుండా చేయాలి. నేడు మనం అన్ని అర్బన్ ప్రాంతాల్లో కూడా చూస్తున్నాము. ఎంత బాధ కలుగుతుందంటే, పైన ఒక పట్టణం ఉంటుంది, అక్కడ నుంచి నీరు వెళుతుంది, ఆ drain water అంతా ఈ కాలువల్లోకి వదలిపెడతారు. క్రిందివాళ్లు ఆ మురికినీరు త్రాగుతున్నారు. అదంతా చూస్తే, మనం భరించలేము. మీరు తెనాలికి వెళ్లినా, విజయవాడకు వెళినా, ఏలూరుకు వెళ్లినా, రాజమండ్రికి వెళ్లినా, ఎక్కడికి వెళ్లినా చాలా భయంకరమైన పరిస్థితి ఉంది. వాటన్నింటినీ కూడా ప్రక్షాళన చేయవలసిన అవసరముంది. వీటన్నింటినీ చేయడానికి మనం శ్రీకారం చుట్టాము.

అధ్యక్షా, మూడవది, హాస్పిటాలిటీ. Today, tourism is the main sector. ప్రపంచంలో ఎక్కడ చూసినా టూరిజం వల్ల ఉద్యోగాలు పెరుగుతున్నాయి, ఆదాయం పెరుగుతోంది, ఎకనమిక్ యాక్టివిటీ పెద్దఎత్తున జరుగుతోంది. మన రాష్ట్రంలో అదృష్టవశాత్తూ, best temples ఉన్నాయి. ఒక్కొక్కసారి దూరదృష్టితో ఆలోచించిన innovative ideas ఎంతో బాగా పనిచేస్తాయి. ఉదాహరణకు, తమిళనాడులో దేవాలయాలకు ఆదాయం తక్కువ. ఎందుకంటే, వారు దేవాలయంలో డబ్బులు వేయడానికి పళ్లెం పెడతారు. భక్తులు వేసిన డబ్బంతా పూజారులకు వెళుతుంది. మనవద్ద హుండీ సిస్టమ్ పెట్టారు. హుండీలో వేసిన డబ్బులు దేవుడికి వస్తాయి. ఈ ఒక్క నిర్ణయంతో నేడు వేంకటేశ్వరస్వామి దేశంలోనే కాదు, ప్రపంచంలో ఉన్న అందరి దేవుళ్లలో నెంబర్ వన్ దేవుడిగా, అత్యంత ధనవంతమైన, శక్తివంతమైన దేవుడిగా తయారయ్యారు. ఆదాయం బాగా వస్తోంది, నిర్వహణ మరియు పరిశుభ్రత కూడా చాలా బ్రహ్మాండంగా చేయడం జరుగుతోంది. పెద్దవాళ్లు పెట్టినపుడు చాలా బాగా పెట్టారు, ఏడు కొండలపైన దేవాలయం నిర్మాణం, లొకేషన్ లాంటి వినూత్నమైన ఆలోచనలు మన పెద్దలు అప్పట్లో చేశారు. దానివల్ల మనకు నేడు రూ. 10 వేలకోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయి. దాదాపు రూ. 100 కోట్లకు పైగా అన్నదానం కోసం డబ్బులు వచ్చాయని ఈరోజు పేపర్‌లో కూడా చదివాను. దానిద్వారా లక్షమందికి భోజనం పెట్టవచ్చు. గతంలో నేను ఉన్నప్పుడు ప్రాణదానం కూడా పెట్టాము. ఆ ప్రాణదానానికి కూడా దాదాపు రూ. 350 కోట్లు అయింది. భవిష్యత్తులో రూ. 1000 కోట్లు అయితే, దాదాపు రూ. 100 కోట్లు వడ్డీ వస్తుంది. ఇలాంటి కాన్సెప్ట్‌లతో మనం ముందుకు పోతున్నాము.

అధ్యక్షా, Srisailam temple is one of the best temples and powerful God is there. అక్కడ వాస్తు మొదలైన వాటికోసం నేను రెవ్యూచేస్తే, నాకు తెలియకుండా కొంతమంది ఉత్తర భారతదేశానికి చెందిన వి.ఐ.పి.లు శ్రీశైలం రావాలని అడుగుతున్నారు. మనకు ఆ ప్రాముఖ్యత గురించి తెలియదు గానీ బయటివారు ఆ దేవాలయం ప్రాధాన్యతను గుర్తించి వస్తున్నారు. శ్రీశైలంలో ఉన్న దేవాలయం చాలా మంచి దేవాలయం. ఆ దేవాలయాన్ని బాగా అభివృద్ధి చేస్తే one of the best temples గా తయారవుతుంది. ఆ దేవాలయానికి ఆదాయం కూడా ఎక్కువగా వస్తోంది. ఎకనమిక్ యాక్టివిటీ కూడా తయారవుతోంది. కాణిపాకం, శ్రీకాళహస్తి, అన్నవరం, సింహాచలం, కనకదుర్గ దేవాలయం లాంటి దాదాపు ఏడెనిమిది ప్రాముఖ్యం కలిగిన దేవాలయాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. అన్నింటికంటే ఆదాయం ఎక్కడ ఎక్కువగా పెరుగుతుందంటే, దేవాలయాల్లోనే పెరుగుతోంది. మన ఆదాయం 11 శాతం అయితే, దేవుళ్ల ఆదాయం 27 శాతం వృద్ధిరేటు ఉంది. కానీ, కమ్యూనిస్టులు దానిని నమ్మరు.

శ్రీ ఎం.వి.యస్.శర్మ (మైకు లేకుండా): సార్, ఆ ఆదాయం కూడా ప్రజలు ఇచ్చేదే.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అవును వారు ఆ పవర్ ఉంది కాబట్టి ఇస్తున్నారు. అది నమ్మరు. కానీ, ఇంట్లో అయితే నమ్ముతారు కానీ, బయటకు వస్తే వారు నమ్మరు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (మైకు లేకుండా): సార్, ఇది కర్మభూమి కదా?

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఇది కర్మభూమి కాదు, ప్రపంచం మొత్తం కూడా నమ్మకంతోనే ముందుకు పోతూ ఉంది, దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలి. ఇది ధర్మభూమి, పుణ్యభూమి, కావాలంటే కర్మభూమి అని కూడా అనుకోవచ్చు. అది వేరే విషయం.

మిస్టర్ ఛైర్మన్: ఇక్కడ అందరూ దర్శించుకున్న వారే ఉన్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, కమ్యూనిస్టులు మాత్రం లోపల దర్శిస్తారు, బయట మాత్రం దర్శించరు. వారు సిద్ధాంతపరంగా పోతున్నారు. దానిని నేను తప్పుపట్టను. కానీ, వారి కుటుంబాల్లో కూడా మార్పు వచ్చింది. నేను ఏమి చెబుతున్నానంటే, ప్రపంచంలో ఎక్కడ చూసినా నమ్మకం మీద ముందుకు పోతున్నారు. ఒక శాస్త్రవేత్త ఏదో ఒక పరిశోధన చేసి, చివరకు భగవంతుడి దగ్గరకు వచ్చి నేను చేసిన ప్రయోగాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరుకుంటాడు.

మ. 2.00

ఏమతంలోనైనా సరే నమ్మకమే ఉంటుంది. ఒక్కోసారి ఆ నమ్మకమే వేరేవిధంగా కూడా పోతుంది. అది వేరే విషయం. అయితే ఆ నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. నువ్వుకానీ ఇంతమందిని చంపేస్తే నేరుగా దేవునిదగ్గరకు వచ్చేస్తావని చెప్తున్నారు. అక్కడ ఘర్షణలు చేయడంకోసం అలా చెప్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: స్వామికూడా ప్రేమతోటి ధర్మయుద్ధంచేస్తే ఆశీర్వదిస్తాడు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మధ్యలో ఇంటర్‌ప్రెటేషన్ చేసేవాళ్ళు వేరేగా చేస్తున్నారు. దేవుడు ఎక్కడా చెప్పలేదుకానీ ఇంటర్‌ప్రెటేషన్ చేసేవాళ్ళు మాత్రం దేవుడికి కూడా ఓనర్‌షిప్ ఇవ్వాలని చూస్తారు. ఒక దేవుడు గొప్ప అని, ఒక మతం గొప్ప అని లేనిపోని అరాచకాలు సృష్టించ డానికి అవకాశముంటుంది. ఏదేమైనా మన రాష్ట్రంలో కొన్ని అందమైన ప్రాంతాలు, బీచ్‌లు ఉన్నాయి. సింగపూర్ దేశాన్ని పరిశీలిస్తే ఆ దేశమంతా కలిసి మొత్తం 750 స్క్వేర్ కిలోమీటర్లు మాత్రమే. అందులో సముద్రం నుంచి రిక్లమేషన్ చేసింది 170 స్క్వేర్ కిలోమీటర్లు. వాళ్ళకు మట్టికూడా లేదు. కాబట్టి వేరే దేశాలనుంచి మట్టిని దిగుమతి చేసుకున్నారు.

శ్రీ పయ్యావుల కేశవ్(స్థానిక సంస్థలు – అనంతపురం): ఇండోనేషియా నుంచి మట్టి తెచ్చుకున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఇండోనేషియా నుంచి మట్టి తీసుకొచ్చి దానితో అక్కడ దేశాన్ని ఏర్పాటుచేసుకున్నారు. దుబాయిలో అయితే సముద్రంలోనే హోటల్స్ కట్టారు. మన భారతదేశంలో మాత్రం చాలా అందమైన ప్రదేశాలున్నాయి. కానీ పర్యావరణానికి చెందిన కొంతమంది మాత్రం ఇక్కడేమీ అభివృద్ధి జరగకూడదంటారు. చివరికి విశాఖపట్నం మురుగునీరంతా సముద్రంలోకే పోతోంది. దానిగురించి మాట్లాడరు. ఎక్కడచూసినా ఒక పట్టణమనేది ఉంటుంది. ఆ పట్టణానికి సంబంధించిన మురుగునీరు ఎక్కడికెళ్తుందనే విషయం గురించి మాత్రం మాట్లాడరు. కానీ అక్కడున్న బీచ్‌కివెళ్ళి ఎవరైనా ఎంజాయి చేయాలంటే మాత్రం వీల్లేదని అడ్డంపడే పరిస్థితి వస్తోంది.

ఎక్కడైనా కూడా పర్యాటకరంగానికి చాలా ప్రాధాన్యత ఉంది. మనవాళ్ళు విదేశాలకు వెళ్ళి మూడు, నాలుగు, అయిదు రోజులు అక్కడే ఉంటూ లక్షల రూపాయలు ఖర్చుపెడ్తున్నారు. పర్యటించాలంటే మనవద్ద అందమైన కొండప్రాంతాలున్నాయి. ఎకో టూరిజం కూడా అభివృద్ధి చేయవచ్చు. గండికోట వంటి ప్రదేశాలు చాలా బాగున్నాయి. వాటిని ఉపయోగించుకోవాలి. మనవద్ద ఉన్న హిస్టారికల్ మాన్యుమెంట్స్ ఇంకెక్కడా లేవు. నేను ఒకసారి స్పెయిన్‌కు వెళ్తే అక్కడి వాళ్ళు ఒక పర్యాటక ప్రాంతానికి తీసుకెళ్ళి చిన్న రాయిని చూపించి దాని చరిత్ర అంతా చెప్తూ వచ్చారు. అక్కడ ఇంకేమీ కనబడలేదు. అదేవిధంగా ఇటీవల ఒక ప్రదేశానికి వెళ్తే ఎప్పుడో బ్రిటీషు రాణి అక్కడికి వచ్చి కూర్చుందని, ఆ ప్రదేశాన్ని పర్యాటక ప్రాంతంగా చేశారని తెలిసింది. వీటన్నింటినీ చూస్తే వాటికి చారిత్రాత్మకమైన ప్రాముఖ్యతను సృష్టిస్తున్నారని తెలుస్తుంది.

లండన్ మ్యూజియంలో అమరావతి గ్యాలరీ ఒకటి ఉంది. నేను అక్కడకు వెళ్ళినప్పుడు అక్కడ రెండు గ్యాలరీలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చినట్లు ఆ మ్యూజియం హెడ్ చెప్పారు. ఒకటేమో గ్రీస్ గ్యాలరీ, మరొకటి అమరావతి గ్యాలరీ. ఆ గ్యాలరీలో అమరావతి రాయి అనే ప్రత్యేకమైన రాయి ఉంది. ఆ రాతిమీద ఒక పక్క బుద్ధుని చూపించారు. అయితే ఆనాటి నమ్మకమేమంటే బుద్ధుని ఫోటోతో బుద్ధిజం ప్రమోట్ చేయకూడదు కాబట్టి ఆ రాయిమీద బుద్ధుని కాళ్ళు వేసి చూపించారు. ఒక 200, 300 సంవత్సరాలైన తరువాత అదే రాతికి ఇంకొకపక్క బుద్ధునిరూపంతో కూడిన బొమ్మవేశారు. అంటే తదనంతర పరిస్థితుల్లో వాళ్ళు వాళ్ళ పద్ధతిని మార్చుకుని బుద్ధిజాన్ని మళ్ళీ ప్రమోట్ చేశారు. దానికి గుర్తుగా ఆ రాతిమీద బుద్ధుని బొమ్మవేశారు. అమరావతి గ్యాలరీని ప్రత్యేకమైన గ్యాలరీగా పరిగణిస్తూ ప్రత్యేకంగా ఎయిర్ కండీషన్, రక్షణ వంటి సౌకర్యాలను కల్పించారు. ఇది చరిత్రకు సంబంధించిన అంశం కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ అమరావతి గ్యాలరీని ఏ మాత్రం డ్యామేజీ కానివ్వమని చెప్పారు. ఆ గ్యాలరీవద్ద అమరావతి ఫోటోవేసి మ్యాపు పెట్టి అందులో వాళ్ళు మెన్షన్ చేసింది Amaravathi is the gateway for South East Asian Countries and also for Sri Lanka but, not Chennai or Kolkata. That is the history. మొన్న మేము వెళ్ళిన రోజునే ఒక స్థూపాన్ని చూపించారు. ఆ స్థూపంలో గత 750 సంవత్సరాలకంటే ముందు రాణి రుద్రమదేవి పుట్టినరోజు, పట్టాభిషేకం చేసిన సందర్భం వంటివి స్పష్టంగా పొందుపరిచి ఉంది. అంటే మనదేశంలో ఉన్న ఇలాంటి చరిత్రాత్మకమైన స్థలాలను కూడా మనం ఉపయోగించుకోలేకపోతున్నాము.

వీటన్నింటినీ ప్రమోట్ చేయడంకోసం నేను జపాన్‌కు, చైనాకు వెళ్తే జపనీస్, చైనీస్ కూడా అమరావతి ప్రాముఖ్యతను గురించి చెప్పారు. Nagarjuna promoted Buddhism from Andhra Pradesh but, not from any other places. అంటే ఇది నాకు న్యూస్ అయ్యింది. ఈ విషయాలన్నీ మన టూరిజంవాళ్ళుకానీ, మన ఆర్కియాలజీ వాళ్ళుకానీ చెప్పలేదు. అమరావతి గ్యాలరీకి బ్రిటీష్ మ్యూజియానికి వెళ్తే వాళ్ళు చెప్తున్నారు. మావద్ద రీసెర్చ్ పుస్తకాలన్నీ ఉన్నాయి. అమరావతి నుంచి

బుద్ధిజం విదేశాలకు వచ్చిందనీ, ఈ విషయంలో మావద్ద స్పష్టమైన ఆధారాలున్నాయని చెప్తున్నారు. We are re-discovering our legacy. That is where we are today and I am also very happy for that. వాటన్నింటినీ చూసినప్పుడు మనం చేస్తున్నపని సరైనదే అనే దృఢత్వం వచ్చింది.

వీటిని అభివృద్ధి చేయాలంటే హాస్పిటాలిటీ యూనివర్సిటీ ఏర్పాటుచేసి, దానిని స్పెషలైజ్ చేయడం, గైడ్స్‌ను తయారుచేయడం, మంచి హోటల్స్ తీసుకురావడం వంటివి చేయాలనుకున్నాము. సాధారణంగా ఒక నాలుగురోజులు ఆనందంగా గడపడానికి అతిధులు వస్తారు. అలా వచ్చినవారు విపరీతంగా ఖర్చుపెడతారు. అలాంటి వాతావరణం కల్పించడానికి హాస్పిటాలిటీ యూనివర్సిటీని నెలకొల్పుతాం. రెండోది లాజిస్టిక్స్. ఒక పక్క పోర్టు, ఎయిర్‌పోర్ట్స్, రహదార్లు, రైల్వేలైన్లను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. మొన్న కేంద్రప్రభుత్వం నాలుగు Rail Logistics Hubsకు, మూడు ఫ్రైట్ కారిడార్స్‌కు ప్రతిపాదన చేశారు. అందులో one is Chennai to Delhi via Vijayawada and then Nagapur. రెండవది విజయవాడ నుండి ఖరగ్‌పూర్ వయా విశాఖపట్నం. మూడవది ముంబాయి నుండి ఖరగ్‌పూర్ వయా నాగపూర్. వీటిలో మన రాష్ట్రంనుంచే ఎక్కువగా కవర్ అవుతోంది. నాగపూర్‌కంటే ముందే రాయపూర్. రాయపూర్ నుంచి ఒక్క కనెక్టివిటీకానీ విశాఖపట్నం తీసుకువస్తే ఢిల్లీకి ప్రత్యామ్నాయ మార్గం వస్తుంది.

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అరవింద్ పనగారియా మాట్లాడుతూ మరొక షాంఘై అయ్యే అవకాశం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ఉందన్నారు. అంతపెద్ద అవకాశాలున్నాయి. అంతపెద్ద అవకాశాలున్నాయి కాబట్టి నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ మాట్లాడారు. ఇక్కడికొచ్చి ప్రజంటేషన్ ఇచ్చారు. నేను కూడా ఆ ఉద్దేశంతోనే ఉన్నాను. మనకు మంచి పోర్టులున్నాయి. అందుకే లాజిస్టిక్ యూనివర్సిటీని ఒకదానిని నెలకొల్పాలనుకున్నాము.

మనం స్పోర్ట్స్ విషయంలో చాలా వెనుకబడి ఉన్నాము. ఇక్కడ ఉపాధ్యాయ నియోజకవర్గ సభ్యులున్నారు. మీరు వ్యాయామం చేస్తున్నారో లేదో నాకైతే తెలియదు. మీరు కూడా వ్యాయామాన్ని మరిచిపోయారు. అందుకే ఫిజికల్ లిటరసీ తీసుకొస్తున్నాను. ఇందులో వంద శాతం లిటరసీ రావాలి. రెండవది కంప్యూటర్ లిటరసీ కూడా వందశాతం రావాలి. మూడవది ఫిజికల్ లిటరసీ రావాలి. ఏదో పిల్లలదగ్గర వ్యాయామం చేయించడం కాదు. మీరుకూడా వ్యాయామం చెయ్యాలి. మనం వ్యాయామంచేస్తే ఒత్తిడి మాయమవడమేగాక క్రియేటివిటీ వస్తుంది. ఫిజికల్ ఫిట్‌నెస్ ఉంటుంది. పల్లెటూళ్లలో పొలం వద్దకు వెళ్ళి ఒక రౌండ్ తిరిగివస్తే బ్రహ్మాండంగా ఉంటుంది. మంచి గాలివల్ల ఆరోగ్యం బాగుంటుంది. ఆ పని చెయ్యరుకానీ ఇంట్లోకూర్చొని సైకిల్ తొక్కుతారు. ఇవాళ పల్లెటూళ్ళల్లోకూడా ఇంట్లో కూర్చొని సైకిల్ తొక్కుతున్నారు. ట్రెడ్‌మిల్ చేస్తే మోకాళ్ళు అరిగిపోతాయి.

స్పోర్ట్స్‌ను ఫిజికల్ లిటరసీగా ప్రమోట్ చేయాలనుకుంటున్నాం. మనదేశం 125కోట్ల జనాభా ఉన్న దేశం. కానీ ఒలంపిక్ గేమ్స్‌లో ఎక్కడో చివర్లో ఉన్నాము. Is it fair? దీనికి ఎవరు కారణం? మనమే కారణం. గతంలో బ్యాడ్మింటన్ ఛాంపియన్ గోపీచంద్‌కి నేను స్థలమిస్తే, దానిని ఉపయోగించుకుని ఈరోజు ప్రపంచలోనే మంచి ఆటగాళ్ళను తయారు చేస్తున్నారు. ఒక్క వ్యక్తే ఎంతోమంది మంచి ఆటగాళ్ళను తయారుచేసే పరిస్థితికి వచ్చారు. కాబట్టి మనం స్పోర్ట్స్‌పైన కూడా దృష్టి పెట్టాల్సిన అవసరముంది. అందుకే ఈ అయిదు యూనివర్సిటీలను కలిపి ఫంక్షనల్ యూనివర్సిటీస్‌గా, స్పెషలైజ్డ్ యూనివర్సిటీస్‌గా అభివృద్ధి చేస్తున్నాము.

మ.02.10

నేను మొన్న ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీ కాన్వొకేషన్‌కి వెళ్లినపుడు అక్కడికి సుమారు 50 దేశాల నుండి విద్యార్థులు వచ్చారు. వారిలో 30 శాతం మంది మన రాష్ట్రం వారే ఉన్నారు. వెల్లూరులోని విట్ యూనివర్సిటీకి వెళ్లినప్పుడు అక్కడికి కూడా సుమారు 50 దేశాల నుండి విద్యార్థులు రాగా, 30 శాతం మంది మన రాష్ట్ర విద్యార్థులే. మన న్యూ అమరావతికి ఒక టాప్ 10 యూనివర్సిటీలు వస్తే, ఎకనమిక్ యాక్టివిటి డెవలప్ అవుతుంది. వాటికి సంబంధించి కూడా బిల్లు తీసుకువచ్చాము. అది సభ్యులకు కూడా తెలుసు. అది కూడా అందరినీ కాకుండా NAAC accreditation ఉండి టాప్ 10 స్థానంలో ఉంటే, యూనిఫార్మ్ గైడ్‌లైన్స్‌లో వాళ్లకి ఇవ్వాలని అనుకుంటున్నాము. అదే భారత ప్రభుత్వం బిల్లు తీసుకువస్తే, ప్రపంచం మొత్తం అంటే స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫోర్డ్ వంటి యూనివర్సిటీల నుంచి వస్తారు. మొన్న నేను లండన్ వెళ్లినప్పుడు అక్కడ మన భారతీయుడైన బిల్‌మోడియాను కలిశాను. వారు ఒక యూనివర్సిటీ ఛాన్సలర్. వారి ఆధ్వర్యంలో ఒక బిజినెస్ స్కూల్ నడపబడుతోంది. వారు ప్రతి రెండు సంవత్సరాలకోసారి తిరుపతికి వచ్చి, వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నానని చెప్పారు. అయితే, ఆ టైమ్‌లో మనం కావాలంటే మన వెంకటేశ్వర యూనివర్సిటీకి వచ్చి ఎడ్యుకేషన్ ప్రమోట్ చేస్తానని, ఈ రెండు యూనివర్సిటీలతో ఎం.ఓ.యు చేసి, బెస్ట్ ఎడ్యుకేషన్‌ని ప్రమోట్ చేస్తానని చెప్పడం జరిగింది. ఈ మధ్య స్టాన్‌ఫోర్డ్, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్క్లీ యూనివర్సిటీ నుంచి రీసెర్చ్ కోసం మన ఆంధ్రయూనివర్సిటీకి వచ్చారు. ఇన్నొవేషన్ సెంటర్ క్రింద మన ఆంధ్ర యూనివర్సిటీని ఎస్టాబ్లిష్ చేశాము. ఈ విధంగా బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉంటే, అవన్నీ కూడా తీసుకు వస్తున్నాము.

అయితే, మనం ఇప్పటి వరకు ఉన్నత విద్య గురించి మాట్లాడుకున్నాము. మిగిలిన విద్య విషయానికి వస్తే, దానిలో కూడా నాణ్యత పెంచాలి. ఈరోజు పేదవారి కోసం ట్రైబల్స్‌కి సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ ఉన్నాయి. డబ్బులున్న వాళ్లందరూ చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ కాలేజీలకు వెళుతున్నారు. పేదవారు మాత్రం నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్నారు, వెల్ఫేర్ హాస్టల్స్‌లో ఉంటున్నారు. ఆ వెల్ఫేర్ హాస్టల్స్ గురించి మనం సభలో చాలా సార్లు చర్చించడం జరిగింది. మనం ఒకసారి వెల్ఫేర్ హాస్టల్స్‌కి వెళ్లి పడుకుంటే వాళ్ల పరిస్థితి అర్థమవుతుందని మనం ఒకరోజు అక్కడికి వెళ్లి పడుకుంటున్నాము. దాని వల్ల ప్రయోజనం ఉండడం లేదు. మనం వెళ్లొచ్చిన మరుసటి రోజు నుంచి యథావిధిగా అక్కడి కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఈ సంవత్సరం గిరిజన ప్రాంతాలలో ఉండే అన్ని హాస్టల్స్ రిప్లేస్ చేసి, రెసిడెన్షియల్ స్కూల్‌గా మార్చేస్తాము. నూటికి నూరు శాతం గిరిజన విద్యార్థులందరికీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తాము. మొత్తం ఆధునిక వసతులు కల్పించి, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తాము. అయోజనిక్ కండిషన్స్ క్రియేట్ చేస్తాము. ఎలక్ట్రానిక్ క్లాస్‌రూమ్స్ క్రియేట్ చేసి, డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేస్తాము. కంటెంట్‌గా ఇవన్నీ పెట్టి, వాటిని బెస్ట్ స్కూల్స్‌గా తయారు చేస్తాము. 3 సంవత్సరాల టైమ్ బౌండ్ పెట్టుకుని, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో ఉండే ప్రతి ఒక్కరిని రెసిడెన్షియల్ స్కూల్స్‌కి మార్చే బాధ్యత మేము తీసుకుంటాము. అవసరమైతే అదనంగా భవనాలను నిర్మిస్తాము. భారతదేశంలో మొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్స్‌ని గతంలో శ్రీ ఎన్.టి. రామారావు గారు తీసుకువచ్చారు. దానిని కూడా మేము ముందుకు తీసుకువెళతాము. ఈరోజు ఇంకా ఇలాంటి కాన్సెప్ట్‌లు తీసుకుని, సభ్యుల సహకారంతో టీచర్లందరినీ ప్రోత్సహించాలి. వారికి కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలి. పరీక్షలు కూడా పెట్టి విద్యానాణ్యతను పెంచాలి. అటెండెన్స్ ఇంప్రూవ్ చేయాలి. అలా చేయకపోతే మొత్తం ప్రైవేటు స్కూల్స్ అయిపోయినా ఆశ్చర్యం లేదు. అవసరమైతే విద్యార్థుల డిమాండ్స్ విషయం ఆలోచించాలి. తెలుగు భాష బోధనను

ఖచ్చితంగా ప్రైవేట్ స్కూల్స్‌లోపెట్టించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చేసి, రెండూ బ్యాలెన్స్ చేస్తే తప్ప, మన స్కూల్స్‌లో పేదపిల్లలు చదువుకునేందుకు ముందుకు వస్తారు. Parents are more concerned about the quality education for their children. తల్లిదండ్రులకు వారి పిల్లలు బాగా చదువుకోవాలనే కోరిక ఉంది. అలాంటి సందర్భంలో మనం విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది.

ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయంలో, ప్రతి స్కూల్‌లోనూ టాయ్‌లెట్స్ నిర్మాణం చేశాము. మేము వాటి మెయింటెనెన్స్‌ను డ్వాక్రా మహిళలకు అప్పగించాము. వాళ్లు ఎంతవరకు చేశారో మానటరింగ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బల్లలు లేక క్రింద కూర్చుని పరీక్షలు రాస్తున్నారు. ఇది చూసి నాకు చాలా బాధ కలిగింది. మన దగ్గర నిధులు లేకపోతే ముందుగా ఎవరైనా పెట్టుబడి పెడితే, రెండు సంవత్సరాలలో తిరిగి చెల్లిద్దామని, వెంటనే అలా చేయమని నేను మంత్రిగారికి చెప్పాను. అదేవిధంగా, కోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని సుమారు ఒక సంవత్సరంలో ఏర్పాటు చేస్తాము. సరిపోయినంతమంది ఉపాధ్యాయులను కూడా నియమిస్తాము. జూన్ నెలలోపు అంటే పాఠశాలలను ప్రారంభించే ముందే టీచర్లకు పోస్టింగ్ ఇచ్చి అన్నింటిని సిద్ధం చేస్తాము.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం: సార్, మొన్న మంత్రి గారు మీరు చూపించిన కన్సర్న్ గురించి చాలా సేపు వివరించారు. మా అందరి సలహాలు తీసుకోవడమే గాక, మీరందరూ ముందుకు వస్తారా అని కూడా మమ్మల్ని అడిగారు. ఆరుగురు ఎమ్మెల్సీలము కలిసి, ఎడ్యుకేషన్ విషయంలో మీరు ముందుండమన్నా ఉంటాము, లేదా మీరు ముందు ఉంటానంటే మేము మీ వెనుకే ఉంటామని చెప్పాము. అందులో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. నామోషీ అంతకన్నా లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మాకంటే మీరే ముందుండాలి.

డా. ఎ. ఎస్. రామకృష్ణ : సార్, మంత్రిగారు ఒక సంవత్సరంలోపు విద్యారంగంలో మార్పు తీసుకురాకపోతే, తన పోర్ట్‌ఫోలియో మార్చుకుంటానని సభాపూర్వకంగా తెలిపారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఒకవేళ ఆయన ఒప్పుకుంటే వారికి ఒక సవాలుగా వదిలి పెడదాము. అలా చేయకపోతే మీరన్నా, ఆయనన్నా స్వచ్ఛందంగా పదవులు వదులుకోవాలి.

(సభలో నవ్వులు)

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం: సార్, మేము కూడా కాంక్రీట్ ప్రపోజల్స్ ఇస్తాము. మేము ఉపాధ్యాయులమైనప్పటికీ, ఉపాధ్యాయుల ప్రయోజనాల కంటే విద్యార్థుల ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తాము. చదువుకోవడానికి విద్యార్థులు లేకపోతే, అసలు ఉపాధ్యాయులే ఉండరని మేము ధృఢంగా నమ్ముతున్నాము. సుమారు 9 సంవత్సరాల నుంచి అదేవిధంగా వ్యవహరించాము. మేము ఏం చేయాలో మీరు చెప్పండి, మేము చేస్తాము. మీరు చేయగలిగింది మేము చెబుతాము, మీరు చేయండి.

SRI NARA CHANDRABABU NAIDU : 100% we are with you. మీకు ఏదైనా సమస్య ఉంటే, మీరందరూ ఒకసారి మాట్లాడుకుని నా దగ్గరకు రండి. మీ మధ్య పరిష్కారం కాకపోతే, నేను పరిష్కారం చేస్తాను. అందరం కలిసి పాఠశాలలను అభివృద్ధి చేద్దాం.

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : సార్, విద్యా నాణ్యత విషయంలో మీరిచ్చిన 30 అంశాల మీద పాయింట్లు చాలా బావున్నాయి. బడ్జెటుతో సంబంధం లేకుండా విద్యానాణ్యత పెంచాలని మీరు చెప్పారు. దానికి మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

SRI NARA CHANDRABABU NAIDU : Thank you.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సార్, విద్యారంగంలో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అనేది ఒక పెద్ద ఫీల్డ్. అక్కడి నుంచి విద్యార్థులు ఏ మీడియంలో చదవాలనేది నిర్ణయించుకుంటారు. ఆ విషయంలో మనం ప్రభుత్వం గానీ, మన స్కూల్స్ గానీ ఏవిధమైన రోల్ ప్లే చేయడం లేదు. అది పూర్తిగా కాన్వెంట్ పేరుతోనో, నర్సరీ పేరుతోనో, ఇంకేదో పేరుతోనో జరుగుతుంది. దానిలో పూర్తిగా ప్రైవేటు సెక్టార్‌ని ఎలౌ చేసినందువల్ల, దాని పైన ఉన్న ఒకటో తరగతి నుంచి మనం ఎన్ని చేసినప్పటికీ, మన ప్రయత్నాలు లిమిటెడ్‌గానే ఉంటున్నాయి. కాబట్టి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుని అంగన్‌వాడీకి లింకప్ చేస్తారా? ప్రీ స్కూల్ కోర్సులు ఏమైనా పెడతారా? స్పెషల్ స్కూల్స్ ఏమైనా ఏర్పాటు చేస్తారా? అనేది ముఖ్యంగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు: సార్, టిటిడిలో టీచింగ్ స్టాఫ్ దాదాపు 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. వాళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు పంపిస్తే, ప్రభుత్వం దానిని రెఫ్యూజ్ చేసి పంపింది.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: గత 50 సంవత్సరాల నుండి దానిపై చర్చ నడుస్తోంది. విద్యకు సంబంధించి సి.ఎం గారు మంచి పాజిటివ్ సలహాలు ఇస్తుంటే మళ్లీ ఎందుకు రొటీన్‌గా చెబుతారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర్ గారు చెప్పినట్లు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమైనది. మనం అంగన్‌వాడీ స్కూల్‌కి చాలా డబ్బులు ఖర్చు పెడుతున్నాము. ఇటీవల వారికి జీతాలు కూడా పెంచాము. ప్రీస్కూల్ కాన్సెప్ట్‌తో, అంగన్ వాడీనే ప్రీస్కూల్‌గా తయారు చేయాలని నేను డిపార్టుమెంటుకి ఇంతకు ముందే చెప్పాను. దానికి అవసరమైతే కొన్ని ఎక్కువ నిధులు ఖర్చు చేసైనా సరే సభ్యులు చెప్పినట్లు, నర్సరీ, ఎల్‌కేజీ లాంటివన్నీ పోయి, మన దగ్గర ఉండే పేద పిల్లలకు కూడా ఆ ఓరియెంటేషన్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. We will take-up that programme in a very big way.

మ.2.20

అధ్యక్షా, ఇక రెండవది అక్కడ నుంచి ఫస్ట్ క్లాస్ అడ్మిషన్ మొదలైనవి ఉంటాయి. కానీ, 10వ తరగతి అప్పుడు student career counseling చేయాలి. ఎందుకంటే, గతంలో మనమందరం కూడా సహజంగా మనకై మనం ఏం చదువుకోవాలో అది చదువుకోలేదు. ఏ సీటు దొరికితే, ఆ సీటుకు వచ్చాము. మన టాలెంట్‌ని బట్టి మన జీవితాలు మనకు స్థిరపడలేదు. నేను ఆలోచించేది ఏమిటంటే,

కెరీర్ కౌన్సిలింగ్ చేస్తే, ఆ విద్యార్థిలో ఉండే టాలెంట్‌ని బట్టి ఏ కోర్సుకి వెళ్ళగలుగుతారో తెలుస్తుంది. కొంతమందికి ఇంజనీరింగ్‌కు సంబంధించి ఇంట్రెస్టు ఉంటుంది. ఒక్కోసారి మీరు గమనించినట్లయితే, ఎడ్యుకేషన్‌కి సంబంధించిన డిమాండ్ ఒకటి ఉంటుంది. మనం చదువుకునేది ఇంకొక కోర్సు ఉంటుంది.

ఇప్పుడే సభ్యులు డా. ఎ.ఎస్. రామకృష్ణ చెప్పినట్లుగా కళాశాలల్లో కూడా అవసరాన్ని బట్టి, అంటే చదువుకున్న తరువాత కూడా ఆ కాలేజీల్లో మనకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు లేవు. డిమాండ్లు కూడా మారుతున్నాయి. ఒకప్పుడు మీరు చూసినట్లయితే, ఎం.బి.ఏ. ఎవరికీ ఉండేది కాదు. ఇప్పుడు ఏం చదువుకున్నా ఎం.బి.ఏ. తప్పనిసరిగా ఉండాలి.

ఒకప్పుడు లా చదివితే కేవలం హైకోర్టులో అడ్వకేట్ అంతే. కేవలం కోర్టులో మాత్రమే పనిచేసేవారు. ఇప్పుడు లా అనేది ప్రతి ఒక్క కార్పొరేట్ సెక్టార్‌లో మేజర్ ఈవెంట్‌గా తయారయిపోయింది. లా కోర్సును ఎవరైతే చదువుకుంటారో, not only practicing, వారికంతా లీగల్ సర్వీసెస్ ఔట్‌సోర్సింగ్ పెద్ద అట్రాక్టివ్ ఫీల్డ్ అయింది.

ఇక మరొక రంగం అకౌంటెన్సీ. ఒకప్పుడు ఈ అకౌంటెన్సీకి ఇంత ఇంపార్టెన్స్ ఉండేది కాదు. ఈరోజున అకౌంటెన్సీకి చాలా డిమాండ్ పెరిగింది. అలాగే, ఐటి రంగాన్ని చూస్తే, ఈ రోజున మనం ప్రధానంగా కొంతవరకే పోతున్నాము. కేవలం కంప్యూటర్ సైన్స్ మొదలైన వాటికి సంబంధించి మాత్రమే మనము చూస్తున్నాము. ఇప్పుడు data analytical tool అయితే, అది మేజర్ ఇష్యూ. అది చదువుకున్న వారికి, ఆ కోర్సు చేసిన వారికి దాదాపు కోటి రూపాయలు వచ్చే పరిస్థితి ఉంది. అంటే, విద్యారంగంలో ట్రెండ్స్ మారుతున్నాయి. మారిన ట్రెండ్స్‌కి అనుగుణంగా ఎడ్యుకేషన్ కూడా మనం మార్చుకుంటే, రీ-ఓరియెంటేషన్ చేసుకుంటే ఇది చాలావరకు ఉపయోగపడుతుంది. ఆ విధానాన్ని మనం పిల్లల్లో కూడా తీసుకురావాలి.

నేను ఈ మధ్య పాడేరు ప్రాంతాన్ని సందర్శించాను. అక్కడ చాలా మంది పిల్లల్ని కలిశాను. నేను వారిని ఏం కావాలని అనుకుంటారో చెప్పమని అడిగాను. వాళ్ళు టీచర్ లేక పోలీసు అవుతామని అన్నారు. అందులో దాదాపు 80 శాతం టీచర్ లేదా కానిస్టేబుల్ అవుతామని అన్నారు. మీరు ఎప్పుడైనా విశాఖపట్టణం వెళ్ళారా అని నేను ఆ పిల్లల్ని అడిగాను. కేవలం ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు మాత్రమే విశాఖపట్టణం వెళ్ళారు. అరకు ప్రాంతం నుంచి విశాఖపట్టణానికి వాళ్ళు వెళ్ళలేదు. వారికి 24 గంటలు ఎవరు కనిపిస్తున్నారంటే, టీచరు లేకపోతే పోలీసు కానిస్టేబుల్ కనిపిస్తున్నారు. వాళ్ళే ఆ పిల్లలకు ఆదర్శమయిపోయారు. This is where I am saying exposure is very very important. మనమందరం కూడా ఈ రోజున ఇక్కడ ఉన్నాము. అందరికీ అవకాశాలు వచ్చాయి. ఈ రోజున పైకి వచ్చాము.

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, ఒక చిన్న సూచన సార్. మొన్న వైద్య శాఖ మంత్రిగారికి ఒక ఆలోచన చెప్పాను. మనకి మాటి మాటికీ కూడా చెప్పనక్కరలేదు. మనకు చాలా అన్యాయం జరిగింది. మనకు ఈ సెపరేషన్ వల్ల కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా అన్యాయం జరిగింది. ఏదో ఇస్తామని అన్నారు. కానీ, ఆ అంశాలలో కూడా మనకు అన్యాయం జరిగింది. అందువల్ల ఫైనాన్షియల్‌గా మన రాష్ట్రం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అందువల్ల నేను వైద్య శాఖా మంత్రిగారికి కూడా ఈ విషయం గురించి చెప్పాను. వైద్యం పటిష్టమవ్వాలంటే, ఒక వెబ్‌సైట్‌ని క్రియేట్ చేసి, ఓపెన్ చేయమని చెప్పాను. ప్రపంచ

వ్యాప్తంగా చాలామంది మిలియనీర్లు వైద్యానికి డొనేషన్స్ ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. అలాగే, వారు విద్యకు కూడా ధన సహాయం చేస్తామని అన్నారు. అందువల్ల, వారిని కూడా ట్యాప్ చేసి, ఈ విద్యారంగాన్ని కూడా పటిష్టం చేస్తే మంచిదని మీకు సబ్మిట్ చేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: థాంక్యూ సూర్యారావు గారు. అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాము సూర్యారావు గారు చెప్పినట్లుగా, ఈ విభజనకు సంబంధించి నేను ఇప్పుడు తీసుకోలేదు కానీ, ఇయర్ బై ఇయర్ రెవ్యూ చేసుకోవాలి. మీరు గమనించారో లేదో, నేను ఒక అంశాన్ని ఎనలైజేషన్ చేసి చెప్పాను. పర్ కాపిటా ఇన్‌కం సౌత్ ఇండియాలో మనం లోయస్ట్‌గా ఉన్నాము. ఈ సంవత్సరం ఇంకా గణాంకాలు రాలేదు. గత సంవత్సరం లెక్కలు ఉన్నాయి. మనది రూ.95,000లుగా ఉంది. తెలంగాణలో రూ.1,29,000. కర్ణాటకలో 1,30,000లు, తమిళనాడు రూ.1,35,000లు,. కేరళ 1,35,000. అంటే, వాళ్ళతో మనం రీచ్ కావాలంటే దాదాపు 43,000 నుంచి 30,000లదాకా పర్ కాపిటా ఇన్‌కమ్ డిఫరెన్స్ ఉంది.

ఇక మరొక విషయం ఏమిటంటే, మన దగ్గర వచ్చే ఆదాయం అంతా అగ్రికల్చర్ రీఫార్మ్స్ మీద వస్తుంది. స్ట్రక్చరల్ రిఫార్మ్స్‌ను కూడా మీరు గమనించాలి. ఆదాయం ఎక్కువగా ఎక్కడ వస్తుందంటే, పరిశ్రమలు కానీ, సర్వీసులు కానీ ఎక్కువ ఉన్నచోట ఈ ఆదాయం వస్తుంది. ప్రస్తుతం నా దగ్గర ఆ అంకెలు లేవు కానీ, Agriculture is equal to industry. మనం కంపేర్ చేస్తే ఈ సర్వీస్ సెక్టార్ ఉంది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ మనకంటే బెటర్ పొజిషన్‌లో ఉన్నాయి. ఇంకా, 1, 2 రాష్ట్రాలు బెటర్‌గా ఉన్నాయి.

మరొక అంశం ఏమిటంటే, అర్బన్, రూరల్ పాపులేషన్‌కు సంబంధించి. మన దగ్గర అర్బన్ పాపులైజేషన్ 29 శాతంగా ఉంది. తెలంగాణ, కర్ణాటక 38 శాతంగా ఉంది. అదేవిధంగా, తమిళనాడు, కేరళ 48 శాతంగా ఉంది. ఎక్కడ అర్బన్ ఏరియా ఉంటుందో అక్కడ పర్ఛేజింగ్ కెపాసిటీ ఎక్కువ ఉండి, ఆదాయం ఎక్కువ వస్తుంది. అలాగే, ఎకానమీ కూడా బెటర్‌గా ఉంటుంది. మనకు ఈ స్ట్రక్చరల్ డెఫిషియెన్సీస్ ఉన్నాయి. ఇంతకు మునుపు ఆంధ్రప్రదేశ్ లోయస్ట్‌గా ఉండేది. మీరు ఒకసారి గత చరిత్రను చూసుకుంటే, తమిళనాడు ప్రెసిడెన్సీ, బ్రిటీష్ రూలర్స్ కంటే ముందు ఒరిస్సా నుంచి ఆంధ్రా ప్రాంతం వారు కూడా అక్కడకే వెళ్ళేవారు. కర్ణాటక ప్రాంత ప్రజలు కూడా అక్కడకే వచ్చేవారు. Kerala, one of the most educated states, ఇప్పుడే కాదు, 100 percent literacy ఎప్పుడో సాధించారు. ప్రపంచం అంతటా ఉద్యోగాలు చేసుకుంటారు. కానీ, అక్కడ మాత్రం డెవలప్‌మెంట్ ఎక్కువగా లేదు, అది వేరే విషయం. కర్ణాటకలో బాంబే బ్లాస్ట్, ఆ తరువాత ఉన్నది బెస్ట్ క్లైమేట్. People shifted from Bombay to Bangalore. IT Knowledge economy అక్కడ బాగా అభివృద్ధి చెందింది. హైదరాబాదు, of late 1995 నుంచి నేను వచ్చిన తరువాత, knowledge economyకి హైదరాబాదు, సైబరాబాద్ మొదలైనవన్నీ అభివృద్ధి చేశాము. దాంతో ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి ఏమయిందంటే, బైఫర్‌కేషన్ అయిన తరువాత, ఆదాయం పెరిగి, పర్ కాపిటా ఇన్‌కం కూడా పెరిగింది. మిగిలిన ప్రాంతాలు ఇంకా అభివృద్ధి కాలేదు. మనకు ఇంకొంచెం టైం ఉంటే, ఆ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందేవేమో కానీ, అక్కడ కాలేదు. దీంతో lowest per capita income మనది. ఎడ్యుకేషన్‌లో ఇన్‌స్టిట్యూషన్లు లేకుండా ఉండేది మనది. అదేమాదిరిగా మనకు పరిశ్రమలు కూడా తక్కువగానే ఉన్నాయి. మరొక ప్రక్క మనకు రాజధాని కూడా కట్టుకోవలసిన అవసరం ఉంది. మనం ఇవన్నీ చేసుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, బైఫర్‌కేషన్ యాక్టుకి సంబంధించి ఆ రోజు ఉండే పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ తప్పు చేశారు, అవమానించారు అనే ఉద్దేశంతోనే ప్రజలు విపరీతంగా రియాక్ట్ అయ్యారు. అలా రియాక్టు అయినప్పుడు కొన్ని పాయింట్లు పెట్టారు. అందులో ఏం పెట్టారంటే, ఇంత అన్యాయం జరిగిన తరువాత, ఇదే మాదిరిగా ఆరోజున అందరినీ కూర్చోపెట్టుకుని, మీ ఇద్దరిలో డిఫరెన్సెస్ ఉన్నాయి, మేము ఇవ్వాలని అనుకుంటున్నాము, ఇస్తాము, కానీ, మీ ఇద్దరికీ న్యాయం చేస్తాము. మీకు ఏం కావాలని వారు ఆ రోజున అడిగి ఉంటే, మన వర్షన్ మనం చెప్పేవాళ్ళం, వాళ్ళ వెర్షన్ వాళ్ళు చెప్పేవాళ్ళు. పెద్ద మనుషులు అందరూ కూర్చుని ఇరు రాష్ట్రాలకు సమానంగా బైఫర్‌కేషన్ చెప్పేసి ఉంటే, లేదు కేంద్రం ఇది చేస్తామని చెప్పి, వాళ్ళు కూడా చేసి ఉంటే, ఇప్పుడు మనకు ఇంత ఇబ్బంది ఉండేది కాదు.

అధ్యక్షా, నిన్న ఎడ్యుకేషన్ విషయంలోఒక కేసు కోర్టుకు వెళ్ళింది. అప్పుడు కోర్టు ఒక విషయం చెప్పారు. బైఫర్‌కేషన్ అంటేనే, ఇది చాలా painful process. ఇన్నేళ్ళు ఇక్కడ ఉన్నారు. ఈ రోజున వెళ్ళమన్నారు. ఈ ఆస్తులు మీకు ఇవ్వం. ఇక్కడ ఉండే డబ్బులు కూడా మీకు ఇవ్వం. మీరు వెళ్ళిపోండి అంటే, ఇది ఎక్కడి న్యాయం? ఇది చెల్లదు. జనాభా ప్రకారం మీరు పంచుకోవలసిందే అని కోర్టులో చాలా స్పష్టంగా చెప్పారు.

(గౌరవ సభ్యులందరూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, అసలు ఈ బైఫర్‌కేషన్ యాక్టులో ఏం పెట్టారని నేను అడుగుతున్నాను. Power on the basis of consumption, pensions on the basis of population, income on the basis of location, debts on the basis of population, ఇవన్నీ ఎక్కడ ఉన్నాయండీ? అంటే, ఇష్టానుసారంగా, అడ్డదిడ్డంగా పెట్టేసి, మనల్ని కట్టుబట్టలతో పంపించారు. సరే, మనం ఈ రోజున స్ట్రగుల్ చేస్తున్నాము. కేంద్రం కూడా మనకు ఇంకా ఇవ్వవలసింది, మనకు రావలసినవే అడుగుతున్నాము. ఇంక వాళ్ళు మనకు పెట్టింది ఏమిటి అధ్యక్షా? రైల్వే జోన్ పెట్టారు, క్యాపిటల్‌కి డబ్బులు ఇస్తామని అన్నారు. ఇండస్ట్రీ ఇన్‌సెంటివ్స్ ఇస్తామని అన్నారు. అదేమాదిరిగా రాజధానికి కూడా డబ్బులు ఇస్తామని అన్నారు. డెఫిసిట్ ఫైనాన్స్ ఏదైతే ఉన్నదో, ఒకసారి చూడండి.

అధ్యక్షా, ఆ ఒక్క సంవత్సరం మీకు ఒక ఉదాహరణ చెపుతాను. 2014-15 సంవత్సరంలో మనకు ఎలెక్షన్లు జరిగాయి. ఆ సంవత్సరం మే నెల కంటే ముందుగానే బడ్జెట్ తయారయింది. అప్పుడు ఒక అంచనా వేశారు. దాదాపు రూ.15,000కోట్లు, రూ.16,000కోట్లు చొప్పున బైఫర్‌కేషన్ అయితే, ఆంధ్రప్రదేశ్‌కి తక్కువ ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని కేంద్ర బడ్జెట్ నుంచి ఈ సంవత్సరం ఫైనాన్స్ చేస్తాము. ఆ తరువాత 14వ ఫైనాన్స్ కమీషన్ వస్తుంది. ఈ 14వ ఫైనాన్స్ కమీషన్‌లో కాంపన్సేట్ చేస్తారు. ఈ 14వ ఫైనాన్స్ కమీషన్‌ని కూడా ఒకసారి ఎగ్జామిన్ చేసి, మొత్తం అన్ని పనులు చేసి, మనకు అవార్డ్ ఇచ్చినప్పుడు చెప్పింది 2019వ సంవత్సరానికి after the 14th finance commission complete అయిన periodకి కూడా Andhra Pradesh will be the only State with deficit finance. ఇప్పుడు ఉండే దానిలో వెస్ట్‌బెంగాల్ మొదలైనవన్నీ ఉంటే, అవన్నీ కూడా సర్‌ప్లస్ అవుతాయి. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ మరియు కాశ్మీర్ తరువాత ఏమైనా తక్కువ ఆదాయం ఉన్నాయంటే, డెఫిసిట్ ఉండేది కూడా ఆంధ్రప్రదేశ్‌కే అని అంచనా వేశారు. ఆ తరువాత, ఈ రోజున అన్నీ చూసిన తరువాత, సిఏజి కూడా రికమెండ్ చేశారు.

అక్కడ నుంచి మన జర్నీ ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రాన్ని పరిశీలించినట్లయితే అక్కడ 58 శాతం జనాభాకు 46శాతం ఆదాయం వస్తుంది. 42 శాతం జనాభాకు 54 శాతం ఆదాయం ఉంటుంది. ఆ రోజున ఉన్న ఎగ్జిస్టింగ్ ఆదాయం గురించి నేను చెప్పాను. ఆ తరువాత ఇప్పుడిప్పుడు లెక్కలు మారుతూ ఉంటాయి. మనం చేసే అభివృద్ధి, మనం కలెక్ట్ చేసే విధానం మొదలైన వాటితో కొద్ది కొద్దిగా రికవర్ అవుతాం. కానీ, కష్టపడితే కూడా ఒక ఆరు, ఏడు సంవత్సరాలు ఈజీగా పడుతుంది. దాదాపుగా 10 సంవత్సరాలు అయితే, అందరితో రీచ్ అవడానికి కొంత సమయం పడుతుంది.

నిన్న గౌరవ సభ్యులు ఒక అంశాన్ని చూసినట్లయితే, మనం 10.99శాతం వరకు మనం గ్రో అయ్యాము. తెలంగాణ రాష్ట్రంలో 9.42 శాతం గ్రో అయ్యారు. అలాగే, కర్ణాటక, తమిళనాడు, దాదాపుగా 8, 9 శాతంగా అభివృద్ధి చెందారు. All India levelలో 7.56 అభివృద్ధి వచ్చింది. మనకు అభివృద్ధి జరిగినా కూడా పర్ కాపిటా ఇన్‌కంలో మాత్రం వీళ్ళు మనకంటే ఎక్కువ శాతం పెరిగారు. ఇందుకు కారణం ఏమిటంటే, హయ్యర్ బేస్. ఎక్కువ బేస్ నుంచి 9.42శాతం అయినా కూడా మనది తక్కువ బేస్ నుంచి 10.99 అయినా, మనకు ఇంకా వ్యత్యాసం ఎక్కువగా పెరుగుతోంది. That is what I want to impress upon you. ఇంకా వ్యత్యాసం పెరగటమే తప్ప, తగ్గే పరిస్థితి లేదు.

మ.02.30

అధ్యక్షా, ఒకవేళ అప్పు తీసుకువచ్చి ఖర్చు పెడదామంటే ఎఫ్ఆర్‌బిఎం అడ్డువస్తోంది. ఆ మేరకు ఇంత కంటే ఎక్కువ అప్పు చేయడానికి వీల్లేదు. మిగతా నాలుగు దక్షిణాది రాష్ట్రాలకు మనకంటే అప్పు తెచ్చుకోవడానికి ఎక్కువ ఫ్లెక్సిబిలిటీ ఉంది. మనకంటే ఎక్కువ అప్పు కూడా చేయొచ్చు. మనం అప్పు కూడా చేయడానికి వీల్లేదు. ఇలాంటి నిబంధనలు చాలా ఉన్నాయి. ఆ నిబంధనల్లోనే మనం స్ట్రగుల్ చేస్తున్నాము. కానీ, నాకు ఒక ఆత్మవిశ్వాసం ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు inherent strengths కొన్ని ఉన్నాయి. రిసోర్స్ బేస్ ఉంది. ఆ రిసోర్స్ బేస్‌ని మనం ఉపయోగించుకుంటే కష్టాలిప్పుడు ఉన్నప్పటికీ, పది సంవత్సరాల్లో మనం కోలుకోగలుగుతాము. నెంబర్ వన్ అవుతామనే ఆత్మవిశ్వాసం నాకుంది. అదే సందర్భంలో మనం వృద్ధి చెందితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కూడా లాభమే. ఈ విషయాన్ని కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. మనకు ఎంత గ్రోత్ వస్తే అంత ఆదాయం మనకు పెరుగుతుంది, అలాగే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కూడా పెరుగుతుంది. ఫైనాన్స్ కమీషన్ ఫార్ములా ప్రకారం మళ్లీ గ్రోత్ ఆలిండియా లెవల్లో డిస్ట్రిబ్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ కన్‌స్ట్రెయింట్స్‌తో ఉన్నప్పటికీ మనం చేసే పనులు మనం చేసుకుంటూ షార్ట్ టెర్మ్, మీడియం టర్మ్, లాంగ్ టర్మ్ వంటి ప్లాన్స్ పెట్టుకున్నాము. ఇలాంటి పరిస్థితుల్లో మనం సర్వైవ్ అయ్యామంటే ఒక్కటే కారణం మీరు గుర్తు పెట్టుకోండి. నాకున్న పాత అనుభవంతో టెక్నాలజీని ఉపయోగించాము. దానివల్ల ఫ్లెక్సిబిలిటీ వచ్చింది.

ఉదాహరణకు మీరు చూస్తే, వెల్ఫేర్ హాస్టల్స్‌లో ఉండే పిల్లలకు సంబంధించి బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తెచ్చాము. మా వాళ్లు (మంత్రులు) నా అంత ఫాస్ట్‌గా ఇంకా పోవడం లేదు, అయినప్పటికీ చెబుతున్నాను. కొంతవరకు పోయారు. 50 శాతం మాత్రం కంప్యూటరైజ్ చేశారు. దానివల్ల హాస్టల్ అటెండెన్స్‌లో 30 శాతం సేవింగ్స్ వచ్చాయి. ఆ 30 శాతం ఏదైతే సేవింగ్ వచ్చిందో, ఆ 30 పర్సంట్‌తో బఫే పెట్టాము. వాళ్లకి ఏ ఫుడ్ కావాలో అది పెట్టేలా ఫుడ్ ఇంప్రూవ్ చేసే పరిస్థితి వచ్చింది. గతంలో మాదిరిగా అయితే అన్నిచోట్ల మిస్‌యూజ్ అయ్యేవి.

అలాగే, అధ్యక్షా, మనం ఇప్పుడు నాలుగు కోట్ల మందికి రేషన్ ఇస్తున్నాము. ప్రస్తుతం 14, 15 శాతం రేషన్ సేవ్ అవుతోంది. ఎవరైనా ఒక వ్యక్తి ఈ ఊరి నుండి ఇంకో ఊరికి షిఫ్ట్ అయితే అక్కడ తీసుకోమన్నాం. అదే మాదిరిగా 43 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాము. అందులో కూడా ఐదారు శాతం

మంది చనిపోయిన వాళ్లు, ముసలివాళ్లు ఉంటారు. ఈనెల తీసుకున్నా కూడా నెక్స్ట్ మంత్ చనిపోతారు వాళ్లు. పది, ఇరవై వేలు ఆ మొత్తం ఉండేది. అంతకుముందు చనిపోయిన వాళ్లకు కూడా ఇచ్చేవాళ్లు. అంటే స్మశానం నుండి వచ్చి పెన్షన్ తీసుకుని వెళ్లేవాళ్లు. అంటే అంత మిస్‌యూజ్ అయ్యాయి. ఇప్పుడు అవన్నీ సేవ్ చేసినందువల్ల పది, ఇరవై శాతం రిసోర్సెస్ కూడా సేవ్ అవుతున్నాయి. దానివల్ల కొంతవరకు మనం బయటపడే పరిస్థితి వచ్చింది.

మీరంతా ఇంటలెక్చువల్స్ కాబట్టి మీరు కూడా ఐడియాస్ ఇవ్వాలి. నేను చేసిందేమంటే – నేను అధికారంలోకి వస్తూనే ఎలక్ట్రికల్ పోల్స్‌లో బ్యాండ్‌విడ్త్ కావాలని అన్నాను. బ్యాండ్‌విడ్త్ కావాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు భారత్‌నెట్ ద్వారా మన రాష్ట్రానికిచ్చారు గానీ, వాళ్లేమీ పనిచేయలేదు. నాలుగేళ్లకు యూపీఏ గవర్నమెంట్ వాళ్లు ఇచ్చారు. వాళ్లని పిలిపించి మేము రెవ్యూ చేశాము. వాళ్లిచ్చిన ప్రోగ్రాం 100 ఎంబిపిఎస్ ఊర్లోకి నేరుగా పొలిమేరలో పంచాయతీ ఆఫీసుకు వస్తుంది. అక్కడ నుండి మళ్లీ కేబుల్‌నెట్‌వర్క్ వాళ్లు తీసుకువెళతారు. 100 ఎంబిపిఎస్ అంటే 1000 ఇళ్లు ఉంటే కేవలం .1 ఎంబిపిఎస్ మాత్రమే వస్తుంది. అంటే nothing. నేను ఆలోచించి ఇది కాదయ్యా, ఇంటికి కనీసం 10, 15 ఎంబిపిఎస్ కావాలి, అదివ్వమని అడిగాను. దానికి వాళ్లు అదెక్కడవుతుందని అన్నారు. అలా కాదని కేంద్ర మంత్రి గారిని కన్విన్స్ చేశాము. ఆయన వాళ్ల అడ్వయిజర్లని పిలిపించి అడిగారు. బాబు గారు ఇలా అడుగుతున్నారు, మీరేమంటారని ఆయన వాళ్లతో అన్నారు. ఆయన చెప్పింది 100 శాతం కరెక్టండీ అని వాళ్లన్నారు. ఈ విధంగా ఉంటే తప్ప, ఊరికే ఇంటర్నెట్ ఇస్తున్నామని చెప్పడం వేస్ట్ అండీ అన్నారు.

అంటే అధ్యక్షా, 1995లో ఇంటర్నెట్ సర్వీసులు ప్రారంభమైనప్పుడు నేను 2 ఎంబిపిఎస్‌లు తీసుకున్నాను. దేశ చరిత్రలో మొట్టమొదటిసారి వీడియా కాన్ఫరెన్స్‌లు, టెలిఫోన్ కాన్ఫరెన్స్‌లు ఏర్పాటు చేసి మాట్లాడాము. దాన్ని చేసిన తరువాత మొత్తం ఎస్టిమేట్ చేయమంటే అండర్‌గ్రౌండ్ కేబులింగ్ చేయడానికి మొత్తం రూ.4700 కోట్లు అవుతుందని అన్నారు. ప్రధానమంత్రి గారికి ప్రెజెంటేషన్ ఇచ్చాము. వాళ్ల దగ్గర డబ్బులు కూడా ఉన్నాయి. టెలికాం డిపార్టుమెంటులో ఈ ఫ్రీక్వెన్సీతో సర్వీసు ఇవ్వాలంటే నేను మంత్రి గారిని అడిగితే రూ.70,000 కోట్లు అవుతుంది, కానీ అంత లేవు రూ.30,000 కోట్లు ఉన్నాయని మంత్రిగారు అన్నారు. వాళ్లు ఒక డెసిషన్ తీసుకోలేకపోయారు. నాకు ఒక ఆలోచన వచ్చింది. మనకు ఎలక్ట్రికల్ పోల్స్ ఉన్నాయి. ఆ ఎలక్ట్రికల్ పోల్‌తో సమానంగా ఒక లైన్ తీసుకువద్దామనే ఆలోచనతో ఎస్టిమేట్స్ చేసి టెండర్లు పిలిచాము. కేవలం రూ.330 కోట్లతో రాష్ట్రంలో ప్రతి ఒక్క ఇంటికి 15 ఎంబిపిఎస్ వేగంతో ఇంటర్నెట్ సర్వీసులు తీసుకువస్తాము. స్కూళ్లు, కాలేజీలు ఇలా ప్రతిచోటా ఇంటర్నెట్ సర్వీసులు ఇచ్చేయొచ్చు. దానికి రూ.149 చార్జ్ చేస్తాము. ఇంటర్నెట్, వీడియో కాన్ఫరెన్స్, 100 ఛానెల్స్, 3 టెలిఫోన్లు. మీకు ఓపిక ఉండాలే గానీ మీరు ఎంత సేపైనా, ఎవ్వరితోనైనా మాట్లాడుకోవచ్చు. ఇవన్నీ కూడా రూ.149కే ఇస్తాము. ఈ ప్రాజెక్టు మూడు జిల్లాల్లో పూర్తయ్యింది. జూలై నాటికి రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిపోతుంది. మీ ఉపాధ్యాయులంతా అవసరమైతే వాళ్లతోనే వీడియో కాన్ఫరెన్స్‌ల్లో మాట్లాడుకోవచ్చు. ఈజీగా ఉంటుంది. అంటే ఏ స్టేక్‌హోల్డర్ ఉంటే వాళ్లతో మాట్లాడుకునే అవకాశం వస్తుంది. నేను కూడా కావాలంటే కోటీ ముప్పై లక్షల కుటుంబాలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుకుని డైరెక్టుగా ఆన్సర్ చెప్పే పరిస్థితి వస్తుంది. అవసరమైతే ఒక మెయిల్ బాక్సు కూడా పెట్టుకుని, ఒక్కొక్కరికి ఒకటిచ్చి ప్రతిరోజూ కమ్యూనికేషన్ కూడా పంపించుకోవచ్చు. ఇలాంటివన్నీ వచ్చి టెక్నాలజీలో మార్పులు వచ్చేశాయి.

అధ్యక్షా, ఇవన్నీ మనం ఆలోచిస్తే necessity ఒక్కోసారి ఇన్నోవేషన్‌ని ప్రమోట్ చేస్తుంది. ఆ ఇన్నోవేషన్‌ని మేము మొదలుపెట్టాము. త్వరలో ఇ–ప్రగతి విధానంలో అన్ని డిపార్టుమెంట్లు కంప్యూటరైజ్

అవుతాయి. మ్యాగ్జిమం ఒకటిన్నర సంవత్సరంలో ప్రతి డిపార్టుమెంటు ఆన్‌లైన్ అవుతుంది. మీరు ఏం కావాలంటే అది మానీటర్ చేసుకోవచ్చు. మీ అందరి ఇన్స్పిరేషన్‌తో చెప్పుకుంటూ పోతుంటే చాలా ఆలోచనలున్నాయి. కానీ, మీకూ, నాకూ కూడా టైం కన్‌స్ట్రెయింట్ ఉంది. ఏదేమైనా ఈ హౌస్‌కి వచ్చేటప్పటికి మాత్రం ఏమైనా చెప్పాలనుకుంటే ఫ్రీగా చెప్పుకునే అవకాశం ఉంటుంది. చాలా సంతోషం.

డా.ఎం.గేయానంద్: రెగ్యులర్‌గా రండి సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: వస్తానండీ.

శ్రీ దేవసాని చిన గోవింద రెడ్డి(శాసనసభ నియోజకవర్గం): ముఖ్యమంత్రి గారూ, కులాలకు, మతాలకు తావు లేకుండా, పార్టీలకు అతీతంగా తమకు రెండు విజ్ఞప్తులు చేయదలుచుకున్నాను. ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కాన్‌స్టిట్యూయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద తెలంగాణాలో రూ.3 కోట్ల చొప్పున ఇచ్చారు. కనీసం మాకు రూ.2 కోట్లు అయినా ఇవ్వండి. అలాగే, జన్మభూమి కమిటీల్లో సర్పంచులందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని కూడా కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః సర్పంచులందరూ ఉంటారు. అందులో ఇబ్బంది లేదు. అందరు సర్పంచులు జన్మభూమి కమిటీల్లో వాళ్లే ప్రిసైడ్ చేస్తారు. కానీ, సమస్య ఎక్కడ వస్తోందంటే.. ఒక విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి బ్రదర్.

శ్రీ దేవసాని చిన గోవింద రెడ్డిః నా పేరు గోవింద రెడ్డి సార్, కడప జిల్లా.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః గోవింద రెడ్డి గారూ మీకు తెలియంది కాదు. మీకు అన్నీ తెలుసు. మీకు అన్ని విషయాలూ తెలుసు కాబట్టి, నేను రాజకీయాల గురించి మాట్లాడదలచుకోలేదు. కానీ, అల్టిమేట్‌గా జవాబుదారీతనం వహించాల్సింది నేను, మీరు కాదు. మీకు ఎమ్మెల్సీగా మాత్రమే జవాబుదారీతనం ఉంటుంది. అదే రాష్ట్రంలో మంచి జరిగినా, చెడు జరిగినా దాని ప్రభావం ముఖ్యమంత్రిగా నా మీదనే పడుతుంది. ఉదాహరణకు నేను ఇసుక పాలసీ తీసుకువచ్చాను. నేను ఒక ఉద్దేశంతో పోతే, అక్కడుండే శక్తులు ఇంకో ఉద్దేశంతో వచ్చారు. మా ఎస్పీలకి, కలెక్టర్లకు చెప్పాను. ఏం చెప్పినా వినే పరిస్థితిలో లేరు. అలాంటి సందర్భంలో ఇసుకను ఫ్రీగా ఇచ్చేలా ఏర్పాటు చేశాను. అప్పుడు కూడా కొంతమంది ప్రబుద్ధులు మిస్‌యూజ్ చేస్తున్నారంటే ఇవాళ కూడా వార్నింగ్ ఇచ్చాను. అవసరమైతే పి.డి. యాక్ట్ క్రింద కేసులు బుక్ చేస్తాము. కేర్‌ఫుల్‌గా ఉండండి, ఇంటర్‌స్టేట్ వెహికల్స్ ఎక్కడన్నా వస్తుంటే కంట్రోల్ చేయండి. అవసరమైతే సీజ్ చేయండి. 15 రోజుల్లో ఆక్షన్ వేయండి. ఓనర్‌ని కూడా పి.డి.యాక్టు క్రింద బుక్ చేద్దాము, డ్రైవర్ని మాత్రమే కాదు. అప్పుడే వాళ్లు భయపడతారని చెప్పాను. కొంతమంది ఓనర్లు, డ్రైవర్లు జైలుకు పోయినా ఫర్వాలేదని అనుకుంటుంటారు. అది కూడా చెప్పాను. ఈ రోజున 450 రీచెస్‌లో ఇసుకను ఫ్రీ చేశాము. ఏ ఊరిలో అయినాసరే దగ్గర్లో ఇసుక ఉంటే ఎవ్వరి పర్మిషన్ లేకుండా నేరుగా పోయి తెచ్చుకునే అవకాశం కల్పిస్తున్నాము. దీనివల్ల చాలా వరకు కంట్రోల్ అవుతుంది. ఇలాంటివన్నీ సమాజంలో ఉన్నాయి కాబట్టి నేను కాన్‌స్టిట్యూయెన్సీ డబ్బులు గానీ, ఇంకొకటి గానీ ఇవ్వలేదు. మా ఎమ్మెల్సీలకు కూడా ఎవ్వరికీ ఇవ్వడం లేదు. మీరు పాలసీ మ్యాటర్స్ మీద చేస్తున్నారు. మీ పని మీరు చేస్తున్నారు. నేను కూడా డెవలప్‌మెంట్ కోసం కొంత పెట్టుకున్నానే తప్ప, ఇంకొకటి కాదు. ఏదేమైనా మనమందరం.

శ్రీ దేవసాని చినగోవింద రెడ్డిః చిన్న చిన్న త్రాగునీటి సమస్యలు కూడా వస్తున్నాయి సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీరు నాకు కనపడండి. ఏదన్నా సమస్య ఉందంటే, తప్పకుండా we will sort it out.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః యూనివర్సిటీ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ గురించి మీరు టచ్ చేశారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మొన్న కూడా నేను ఢిల్లీకి పోయినప్పుడు రాజ్‌నాథ్ సింగ్ గార్ని కలిసివచ్చాను. మన వాళ్లకు కూడా చెప్పాను. వాళ్లు కూడా ఫాలోఅప్ చేస్తున్నారు. వీలైనంత త్వరలో వస్తుంది.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, సివిల్ సప్లైస్‌లో రేషన్ ఇవ్వడానికి ఐరిస్ లేదని, థంబ్ ఇంప్రెషన్ లేదని డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో దాదాపు 17 పర్సంట్ మందికి బియ్యం ఇవ్వలేదు. కానీ, ఇప్పుడు పెన్షన్ మూడు నెలలు రాకపోయినా ఇస్తున్నారు. అదేవిధంగా, ఈ మూడు నెలల్లో ఐరిస్ లేదని, థంబ్ ఇంప్రెషన్ లేదని ఆపుదల చేసిన దానివల్ల మూడు, నాలుగుసార్లు డీలర్లు తిప్పుకుంటున్నారు. దానివల్ల సామాన్యుడికి చాలా కష్టంగా ఉంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అందుకనే అటెస్టేషన్ పెట్టాము. ఒకవేళ ఐరిస్ గానీ, థంబ్ ఇంప్రెషన్‌గానీ పడకపోతే అక్కడుండే విఆర్‌ఓలు ఆథరైజ్ చేసి సర్టిఫై చేసి ఇవ్వమన్నాము. అవసరమైతే రెండు, మూడు నెలలు బ్యాక్‌లాగ్ ఉన్న సరుకుల్ని కూడా ఇవ్వమంటాము. అదేమీ పెద్ద ప్రాబ్లం కాదు. జెన్యూన్ పీపుల్ ఎవ్వర్నీ కూడా అవాయిడ్ చేసే పరిస్థితి లేదు. అదేవిధంగా బోగస్ మాత్రం జరగడానికి వీల్లేదు. అందుకనే ఆ సిస్టం పెట్టాము.
మ.02.40

అధ్యక్షా, భారతప్రభుత్వం కూడా ఆధార్ అకౌంట్‌కు నేడు చట్టబద్ధత తీసుకువచ్చింది. That is a good decision. ఆధార్ ద్వారా అమలు పర్‌ఫెక్ట్‌గా జరిగితే, దాదాపు 20 నుంచి 30శాతం వరకు ఎఫిషియన్సీ ఆటోమ్యాటిక్‌గా పెరిగిపోతుంది. మీరు చెప్పినట్టు intra-applicability తీసుకొచ్చాం. మీ ఊరిలో ఒక వ్యక్తి కడప లేదా కోడూరు నుంచి తిరుపతికి వస్తే, ఆ వ్యక్తి తిరుపతిలో కూడా రేషన్, పెన్షన్ తీసుకోవచ్చు. ఈ నెలలో తీసుకోకపోతే రాబోయే రెండు నెలలకు carry forward చేసి అప్పుడు కూడా తీసుకునే వెసులుబాటును కల్పిస్తాము. ఆ విధంగా తప్పకుండా చేద్దాము.

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు రాయలసీమలోని కరవు జిల్లాల గురించి రిఫర్ చేశారు. చాలా సంతోషం. మేము గత ఆరునెలల నుంచి రాయలసీమలోని నాలుగు జిల్లాల అభివృద్ధి విషయమై తిరుగుతున్నాము. ఆ విషయాలను నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని అనుకుంటున్నాను. మేము తెలుగుదేశం పార్టీకి గానీ, ముఖ్యమంత్రి గారికి గానీ, ఈ ప్రభుత్వానికి గానీ వ్యతిరేకం కాదు. రాయలసీమ ప్రజల ఆకాంక్షలను తెలుసుకొని, రాయలసీమ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలని మేము ఆలోచిస్తున్నాము. అయితే మీరు అవకాశం ఇస్తే, రాయలసీమ ప్రజలు మిమ్మల్ని కలవాలని అనుకుంటున్నారు. నేను ముఖ్యంగా మూడు అంశాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. అవేమంటే, రాయలసీమ అభివృద్ధి కోసం ఒక మాస్టర్ ప్లాన్

ఉండాలని 1962వ సంవత్సరంలో మన శాసనసభ మరియు శాసనపరిషత్‌లో చర్చ జరిగింది. ఒక ప్రాంతం అభివృద్ధి శాస్త్రీయంగా జరగాలంటే దానికి ఒక ప్లాన్ అవసరం. కాబట్టి, రాయలసీమ అభివృద్ధి కోసం మాస్టర్‌ప్లాన్‌ని తయారుచేయడంలో ముఖ్యమంత్రిగారు ముందుకు రావాలని నేను వారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఒక కొత్త అభివృద్ధి నమూనాతో మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తున్నారు, కష్టపడుతున్నారు. కానీ రాయలసీమకు అటువంటి అభివృద్ధి నమూన సరిపోతుందా, లేదా మరేదైనా కొత్త అభివృద్ధి నమూనా తయారు చేయాలా అనేది కూడా వారు ఆలోచించాలని నేను కోరుతున్నాను. ఇక్కడ మూడు అంశాలు ఉన్నాయి. రాయలసీమ ప్రజల్లో ఆ ప్రాంత అభివృద్ధి కోసం అక్కడ ఒక ఈక్విటబుల్ డెవలప్‌మెంట్ కమీషన్‌ను నియమిస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఆ విషయంలో మనం శాస్త్రీయంగా ఆలోచించి, నిర్ణయం తీసుకోవచ్చు. రెండవదేమంటే కడప ఉక్కు పరిశ్రమ విషయంలో, అక్కడ ఇంటిగ్రేటేడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో పేర్కొన్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో కొన్ని చర్యలు తీసుకోవాలి. చిట్టచివరిది ఏమిటంటే కాలేజీల్లో ఉంటున్నా జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు మధ్యహ్నభోజనం లేకుండా ఉండటం వల్ల వారు చాలా వరకు కాలేజీలకు, స్కూళ్లకు రాలేకపోతున్నారు. జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీల్లో మధ్యాహ్నభోజనాన్ని కనీసం రాయలసీమలోనైనా లేదా రాష్ట్రమంతా కూడా చేస్తే మంచిది. రాయలసీమలోనైనా మధ్యాహ్నభోజనం పెట్టడానికి ప్రభుత్వం ముందుకు రావాలని నేను తమరిద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, మరొక చివరి విషయం ఏమిటంటే పోలవరంలో నీరు ఇస్తామని వారు అంటున్నారు సంతోషం కానీ, ఒక జీవో కూడా ఇవ్వాలని, అక్కడి ప్రజలలో ఫీలింగ్ ఉంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మనిషిని చూస్తే గేయానంద్ గారు స్ట్రాంగ్‌గా ఉన్నారు. సూర్యారావు గారిని చూస్తే మెత్తగా, పెద్ద మనిషిగా కనపడుతున్నారు. ఫిజికల్ లిటరసీ వ్యాయమం కాదు. ఇదొక అలవాటు అయిపోయింది. రాయలసీమ బాగా వెనుకబడింది. ఉత్తరాంధ్ర వెనుకబడింది. ఈ రోజు విశాఖపట్నం, క్రిష్ణా జిల్లాలు ఫస్ట్ అండ్ సెకండ్ ప్లేస్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో per capita income development, ఏజెన్సీ ఏరియాను మినహాయిస్తే, విశాఖపట్నం సిటీ వల్ల ఈ రెండు జిల్లాలు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. అనంతపురం జిల్లా 6వ స్థానంలో ఉంది. మరీ వెనుకబడి ఏవి ఉన్నాయంటే, అన్ని వనరులు ఉన్న కర్నూలు మరియు శ్రీకాకుళం జిల్లాలు. దురదృష్టం ఏమిటంటే, శ్రీకాకుళం జిల్లాకు 178 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. రెండవది, వంశధార లాంటి బ్రహ్మాండమైన నదులు, సముద్రం ఉండడం వల్ల నీరు ఉంది, ఖనిజసంపద ఉంది, బీచ్ శ్యాండ్ ఉంది. కానీ, పేదరికంలో చివరిలో ఉంది. మైగ్రేషన్ అనేది అనంతపురం నుంచి కాదు, ఇప్పుడు ఎక్కడికైనా కూలి పనులకు పోవాలంటే శ్రీకాకుళం నుంచే వెళుతున్నారు. ఇలాంటివి కొన్ని చూస్తే కడప, కర్నూలు, విజయనగరం, శ్రీకాకుళం ఇవి order of priority గా ఉన్నాయి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (మైకు లేకుండా): సార్, ప్రకాశం జిల్లా కూడా ఉంది. కానీ, మాకు నోరు లేదు సార్.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: లేదు, ప్రకాశం జిల్లాలో చాలా మేధావులున్నారు. గంటా శ్రీనివాసరావు ప్రకాశం జిల్లానుంచి తెలివిగా విశాఖకు వెళ్లి అక్కడ శాసనసభ్యుడుగా మరియు మంత్రిగా కూడా అయిపోయాడు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయినట్లయితే, ప్రకాశం జిల్లాలో ప్రతి ఎకరానికి నీరు వస్తుంది. అది మేము ఒక కమిట్‌మెంట్‌తో ఖచ్చితంగా చేస్తాం. అది జరిగితే మాత్రం ప్రకాశం జిల్లా కూడా టాప్‌లో ఉంటుంది. మీకు అనుమానం అవసరం లేదు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (మైకు లేకుండా): సార్, ఆ ఏడు వెనుకబడిన జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాను కూడా వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని నేను తమరిద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: తప్పకుండా, వారు ఇవ్వకపోయినా, అందుకే ఆ మాటకే వస్తున్నాను. జిల్లా ఫీలింగ్, ప్రాంతం ఫీలింగ్ అన్నింటి కంటే కులం, మతం, ప్రాంతం ఇదొక పెద్ద పిచ్చి. ఈ పిచ్చిలో పడితే మనమందరం బయటికి రామండి. దానికోసమే డెవలప్‌మెంట్ మంత్రం కింద మనమందరు డెవలప్‌మెంట్ గురించి ఆలోచిద్దాం. డెవలప్‌మెంట్ కోసం మీరంతా కూడా ఆలోచించండి. నేను కొన్ని ఇండికేటర్స్‌ను తయారుచేస్తున్నాను. ఆ ఇండికేటర్స్ తయారు చేసి మండలం ఒక యూనిట్‌గా తీసుకుందాం. ఏ మండలాలు వెనుకబడ్డాయో, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏడు జిల్లాలకు రూ. 50 కోట్లు ఇస్తుంది. అవసరమైతే మన డబ్బులు పెట్టి మండలాన్ని అభివృద్ధి చేస్తూ, అన్ని మండలాలను inclusive growth లోకి తీసుకువెళదాం. అది జరిగితే అప్పుడు మీకు ఇబ్బంది లేదు. మీరు చెప్పినట్టు మేధావులు అంతా హైదరాబాదులో కూర్చొని, రాయలసీమ అభివృద్ధి కోసం ఆకాంక్షిస్తున్నారు. వీరంతా అక్కడికి వచ్చి సెటిల్ అయితే ఆటోమేటిక్‌గా అభివృద్ధి అవుతుంది.

డా.ఎం.గేయానంద్ (మైకు లేకుండా): సార్, వారందరినీ ఒకసారి పిలిపించండి, మాట్లాడదాం.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: నేను మీకు ఒకటే హామీ ఇస్తున్నాను. మండలాల వారీగా తీసుకుందాం. అనంతపురం జిల్లాకు బ్రహ్మాండమైన భవిష్యత్తు ఉంది. హంద్రీనీవా ప్రాజెక్టు జాతకం కూడా మారింది. ఈ సంవత్సరం ఆ నీళ్లంతా మడకశిరకు తీసుకువెళ్తున్నాం. అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని చెరువులకు నీరిచ్చి అనంతపురం జిల్లాలో వందశాతం నీరును తీసుకువచ్చే బాధ్యతను తీసుకుంటాము. కుప్పానికి, చిత్తూరుకి, కడపకి కూడా నీటిని తీసుకువెళ్తాం. చంగల్ రాయుడు వద్దన్నా కొంచెం లేట్ అవుతుంది. ఎందుకంటే లాస్ట్‌లో వుంది కాబట్టి గాలేరు-నగరి ప్రాజెక్టు రెండవ దశలో వస్తుంది. కాబట్టి అన్నింటికి నీళ్లు వస్తాయి.

శ్రీ బి.చంగల్‌రాయుడు (మైకు లేకుండా): సార్, నిన్న హంద్రీనీవా గురించి పులివెందుల మరియు కొన్ని చోట్ల ప్రజలు నీళ్లకు చాలా ఇబ్బంది పడుతున్నారని పెద్ద ఆర్టికల్ వచ్చింది. మీరు ఏ ప్రాజెక్టు తీసుకున్నా మొదటి ప్రాధాన్యత త్రాగునీటికి తీసుకోండి సార్. సోమశిల నుండి బ్యాక్‌వాటర్, అన్నమయ్య ప్రాజెక్టు నుంచి నీటిసౌకర్యం కల్పించండి సార్.

SRI NARA CHANDRABABU NAIDU: We will work it out.

శ్రీ బి.చంగల్‌రాయుడు (మైకు లేకుండా): సార్, హంద్రీనీవా నీరు మాకు ఎప్పుడు వస్తుంది?

శ్రీ నారా చంద్రబాబునాయుడు: మీకు హంద్రీ నీవా నీరు ఎలా వస్తుంది? గాలేరు-నగరి ప్రాజెక్టు నీరు వస్తుంది. మీ ఊరికి ఏ కాలువ వస్తుందో మీకు తెలియకపోవచ్చు కానీ, నాకు బాగా తెలుసు. నేను ఇరిగేషన్‌ను స్పెషలైజ్ చేశాను. ఖచ్చితంగా మీరు చెప్పినట్టు రెండవ దశలో గాలేరు - నగరి ప్రాజెక్టు నీరు మీకు వస్తుంది. అది పూర్తయిన తరువాత, మేజర్ ప్రాబ్లమ్ కోడూరు నుండి తిరుపతికి నీరు రావాలంటే రెండేళ్లు సమయం పడుతుంది. అవన్నీ ఒక కాలపరిమితి ప్రకారం వచ్చే సంవత్సరం నాటికి కోడూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది, తప్పకుండా ఇవన్నీ పూర్తిచేద్దాము.

మ.02.50

అధ్యక్షా, కమీషన్స్ ఇవన్నీ ఏమీ అవసరం లేదు. నేను కూడా రాయలసీమ వాడినే. మరలా రాయలసీమకు మీరు ఐకమత్యం ఇవ్వనవసరం లేదు. ఎక్కడ, ఏ మండలాల్లో కరువుందో చెప్పండి. ఏ మండలాలు వెనుకబడి ఉన్నాయో చెప్పండి. ఆ మండలాలు అభివృద్ధి చేద్దాము. మళ్లీ మీరందరూ కూడా ప్రజలలో లేని పోని అపోహలు తీసుకురావద్దు. మీరు ఇంకొక విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి ఈ సభలో. నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అరవింద్ పన్‌గారియా గారు చెప్పినట్లు మన కోస్టల్ ఏరియా వన్ ఆఫ్ ద బెస్ట్ ఏరియా. అది డెవలప్ చేస్తే బ్రహ్మాండంగా ఉంటుంది. గోదావరి నీళ్లను కృష్ణాకు కలిపి, కృష్ణా నీళ్లను పెన్నాకు కలిపి ఈ నీళ్లు తీసుకొస్తే అప్పర్ లిమిట్‌లో ఆ నీళ్లను వాడుకుంటాము. ఆ నీళ్లు రాయలసీమకు వస్తాయి. రాయలసీమలో లైమ్ స్టోన్ ఉంది.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు: నీళ్లు ఎలా వస్తాయి?

శ్రీ నారా చంద్రబాబునాయుడు: గోదావరి నీరు కృష్ణా డెల్టాకు ఇస్తాము. కృష్ణా డెల్టాకు శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి వస్తాయి. ఇక్కడ 100 లేదా 140 టి.ఎం.సిలు ఎన్ని నీళ్ళు ఉంటే అవి అక్కడ వాడుకుంటే, ఈ నీటిని పైన సేవ్ చేసుకుని అక్కడ నుండి పోతిరెడ్డిపాడు ద్వారా ఒక ప్రక్కన హంద్రీనీవా, ఒకప్రక్క గాలేరునగరి, తెలుగుగంగ వీటన్నిటికీ నీళ్లు వస్తాయి. వెలుగొండ టన్నెల్ పనులు కూడా పూర్తి అయ్యిపోతే ప్రకాశం జిల్లాకు, నెల్లూరు, ఉదయగిరికి నీళ్లు వస్తాయి. మన గోవిందరెడ్డిగారి కాన్‌స్టిట్యుయెన్సీ బద్వేలుకు కూడా వస్తాయి. ఈ విధంగా రెండు పక్కలా నీళ్లు వస్తాయి. దీనివల్ల ఎవరికి లాభం? తరతరాలుగా కృష్ణా డెల్టాకు ఒక రైట్ ఇచ్చారు. ఒకప్పుడు వరదలు వచ్చినప్పుడు కృష్ణాడెల్టాకు నీరు వచ్చేది. ఆ తరువాత యన్.టి.రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా ప్రాజెక్టులు వచ్చాయి. ఇప్పుడు నేను వచ్చిన తరువాత మీరు కూడా గుర్తుపెట్టుకోవాలి. మీరిద్దరూ ఎం.ఎల్.సి.లు. (సభ్యులు శ్రీ ఎంవిఎస్ శర్మ మరియు డా.ఎం.గేయానంద్ గార్లని ఉద్దేశించి) గుర్తు పెట్టుకోవాలి. నేను వచ్చిన తరువాతనే వెలుగొండ ప్రాజెక్టుకు ఫౌండేషన్ వేశాను. ఆ రోజు నేను కూడా ఆలోచించాను. వెలుగొండకు ఫౌండేషన్ వెయ్యమంటున్నారు, దీనికి ఎక్కడనుండి నీళ్లు వస్తాయని నేను కూడా అనుమానపడ్డాను. అప్పుడు వారు ఒక మాట అన్నారు. నేను చాలా సెన్సిటివ్‌గా ఫీలయ్యాను. అదే కమిట్‌మెంట్, అది ఇన్స్పిరేషన్‌తో చేసాను. వారడిగింది. సార్, నీళ్లు లేవు మాకు తెలుసు, కానీ, మీరు ఫౌండేషన్ వేసి ఈ పని పూర్తి చేస్తే ఐదు సంవత్సరాలకో, పది సంవత్సరాలకైనా నీరు వస్తుంది, భూగర్భ జలాలు పెరుగుతాయి, మేము బ్రతుకుతాము దీనిని చేయండి సార్ అంటే నేనే ఫౌండేషన్ వేశాను. ఈ రోజు మళ్లా నాకానందం ఏమిటంటే నేనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయబోతున్నాను. ఎన్ని కష్టాలు వచ్చినా సరే పూర్తిచేస్తాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

దానికి నీళ్లు కూడా వచ్చాయి. ఆనీరు రావడానికి కారణం పోలవరం. పోలవరం మనకు హ్యాండీ గా వచ్చింది ఈ నీళ్లు విశాఖపట్టణానికి కూడా వెళ్తాయి. రాష్ట్రం నలుమూలల నుంచి నీటిని అనుసంధానం చేసుకునే అవకాశం వచ్చింది. కాబట్టి, రాయలసీమలో ఉండే మనం కూడా ఆలోచించుకోవాల్సింది ఏమంటే ఏవిధంగా రాయలసీమని అభివృద్ధి చేయాలి. ఈరోజు అనంతపురం ఉంది. అక్కడ ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఉంది. అనంతపురంకు దగ్గర్లో బెంగుళూరు విమానాశ్రయం

వచ్చినందువల్ల దానికి కూడ పెద్ద అడ్వాంటేజ్ వచ్చింది. హైదరాబాదు వలన కర్నూలుకు, చైన్నై వలన శ్రీ సిటీ చిత్తూరుకు వస్తుంది. ఈ మూడింటివల్ల నెల్లూరు, చిత్తూరు కూడా అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది. విశాఖపట్టణం ఎటూ నేచురల్‌గా అభివృద్ధి చెందుతుంది. ఇంకొక ప్రక్క అమరావతి వస్తే ఆ రెండు మూడు జిల్లాలు కూడా అభివృద్ధి చెందుతాయి. ఓర్వకల్లులో ఒక ఎయిర్‌పోర్టు పెట్టాలని అనుకుంటున్నాము. పుట్టపర్తిలో ఒక విమానాశ్రయం ఉంది. వీలైతే అనంతపురంలో ఒక చిన్న ఎయిర్‌స్ట్రిప్ వస్తే బాగుంటుందని అంటున్నారు. అది కూడా కన్సిడర్ చేస్తున్నాము. నెల్లూరులో కూడా ఒకటి పెడుతున్నాము. కడప విమానాశ్రయం కట్టారు. నేను ఫస్ట్ టైము యం.యల్.ఎ. అయినప్పుడు ఆపరేట్ చేస్తే, అది మళ్లీ ఇప్పటికి కూడా ఆపరేట్ చేయలేక పోయాము. కొత్త పాలసీలను ప్రమోట్ చేయడానికి కొంత ఇన్‌సెంటివ్స్ ఇచ్చి, ఇన్ని టికెట్లు మేము కొంటాము రూ.5 కోట్లు ఖర్చవుతుంది అంటే ఆ డబ్బు ఇచ్చి అన్ని ఎయిర్‌పోర్టుల్లో ప్రమోషన్ యాక్టివిటీ ప్రారంభించాము. ఈ కొత్త పాలసీ చాలా వరకు ఉపయోగపడే పరిస్థితి వస్తోంది. నేను ఒక్కటే అస్యూరెన్స్ ఇస్తున్నాను. ఏ ప్రాంతమైతే వెనుకబడి ఉందో ఆ ప్రాంతంపైన ఎక్కువ శ్రద్ధ పెడతాను. ఒకప్పుడు నాకు అనుభవం ఉంది. హైదరాబాదును నేను అభివృద్ధి చేసినప్పుడు అది కూడా దూరదృష్టితో చేయాల్సింది. ఈసారి అలా ఎక్కడా కూడా omissions ఉండవు. వంద శాతం అన్ని ప్రాంతాలలో సమానంగా అభివృద్ధి జరుగుతుంది. వెనుకబడిన ప్రాంతాలు రాయలసీమలో మూడు జిల్లాలలో ఉన్నాయి. ఇప్పుడు శ్రీసిటీ one of the best places. అదే మాదిరిగా విశాఖపట్టణం కూడా బాగానే ఉంది. కానీ, వారు అడిగినట్లు ఏజన్సీ ఏరియాలు, రూరల్ ఏరియాలు ఉన్నాయి. అదే మాదిరిగా, శ్రీకాకుళం, విజయనగరం వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. మేము ఈ నెల్లో పదిహేను రోజుల్లో జిల్లాల వారీగా జి.ఎస్‌డి.పి. తయారు చేస్తున్నాము. అందులో మండలాలవారీగా ఉంటుంది. పేరామీటర్స్ అన్నీ పెడతాము. అవన్నీ మీరు ఒకసారి చదువుకోండి. నేను అవన్నీ ఏవిధంగా అభివృద్ధి చేయాలో అవసరమైతే ప్రత్యేకంగా నిధులు పెట్టి, అధిక ప్రాధాన్యతనిచ్చి, అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాము. దీనికి పూర్తిగా సహకరించమని కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్: రాయలసీమకు మాస్టర్ ప్లాన్ గురించి చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రాయలసీమకు మాత్రమే అనవద్దు. జిల్లా, మండల, గ్రామాల వారీగా చేద్దాము. రాయలసీమ అనే మాట మరిచిపోండి. ఒకాయన మా కమ్మ కులానికి చేయాలి, రెడ్డి కులానికి చేయాలి అన్నవి వదిలేయండి. జిల్లా, మండల, గ్రామాల వారిగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేద్దామనేది మా కమిట్‌మెంట్.

(సభ్యుల హర్షద్వానాలు)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: సార్, ఒక్క నిమిషం.

మిస్టర్ ఛైర్మన్: శ్రీనివాసులు రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి. మీరు, మీరు మాట్లాడుతూంటే నాకు మైకు లేదు. మీరు అన్ని విషయాలు మాట్లాడుకున్నారు. నేను ఒక విషయం చెబుదామంటే మైకే లేదు. అన్ని విషయాలు చర్చించి మనసువిప్పి, అరమరికలు లేకుండా మాట్లాడుకున్నాము. చాలా సంతోషం, నాకు కూడా ఇష్టమే. నాకు కూడా అప్పుడప్పుడూ మైకు కావాలికదా! ఈ విధంగా మాట్లాడుకుంటేనే మనమందరమూ కలిసి ముందుకు పోగలుగుతాము. అనుకున్నవన్నీ చేస్తాము. ఈ రాష్ట్రం మనది. ప్రజలు మనవారు, మనమందరం కలిసే ఉంటాము. ఇప్పుడు ఈ ప్రభుతానికి ఒక పెద్ద సంకల్పం ఉంది. Great aim is there. ఆ సంకల్పాన్ని పూర్తి చేసుకోవాలంటే great mind, beautiful mind అవసరం. దానికి తగ్గట్టుగా kind heart, big heart should be there to accommodate all

regious, all sections and have nots. అందరినీ కలుపుకుపోగల హృదయం కూడా కావాలి. అన్నిటికంటే విశాలమైన హృదయం కావాలి. ఈ రెండు మాత్రమే సరిపోదు. Big achievement కావాలంటే there must be a magnetic leader for the Government who can take the risk. అప్పుడు మనం అనుకున్నదంతా జరుగుతుంది. The leader must attract the best one with best machinery, best following, best Government అనేది ఉంటే ఆ లీడర్స్ సక్సెస్‌ఫుల్ అవుతారు. ఇదంతా నేను అనుకున్న భావన. నా భావనను ఈ సభ ముందు పెడుతున్నాను.

Now, the House is adjourned for lunch break.

(Then, the house adjourned at 2.58 p.m)

సా.5-00.

**(AFTER LUNCH BREAK, THE HOUSE REASSEMBLED AT 5-03 P.M.)**
**(THE HON'BLE CHAIRMAN IS IN THE CHAIR)**

* * *

## 10. సభా కార్యక్రమం – ప్రకటన : ప్రభుత్వ బిల్లులు

MR.CHAIRMAN:-
I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly :

" In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of the following Bills as passed by the Legislative Assembly on 30th March, 2016 and signed by me :

1) The Andhra Pradesh Appropriation Bill, 2016 (L.A. Bill No.7 of 2016)
2) The Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016 (L.A. Bill No.8 of 2016)
3) The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 (L.A. Bill No.9 of 2016) (With 2 Official Amendments)
4) The Moulvi Abdul Haq Urdu University Bill, 2016 (L.A. Bill No.10 of 2016)."

The above Bills will be taken-up today.

**(L.A. Bill No.10 of 2016)**

Dr. PALLE RAGHUNATHA REDDY (HON'BLE MINISTER FOR INFORMATION & PUBLIC RELATIONS, INFORMATION TECHNOLOGY) (DEPUTIZED) SRI GANTA SRINIVASA RAO (HON'BLE MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT): Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce Moulvi Abdul Haq Urdu University Bill, 2016."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the leave be granted to introduce Moulvi Abdul Haq Urdu University Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.Now, the Minister for Information may explain the salient features of the Bill.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉర్దూ మాట్లాడే ప్రజల అవసరాలను తీర్చడం కోసం సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం హైదరాబాదులో ఉంది. రాష్ట్రం విడిపోయిన తరువాత ఉర్దూ మాట్లాడే ప్రజలకు ప్రత్యేకమైన విశ్వవిద్యాలయం కావాలని ఆలోచించిన మీదట గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 15.8.2014వ తేదీన కర్నూలులో ఒక ప్రామిస్ చేశారు. కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తాం, ఈ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీల ప్రయోజనాల నిమిత్తం ఒక ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేశారు. దీనికి గాను కర్నూలు జిల్లా, ఓర్వకల్లు గ్రామంలో 125 ఎకరాల స్థలం తీసుకుని రూ.150 కోట్లతో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విశ్వవిద్యాలయం యొక్క దశ, దిశ నిర్దేశించడానికి విధి, విధానాలను నిర్ణయించేందుకు గాను ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలో ప్రొ.సులేమాన్ సిద్దిఖీ, మాజీ వైస్ ఛాన్సలర్, ఉస్మానియా యూనివర్శిటీ, ప్రొ.మహ్మద్ అస్లాం పర్వేజ్, వైస్ ఛాన్సలర్, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ, ప్రొ. ఎం. ఎం.ఎం. సర్కార్, వైస్ ఛాన్సలర్, జెఎన్‌టియు, అనంతపురం వారితో ఒక త్రిసభ్య కమిటీ వేసి ఏ విధంగా కర్నూలులోని ఉర్దూ యూనివర్శిటీ యొక్క విధి విధానాలు ఉండాలో చెప్పమని కోరడం జరిగింది.

ఉర్దూ భాష, సాహిత్యాన్ని అభివృద్ధి చేయడం మరియు ప్రోత్సహించడం, ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉర్దూ మీడియంలో బోధన ద్వారా విస్తృత అవకాశాలు కల్పించడం, Humanities, Social Sciences, Sciences, Commerce & Business Management, Computer Science, Education, Physical Education, Journalism, Law and Technical, Medical Education తదితర విభాగాలకు ఉర్దూ భాషలో కోర్సులను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన ఉర్దూ అనువాద విభాగాన్ని అభివృద్ధి చేయడం, ఉర్దూ మీడియం విద్యార్థుల డ్రాపవుట్స్ లేకుండా యూనివర్శిటీలలో తప్పకుండా దూరవిద్యా కోర్సులను పెట్టడం, ఒకేషనల్ మరియు టెక్నికల్ కోర్సులను అందించడం జరుగుతుంది. మరీ ముఖ్యంగా ముస్లిం మహిళా విద్యపై ప్రత్యేకమైన దృష్టి పెట్టడం జరుగుతుంది. Communication Skills, Hardware, Software, Computer Skills వంటి కోర్సులకు ఒక ఫినిషింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం, ఉద్యోగ అవకాశాలు పెరిగేందుకు కార్పొరేట్, ప్రైవేటు సెక్టార్ లింకేజీ కలిగించడం వంటి అనేక రకాల ప్రవేశాల కొరకు ఈ ఉర్దూ యూనివర్శిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముస్లిం మైనారిటీలపై ప్రత్యేకమైన అభిమానంతో, వారికి నాణ్యమైన విద్యనందించాలి, అంతర్జాతీయ స్థాయి విద్యను కల్పించాలనే ఆలోచనతో ఉర్దూ యూనివర్శిటీని ఏర్పాటు చేయడమైనది. దీనికి ముఖ్యంగా School of Humanities, School of Social Sciences, School of Sciences, School of Commerce & Business Management, School of Computer Science, School of Education, School of Physical Education, School of Journalism, School of Law and Technical Education etc., కోర్సులను ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తున్నాము. దీనికి గాను రూ.150 కోట్లు కేటాయించాలని, 166 మంది టీచింగ్ స్టాఫ్, 21 మంది నాన్ టీచింగ్ స్టాఫ్, మౌలిక వసతులకు గాను 16 అడ్మినిస్ట్రేషన్

బిల్డింగ్స్ ఉంటాయి. 3.5 లక్షల స్క్వేర్ ఫీట్ విస్తీర్ణం గల బిల్డింగ్ ఉంది. ఈ యూనివర్శిటీకి పేరు గొప్ప దార్శనికుడు విద్యావేత్త అయిన "డా.మౌల్వీ అబ్దుల్ హక్" పేరును కమిటీ ఏకగ్రీవంగా సిఫారసు చేసింది. 2016-17 సంవత్సరానికి గాను ఉస్మానియా యూనివర్శిటీలో క్లాసులు ప్రారంభమవుతాయి. బిల్డింగులు కట్టడం పూర్తయితే అక్కడకు మార్చడం జరుగుతుంది. ఉస్మానియా కళాశాల అఫిలియేషన్ తీసుకుని, మిగతా నాలుగు జిల్లాల్లో ఉండే ఉర్దూ ఇనిస్టిట్యూషన్ల అఫిలియేషన్‌ను కూడా తీసుకుని యూనివర్శిటీని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది ఒక మంచి కార్యక్రమం. అందరూ ఏకగ్రీవంగా అంగీకరించాలని కోరుతున్నాము.

MR. CHAIRMAN: Now, I request the Minister for Information to move the motion for consideration of the Bill.

Dr. PALLE RAGHUNATHA REDDY (HON'BLE MINISTER FOR INFORMATION & PUBLIC RELATIONS, INFORMATION TECHNOLOGY) (DEPUTIZED) SRI GANTA SRINIVASA RAO (HON'BLE MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT): Chairman Sir, I beg to move:

"That Moulvi Abdul Haq Urdu University Bill, 2016" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That Moulvi Abdul Haq Urdu University Bill, 2016" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 54, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 54, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 54, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Dr. PALLE RAGHUNATHA REDDY (HON'BLE MINISTER FOR INFORMATION & PUBLIC RELATIONS, INFORMATION TECHNOLOGY), (DEPUTIZED) SRI GANTA SRINIVASA RAO (HON'BLE MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT): Chairman Sir, I beg to move:

"That Moulvi Abdul Haq Urdu University Bill, 2016" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That Moulvi Abdul Haq Urdu University Bill, 2016" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

05.10 pm

**(L.A. Bill No.9 of 2016)**

SRI YANAMALA RAMAKRISHNUDU (HON'BLE MINISTER FOR FINANCE & PLANNING COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move:

“That the leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016.”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now, the Minister for Finance may explain the salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ బిల్లు సభ్యుల జీతాలకు సంబంధించినది. సుమారుగా ఒక్కొక్క సభ్యునికి రూ. 50 వేల నుంచి రూ. 60 వేల వరకూ పెరుగుతుంది.

డా. ఎం.గేయానంద్: అధ్యక్షా, ఒక విషయం దీనిలో ఉంది. బయట పెరుగుతున్నప్పటికీ, మన జీతాలు మనం పెంచుకోవడం అనేది మనం బయట జవాబు చెప్పుకోలేము. ప్రజలు ఏమనుకుంటారో, లేకపోతే, రూ. 5 వేలకు, రూ. 6 వేలకు, రూ. 7 వేలకు జీతాలు తీసుకుని కాంట్రాక్టు సిబ్బంది పనిచేస్తున్నారు. వారెవరికీ జీతాలు పెంచడానికి మనం సిద్ధంగా లేము. మన జీతాలు మనం పెంచుకోవడం అనేది నైతికంగా ఏవిధంగా కరెక్టు అవుతుంది సార్? We are in a Political Body and we should be like role models. అంటే, ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్రంలో ఖర్చులు పెట్టడానికి వీలు లేని పరిస్థితి ఉంది, చాలా ఇబ్బందిగా ఉందని కూడా చెబుతున్నాము. మన జీతాలు పెంచుకుంటే జనం ఏమి అనుకుంటారు సార్? ఆ యాంగిల్ నుంచి దానిని ఎలా జస్టిఫై చేస్తారు? కాబట్టి ప్రోగ్రెస్సివ్ డెమోక్రెటిక్ ఫ్రంట్ సభ్యులుగా దీనికి మేము సపోర్ట్ చేయలేము సార్.

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్షా, జీతాలు పెంచడానికి ఒక చిన్న సంతకం పెడతారా అని మొన్న శర్మగారు వచ్చి అడిగారు. నేను పార్టీపరంగా గానీ, వ్యక్తిపరంగా గానీ దానికి వ్యతిరేకం. మనం రూ.3,250లు రోజుకు డ్రా చేసుకుంటున్నాము. రూ.150లు మాత్రమే తీసుకుని ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పథకం ద్వారా రోజంతా పేదవాడు కష్టపడుతున్నాడు. కాబట్టి దీనిని పెంచడానికి నాకు ఇష్టం లేదని నేను చెప్పడం జరిగింది.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (మైకు లేకుండా): వారు తీసుకోకుండా ఆదర్శంగా నిలబడి వెనక్కి రిటర్న్ చేయమనండి.

శ్రీ బి.చంగల్ రాయుడు: మీరు తీసుకోవద్దు, మేము తీసుకోవద్దు, అందరూ తీసుకోకుండా consolidated fundగా పెడితే సరిపోతుంది కదా? ఒకరికి వర్తించడం మరొకరికి వర్తించని విధంగా ఉండేది ఎలా? Rule is rule and rule for all. ప్రస్తుతం తీసుకుంటున్న రూ.95 వేలతోనే అందరూ సర్దుకుందాము. నియోజకవర్గ అభివృద్ధి నిధిని అడుగుదాము.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (మైకు లేకుండా): అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితులలో ఈ వేతనాలను పెంచడం సబబు కాదు సార్.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న సిస్టమ్ ప్రకారం శాసనపరిషత్తుకు అధికారాలు లేవు. Because, this Bill has been passed in the Legislative Assembly. కావాలంటే, మీరు రిటర్న్ చేయవచ్చు. మళ్లీ అక్కడ పాస్‌చేసుకుని మళ్లీ వస్తుంది. ఏదో కావాలని మనం వ్యతిరేకించడం, ఇంతకుముందు కూడా అనేక సందర్భాలలో సి.పి.ఎం. వాళ్లు కూడా చేశారు. వారు క్లెయిం చేయకపోతే, it is well and good. We will have a saving.

డా. ఎం.గేయానంద్ (మైకు లేకుండా) : అధ్యక్షా, మేము కావాలని చెప్పడం లేదు. It is objectionable. We are very serious about it.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, మంచిదే. వారి అభిప్రాయం వారు చెప్పారు. మా అభిప్రాయం కూడా ఏమిటంటే, వారు ఏదైనా డ్రా చేయకపోతే డబ్బులు కూడా మిగులుతాయి.

మిస్టర్ ఛైర్మన్: సభలో ఎదురుగా మహాత్మాగాంధీ గారు ఉన్నారు. ఆయన preaching and practice రెండూ కూడా చేశారు. ఆయనకు ఎదురుగా కూర్చుని మాట్లాడాలి.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈ బిల్లు ఎలాగూ శాసనసభలో పాసైంది. ఇక్కడ పాసవడం, లేదనేది వేరే విషయం. ఏదైనా గానీ ప్రొసీజర్ ఫాలో కావలసిందే. నా సలహా ఏమిటంటే, జీతాలు పెంచుకోవడం, తీసుకోవడం పక్కన పెడితే, శాసనసభ్యులు మరియు శాసనపరిషత్ సభ్యులు అందరూ కూడా ప్రజలతో కాంటాక్ట్ ఉన్నవారు. గతంలో ఉన్న లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ ఫండ్‌ను ఎంతో కొంత పెంచాలి. ఎందుకంటే, మన పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆ ఫండ్‌ను రూ. 3 కోట్లకు పెంచారు. మన ఆర్థిక పరిస్థితిని బట్టి మన రాష్ట్రంలో కూడా రూ. 1 కోట్లు లేదా రూ. 2 కోట్లకు పెంచి సభ్యులకు ఇస్తే, సభ్యులు నియోజకవర్గాలకు వెళ్లగానే సహజంగా ప్రజలు మాకు రోడ్డు కావాలనో, మరొకటి కావాలనో అడుగుతూ ఉంటారు. సభ్యులకు కూడా ప్రజలతో కాంటాక్టు ఉండాలంటే దీనిని సీరియస్‌గా ఆలోచించాలని నేను తమరిద్వారా ఆర్థికశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, మేము చాలా సీరియస్‌గా ఆలోచిస్తాము. కానీ, ఎ.సి.డి.పి. నిధులు ఈ బడ్జెట్‌లో అక్కడ శాసనసభ్యులకు ఇక్కడ శాసనపరిషత్ సభ్యులకు కూడా లేవు. శాసనసభ్యులకు ఇవ్వాలని ఆలోచించినపుడు శాసనపరిషత్ సభ్యుల గురించి కూడా ఆలోచిస్తాము.

MR. CHAIRMAN: Now, I request the Minister for Finance to move the Bill for consideration.

SRI YANAMALA RAMAKRISHNUDU (HON'BLE MINISTER FOR FINANCE & PLANNING COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 7, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 7, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (HON'BLE MINISTER FOR FINANCE & PLANNING COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**(L.A. Bill No.7 of 2016)**
**&**
**(L.A. Bill No.8 of 2016)**

SRI YANAMALA RAMAKRISHNUDU (HON'BLE MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I request you that the L.A. Bill No.7 of 2016 and L.A. Bill No.8 of 2016 should be clubbed together and taken up. Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2016."

AND

"That the leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2016."

AND

"That the leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bills were introduced.

Now, the Minister for Finance may explain the salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, సభ్యులు అడిగితే బడ్జెట్ ప్రసంగంలో చాలా వివరణాత్మకంగా చెప్పడం జరిగింది. స్పెసిఫిక్‌గా ఏదైనా పాయింట్లు ఉన్నట్లయితే నేను క్లారిఫై చేస్తాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, సి.ఎం. డ్యాష్ బోర్డు వివరాలు డౌన్‌లోడ్ చేస్తే, కోర్ డ్యాష్ బోర్డులో తేది. 11.03.2016 నాడు మొత్తం ఖర్చు రూ.68,104 కోట్లుగా ఉంది. 18 రోజులు అయిన తర్వాత నిన్న చూస్తే, రూ.1,02,584 కోట్లు అంటే, రూ.34,480 కోట్లు పెరిగింది. 18 రోజుల్లో రూ.34,480 కోట్లు ఖర్చు అంటే, గతంలో ఉన్న బిల్లులన్నీ సంవత్సరాంతంలో చెల్లించడం జరుగుతోందా? దీనిని కొంచెం క్లారిఫై చేయవలసిందిగా నేను తమరిద్వారా ఆర్థికశాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ డేటా మాకు రెండు, మూడు సోర్సెస్‌ల నుంచి వస్తుంది. అందుచేత, ఒక్కొక్కసారి ఎంట్రీ చేయడం, అప్‌లోడ్ చేయడం కొంత డిలే కూడా అవ్వవచ్చు. ట్రెజరీ నుంచి ఒకవైపు, పే అండ్ అక్కౌంట్స్ కార్యాలయం నుంచి మరొకవైపు వివరాలు వస్తాయి. అందువల్ల దానిలో కొంచెం ఆలస్యం జరగవచ్చు. సి.ఏ.జి. వారు reconciliation చేసిన తర్వాత, ఆడిట్ చేసిన తర్వాత మేము ఫైనల్‌గా డ్యాష్ బోర్డులో అప్‌లోడ్ చేస్తాము. Then, there won't be any difference.

సా. 5.20

**APPROPRIATION BILL (L.A. BILL NO.7 & 8 OF 2016)**

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2016" and "The Andhra Pradesh Appropriation Bill (No.2), 2016" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 & 3, Schedule Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 & 3, Schedule Clause 1, Enacting Formula & Long Title" do stand part the Bill.

(PAUSE)

The motion is carried and the Clauses 2 & 3, Schedule Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, I request:

"That the Andhra Pradesh Appropriation Bill, 2016" and "That the Andhra Pradesh Appropriation Bill (No.2), 2016" be passed.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2016" and "The Andhra Pradesh Appropriation Bill (No.2), 2016" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## (11)26వ సమావేశపు గణాంక వివరముల పట్టిక

Now, I read the statistics for the Session.

**STATISTICS FOR THE TWENTY SIXTH SESSION FROM 05.03.2016 TO 30.03.2016**

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Council sat. | ::: | 14 |
| 2. | No. of Hours for which the Council worked. | ::: | 54 Hours |
| 3. | No. of Starred Questions answered orally | ::: | 101 |
| 4. | No. of answers to Starred Questions placed On the Table of the House on 30.03.2016 | ::: | 87 |
| 5. | No. of answers to Un-Starred Questions placed on the Table of the House on 30.03.2016 | ::: | 14 |
| 6. | No. of Notices under Rule 70 admitted and Statement made by the Minister. | ::: | 1 |
| 7. | No. of Notices under Rule 311 admitted and Statement made by the Minister | ::: | 3 |
| 8. | No. of Supplementaries | ::: | 199 |
| 9. | No. of Speeches made by the Members | ::: | 76 |
| 10. | No. of Bills Passed | ::: | 10 |
| 11. | No. of Short Discussions answered | ::: | 2 |
| 12. | No. of Statements made by the Ministers | ::: | 4 |
| 13. | No. of Reports presented by the Committee | ::: | 3 |
| 14. | No. of Reports laid by the Committee | ::: | 3 |
| 15. | No. of Resolutions adopted | ::: | 2 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 30.03.2016**

| | | | |
|---|---|---|---|
| 1. | Telugu Desam Party | ::: | 23 |
| 2. | Indian National Congress | ::: | 07 |
| 3. | Yuvajana Sramika Rythu Congress Party | ::: | 05 |
| 4. | Communist Party of India | ::: | 01 |
| 5. | Bharatiya Janata Party | ::: | 01 |
| 6. | Progressive Democratic Front | ::: | 06 |
| 7. | Progressive Recognised Teachers Union | ::: | 02 |
| 8. | Independents | ::: | 04 |
| 9. | Nominated | ::: | 08 |
| 10. | Vacant | ::: | 01 |
| | Total | | 58 |

We have completed the Agenda. Business is over with the cooperation and active participation of Members. Thank you one and all.

DR. M. GEYANAND: Where will be our next Session Sir.

SRI YANAMALA RAMAKRISHNUDU: The next Session will be in Amaravathi. Narayana garu is taking special care to complete all buildings there.

MR. CHAIRMAN:  Now, with the consent of the House, I adjourn the house **SINE DIE** followed by National Anthem.

(The House then adjourned sine die at 5.25 p.m. followed by National Anthem)